సూర్య 18వ వసంతంలోకి...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 28 మార్చి 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 156

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, ఫాల్గుణమాసం బహుళ. చతుర్దశి రా.7.09, పూర్వాభాద్ర రా.9.43 వర్జ్యం ఉ.6.30 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.39 నుంచి 9.26 వరకు తిరిగి మ.12.34 నుంచి 1.21 వరకు

## బంగ్లాదేశ్‌కు ప్రధాని మోడీ లేఖ

- మోడీని కలవడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్న బంగ్లాదేశ్
- స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా లేఖ
- 1971 బంగ్లాదేశ్ విముక్తి యుద్ధాన్ని ప్రస్తావించిన మోడీ



భారత ప్రధాని నరేంద్ర మోడీని కలవడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్న బంగ్లాదేశ్ ప్రధాన సలహాదారు మహ్మద్ యూనస్ కు ఒక లేఖ అందింది. ఈ లేఖను బంగ్లాదేశ్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి మోడీ రాశారు. బంగ్లాదేశ్ మార్చి 26న స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంది.

6లో

## కామెడీ చేయటం మానుకోండి
### యోగిపై స్టాలిన్ ఫైర్

చెన్నై త్రిభాషా సూత్రానికి వ్యతిరేకంగా ప్రాంతీయ పార్టీలను ఒకతాటిపైకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్న తమిళనాడు ముఖ్యమంత్రి వైఖరి సరిగా లేదంటూ ఇటీవల యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తీవ్రంగా విమర్శించారు. ఇందుకు వెంటనే తనదైన శైలిలో సమాధానం చెప్పారు స్టాలిన్. ఆయన మాటలు వ్యంగ్యంగా లేవని పొలిటికల్ బ్లాక్ కామెడీ చేస్తున్నట్లుగా ఉన్నాయంటూ ఘాటుగా జవాబిచ్చారు.



6లో

## కట్టిన ప్రాజెక్టులు కూలిపోయినా
# నీళ్లు ఇస్తాం
### తొందర్లోనే మీరు జైలుకు వెళ్లడం ఖాయం

- మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం నుంచి నీరు తీసుకోకపోయినా పంటలు పండించాం
- ప్రజలను తప్పుదారి పట్టించకండి
- లగచర్లలో జరిగిందంటున్నారు
- మరి ఆనాడు మల్లన్నసాగర్‌లో జరిగింది ఏంటి
- సీఎం రేవంత్ రెడ్డి



2లో

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ అన్నట్లుగా మాటలయుద్ధం నడుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మీరు కట్టిన ప్రాజెక్టులు కూలిపోయినా నీళ్లు ఇవ్వడానికి ఉందని బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం నుంచి నీరు తీసుకోకపోయినా పంటలు పండించాం అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## ఇమ్మిగ్రేషన్ బిల్లుకు
# లోక్‌సభ ఆమోదం



6లో

- దేశాభివృద్ధి కోసం వస్తున్న వలసదారులను మేము స్వాగతిస్తాం
- 2047 నాటికి మన దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలనేది ప్రధాని మోడీ లక్ష్యం
- ఇప్పటికే చాలా పాత చట్టాలను రద్దు చేశాం
- నకిలీ పాస్‌పోర్ట్ లేదా వీసా ఉపయోగించి భారత్‌లో ఉంటే భారీ జరిమానా
- లోక్‌సభలో అమిత్ షా కీలక వ్యాఖ్యలు

## తెలంగాణపై కేంద్రం చిన్నచూపు : కేటీఆర్

2లో

- రాష్ట్ర అభివృద్ధిని మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది
- తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా.. అసహాయ మంత్రులుగా మిగిలారు

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## గత ప్రభుత్వం
# అప్పులు చేసింది

- కేంద్రం నుంచి నిధులు రాబట్టాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్



3లో

రాష్ట్రానికి అప్పులు ఉన్నాయి ఆర్థికంగా అంతకన్నా పెంచినం అని చెప్తున్నారు. తెలంగాణ లో ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖు జీతాలు ఇచ్చుకోలేకపోయామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కాంట్రాక్టు బిల్లులు పెండింగ్ రూ. 40 వేల కోట్ల అప్పులు ఉన్నాయి. లక్ష 70 వేల కోట్లు సంక్షన్స్ ఇచ్చారు. మీరు ఆర్థికంగా ప్రభుత్వం సమర్థవంతంగా నడిపి ఉంటే సర్పంచ్‌లకి సంబంధించి బిల్లులు పెండింగ్ ఉన్నాయి.



3లో

గాంధీజీ కలలుగన్న స్వరాజ్యం
## మోడీతోనే సాధ్యం
ఎంపీ ఈటెల రాజేందర్

చివరి రోజు అవయవ
## దానం బిల్లు



- బిల్లును ప్రవేశపెట్టిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- బిల్లుకు మద్దతు తెలిపిన కేటీఆర్, హరీష్ రావు
- ట్రాన్స్ ప్లాంటేషన్‌ను ఆరోగ్య శ్రీలో చేర్చాలని హరీష్ సూచన

వివరాలు-3లో

## కాగ్ రిపోర్ట్ ప్రవేశపెట్టిన
# డిప్యూటీ సీఎం మల్లు

- 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఫైనాన్స్ అకౌంట్స్, అప్రోప్రియేషన్ అకౌంట్స్‌పై కాగ్ నివేదిక
- బడ్జెట్ అంచనా రూ.2,77,690 కోట్లు చేసిన వ్యయం రూ.2,19,307 కోట్లు

తెలంగాణ అసెంబ్లీలో రేవంత్ రెడ్డి సర్కారు గురువారం కాగ్ నివేదికను ప్రవేశపెట్టింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఫైనాన్స్ అకౌంట్స్, అప్రోప్రియేషన్ అకౌంట్స్పై కాగ్ నివేదిక సమర్పించగా దానిని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. ఇందులో 2023-24 బడ్జెట్ అంచనా రూ.2,77,690 కోట్లు కాగా, చేసిన వ్యయం రూ.2,19,307 కోట్లుగా చెప్పారు. గత ఐదేళ్లలో 4లక్షల 3వేల 664 కోట్ల అప్పులు చేసినట్టు సదరు కాగ్ రిపోర్టులో వెల్లడైంది. 2023-24 ఏడాదిలో పబ్లిక్ మార్కెట్ నుంచి రూ. 49,618 కోట్ల అప్పులు తీసుకున్నట్టు కాగ్ పేర్కొంది.



2లో

## అంతా ఇంతే!



ప్రతిపక్షాల ఆశలపై నీళ్లు చల్లారు సార్

## దేశవ్యాప్త బీసీ ఆజాది
# ఉద్యమానికి జీవం

- ఢిల్లీ వీధుల్లో బీసీల పోరాటం
- అన్ని రాజకీయ పార్టీల కార్యాలయాల్లో వినతులు
- జేఎన్‌యూ, ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థులతో ముఖాముఖి సదస్సులు
- అన్ని రాజకీయ పక్షాలను ఒప్పిస్తాం, కుల గణనను సాధిస్తాం
- ప్రాణాలైనా అర్పిస్తాం బీసీ హక్కులు సాధిస్తాం
- బీసీ ఆజాది ఫెడరేషన్ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్



3లో

గత 15 రోజుల నుంచి బీసీ ఆజాది జేఏసీ ఆధ్వర్యంలో ఢిల్లీలోని అన్ని రాజకీయ పార్టీలను కలుస్తూ మద్దతు తెలుపాలని కోరుతూ అఖిలపక్షాల మద్దతును కూడగడుతున్నామని బీసీ ఆజాది జేఏసీ కన్వీనర్ జక్కని సంజయ్ కుమార్ మీడియాతో తెలిపారు.

# ఎల్ఎస్ఆర్ మాయ



2లో

- వెబ్‌సైట్‌లో అంతా తప్పుల తడక
- రూ. 14 లక్షల భూమికి రూ. 28 కోట్ల ఎల్ఆర్ఎస్ ఛార్జెస్
- మార్కెట్ ధర లక్షల్లో ఉంటే.. వెబ్‌సైట్‌లో కోట్ల రూపాయిలు
- ప్రజల్లో తీవ్ర ఆందోళన

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు

- 317 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 105 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- 5.56 శాతం పతనమైన టాటా మోటార్స్ షేర్లు



వివరాలు-5లో

అసెంబ్లీలో డీలిమిటేషన్‌పై
# తీర్మానం



2లో

- పునర్విభజన పారదర్శకంగా జరగాలన్న సీఎం
- ఈ తీర్మానంపై స్పందించిన బీజేఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్
- కాంగ్రెస్-బీఆర్ఎస్ వైఖరిపై విమర్శలు





# అసెంబ్లీలో రేవంత్ రెడ్డి వర్సెస్ కేటీఆర్

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః చివరి రోజు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఆసక్తికరంగా సాగుతున్నాయి. అసెంబ్లీ సీఎం రేవంత్ రెడ్డి వర్సెస్ కేటీఆర్ అన్నట్లు మాటల యుద్ధం నడుస్తోంది. గత ప్రభుత్వం తనపై కక్ష కట్టి ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురిచేసిందని సీఎం రేవంత్ రెడ్డి ఉగ్రరూపం చూపించారు. అనంతరం కేటీఆర్ అసెంబ్లీలో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి ఫ్రస్టేషన్ ఎందుకో అర్థంకావడంలేదు అని ఆయన అన్నారు. ఆయన సీఎం సీటులో కూర్చుంటా అన్నాడు.. కూర్చున్నా కూడా కూల్ కావడం లేదంటూ సెటైర్ వేశారు కేటీఆర్. ఎన్నికల ముందు రైతులకు రైతుబంధు ఇవ్వదంటూ.. ఎన్నికల కమిషన్ లేఖ రాసింది అప్పటి పీసీసీగా రేవంత్ రెడ్డినే అని ఆయనఅన్నారు. ఇప్పుడు మేము రైతుబంధు అపాం అని నిందలువేస్తున్నామన్నారు..

కావాలంటే.. ఆయన ఎన్నికల కమిషన్కు ఇచ్చిన లేఖ కాపీ నాదగ్గర ఉంది ప్రూఫ్ చూడండని ఆయన అన్నారు. ప్రతి సారి రుణమాఫీ అంటారు.. ఏ ఒక్కగ్రామంలోనైనా వందశాతం రుణమాఫీ అయితే నేను శాశ్వతంగా రాజకీయాలకు దూరంగా ఉంటా అని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు. కొండారెడ్డిపల్లి పోదామా.? లేకుండా.. సిరిసిల్ల పోదామా..? అంటూ కేటీఆర్ వ్యాఖ్యానించారు. వందరోజుల్లో తులం బంగారం అని ఎవరు చెప్పమన్నారు. ప్రజలు లంకె బిందెల కోసం ఎదురుచూడాలా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఆయన స్వాతంత్ర్య ఉద్యమం చేసి జైలుకు వెళ్లారా.. మేము కూడా జైలుకు వెళ్లాం.. ముఖ్యమంత్రి హుంకరిస్తున్నారు.. నేను అనుకుంటే అక్కడ ఎవరు ఉండరని అంటున్నారు.. మీరుం ఏం అనుకున్నా ఏం కాదు. చెన్నై సమావేశంలో సీఎంను నేను సమర్థిస్తూ మాట్లాడాను.. పరిపాలన అంటే పంచ్ డైలాగ్లు కాదు. కక్షసాధింపు లేదంటున్నారు, మా పథకాలను ఎందుకు రద్దు చేశారు అని కేటీఆర్ అన్నారు. ఫార్మాసిటీ వద్దన్నారు, ఫార్మావిలేజ్లన్నారు. లగచర్లలో 9నెలలు రైతులు ధర్నా చేస్తే పట్టించుకోలేదన్నారు. అధికారులను రైతులు అడ్డుకుంటే అదిమాకు ఆపాదిస్తున్నారని ఆయన మండిపడ్డారు.

## మీరు కట్టిన ప్రాజెక్టులు కూలిపోయినా..

# నీళ్లు ఇస్తం

## తొందర్లోనే మీరు జైలుకు వెళ్లడం ఖాయం



- మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం నుంచి నీరు తీసుకోకపోయినా పంటలు పండించాం
- ప్రజలను తప్పుదారి పట్టించకండి
- లగచర్లలో జరిగిందంటున్నారు..
- మరి ఆనాడు మల్లన్నసాగర్లో జరిగింది ఏంటి
- సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ అన్నట్లుగా మాటలయుద్ధం నడుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మీరు కట్టిన ప్రాజెక్టులు కూలిపోయినా నీళ్లు ఇవ్వడానికి ఉందని బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం నుంచి నీరు తీసుకోకపోయినా పంటలు పండించాం అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజలను తప్పుదారి పట్టించకండని, లగచర్లలో జరిగిందంటున్నారు.. మరి ఆనాడు మల్లన్నసాగర్లో జరిగింది ఏంటి అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. కొండపోచమ్మ సాగర్ నుంచి మీ ఫాంహౌజ్కు నీరు తీసుకెళ్లారా లేదా.. ప్రాజెక్టులు కట్టిందే మీ ఫామ్హౌజ్ల కోసం అని సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ప్రాజెక్ట్ల దగ్గర ఎవరికి ఫాంహౌజ్లు ఉన్నాయో నిజనిర్ధారణ కమిటీ వేద్దామా.? అని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. దుర్మార్గమైన ఆలోచన మీకు ఉంటుంది.. మాకెందుకు ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భూమి కోల్పోయినప్పుడు రైతులకు బాధ ఉంటుంది.. లగచర్లలో అసైన్డ్ భూములకు కూడా 20 లక్షలు ఇచ్చాం అని రేవంత్ రెడ్డి తెలిపారు. అధికారులను చంపండి అని మీ మాజీ ఎమ్మెల్యే చెప్పింది పబ్లిక్ డొమైన్లో ఉందని, కేటీఆర్, హరీష్ చూసుకుంటారని మీ మాజీ ఎమ్మెల్యే అన్నారని రేవంత్ పేర్కొన్నారు. మీర అత్యంత అవినీతి చేసిన ప్రాజెక్ట్ మీద కమిషన్ విచారణ జరుగుతోందని, విద్యుత్ కొనుగోళ్లపై కమిషన్ నివేదిక ఇచ్చిందన్నారు. తొందర్లోనే వీరు జైలుకు వెళ్తారు.. వచ్చే సభలో కాళేశ్వరం విచారణ నివేదికపై చర్చ పెడదాం అని ఆయన అన్నారు. టెండర్ ప్రక్రియలోనే వీళ్లు జైలుకు పోతారని రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కమీషన్ల కోసం ప్రాజెక్టులు రీడిజైన్ చేశారన్నారు. తెలంగాణ జాతిపిత అని చెప్పుకునే కేసీఆర్ను కామారెడ్డిలో ప్రజలు ఓడించారన్నారు. నేను ఓడిపోయినా.. నిన్ను కూడా ఓడిస్తా అని కేసీఆర్కు అప్పుడే చెప్పానన్నారు సీఎం రేవంత్. ఏడాదిలో 2 లక్షల కోట్ల పెట్టుబడి తీసుకొచ్చానన్నారు. ఇది నా సమర్థత అని ఆయన రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కేటీఆర్ గుంటూరులో చదివిన తెలివితేటలు ఇక్కడ చూపాలనుకుంటున్నాడు అంటూ సీఎం రేవంత్ రెడ్డి విమర్శనాస్త్రాలు సంధించారు.

## వాళ్లకి జైల్లో డబుల్‌రూం కట్టిస్తానని హామీ ఇచ్చా

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడివేడిగా సాగుతున్నాయి. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి విచక్షణాధికారులు ఉపయోగిస్తే మీరు ఒక్కరైనా బయట ఉండేవారా..? అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబానికి జైల్లో డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిస్తా అని ఎన్నికల హామీ ఇచ్చానన్నారు.. ఆ హామీ కూడా ఇంకా నెరవేర్చలేదంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. గత ప్రభుత్వం ఎన్నికల ముందు ఏకమొత్తంలో రూ.లక్ష రుణమాఫీ చేస్తామన్నారని, ఎన్నిలయ్యాక రుణమాఫీకి ఐదేళ్ల సమయం పట్టిందని మండిపడ్డారు సీఎం రేవంత్ రెడ్డి. రెండోసారి రుణమాఫీ చేస్తామని అధికారంలోకి వచ్చి.. నాలుగేళ్లు చేయలేదన్నారు. పదేళ్లలో 21 లక్షల మంది రైతులకు 16,908 కోట్లు రుణమాఫీ చేశారు. మేం 25 లక్షల మంది రైతులకు రూ.20 వేల కోట్లు రెండు లక్షల చొప్పున రుణమాఫీ చేశామని ఆయన తెలిపారు. రైతుబంధు ఎన్నికల కోడ్ను అడ్డం పెట్టుకొని వారు పారిపోయారని, వారు ఎగ్గొట్టిన డబ్బును నేను సీఎం అయ్యాక చెల్లించాను అని ఆయన పేర్కొన్నారు. మొదటి విడత రూ.7625 కోట్లు నేను చెల్లించా అని సీఎం రేవంత్ తెలిపారు. మేం అధికారంలోకి వచ్చాక రైతు భరోసా పథకం కింద రూ.12 వేల కోట్లు చెల్లించామన్నారు. వాళ్లు వరి పండించి రూ.4500కు అమ్ముకున్నారని, పేద రైతులకు మాత్రం వరేస్తే ఉరే అని ప్రచారం చేశారన్నారు. మేం వరి వేయమని చెప్పి, బోనస్ కూడా ఇచ్చామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఉచిత కరెంట్ కనిపెట్టిందే కాంగ్రెస్ అని, మీరు పదేళ్లు చేయలేని పనులు పది నెలల్లో చేసి చూపామని కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారన్నారు. కడుపులో కత్తులు పెట్టుకొని మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. వారి హయాంలో అకాల వర్షాలకు ఏనాడు నష్టపరిహారం ఇవ్వలేదని, మేం నష్టపరిహారం చెల్లించామన్నారు. కష్టపడి పనిచేస్తున్నానని ప్రతిపక్ష నాయకుడు చెప్పొచ్చు కదా అని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి నాలుగు రకాలుగా అప్పు చేసుకునే అవకాశం ఉంటుందని, మూడు రకాల అప్పులు కలిపి తెలంగాణ ఏర్పడే నాటికి 90 వేల 160 కోట్ల అప్పు ఉండేదన్నారు. 1 డిసెంబర్ 2023 నాటి అప్పు రూ. 6,69,257 కోట్లు అని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

## అసెంబ్లీలో డీ లిమిటేషన్‌పై తీర్మానం

- పునర్విభజన పారదర్శనకంగా జరగాలన్న సీఎం
- ఈ తీర్మానంపై స్పందించిన బీజేఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్
- కాంగ్రెస్-బీఆర్ఎస్ వైఖరిపై విమర్శలు



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః సీఎం రేవంతడ్డి అసెంబ్లీలో డీ లిమిటేషన్పై తీర్మానం ప్రవేశపెట్టారు. అనంతరం ఆయన ప్రసంగించారు. పునర్విభజన పారదర్శనకంగా జరగాలన్నారు. జనాభా నియంత్రణ శాపం కాకూడదు. జనాభా వాటా తగ్గిన రాష్ట్రాలు నష్టపోకూడదు. జనాభా ఒక్కటే ప్రామాణికం కాకూడదు. రాష్ట్రాన్ని యూనిట్ గా తీసుకుని నియోజక వర్గ పునర్విభజన చేయాలి. వాజ్ పేయి కూడా పునర్విభన 25 ఏళ్లు వాయిదా వేశారు. జనాభా ప్రాతిపదికన నియోజక వర్గాల పునర్విభజన చేయాలని ఆలోచన సరికాదు. కేంద్రమే నిర్ణయం తీసుకోలేదు అని కేంద్ర మంత్రి అంటున్నారు. కేంద్రానికి .. తెలంగాణ సభ నుండి తీర్మానం చేసి పంపాలని నిర్ణయం తీసుకున్నాం. అని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. ఈ తీర్మానంపై బీజేఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ స్పందించారు. శాసన సభలో ముఖ్యమంత్రి నియోజకవర్గాల పునర్విభజనపై తీర్మానం ప్రవేశ పెట్టాడు.. దాని పై చర్చ చేస్తాం అంటే అవకాశం ఇవ్వడం లేదు.. డీ లిమిటేషన్ పై కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పోరాటం చేస్తామని అంటున్నారు.. ఇప్పుడు కొత్తగా కలవడం ఏంటి..? కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎప్పుడో కలిసిపోయాయి.. మొన్న చెన్నైలో ఇరు పార్టీలు వెళ్లి స్టాలిన్ వీపు గోకి వచ్చారు.. స్టాలిన్కు వీపు దురద పెట్టడానికి కారణం ఉంది.. వచ్చే కొద్ది రోజుల్లో అక్కడ అసెంబ్లీ ఎన్నికలు రాబోతున్నాయి. కాబట్టి స్టాలిన్ డీ లిమిటేషన్ పై చర్చ పెట్టాడు.. కానీ మన రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉంటే ఇక్కడ పని చేయడం మానేసి స్టాలిన్ వీపు గోకడానికి వెళ్ళారు.. డీ లిమిటేషన్ ఎవరికీ తెలియకుండా ఏమైనా చాటుగా చేస్తారా? డీ లిమిటేషన్ వల్ల ఏదో నష్టం జరగబోతున్నట్లు ప్రచారం చేస్తున్నారు.. వారి పై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతని పక్క దారి పట్టించేందుకు మోడీపై విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారు.. బీజేపీ పార్టీకి దేశంలోని అన్ని ప్రాంతాలు సమానమే.. అన్ని ప్రాంతాల్లో ప్రజలు మాకు సమానమే.. ఎక్కడా కూడా ఎలాంటి నష్టం ఉండబోదని కేంద్ర మంత్రులు బహిరంగంగా చెబుతున్నారు.. జిల్లాలను విభజించిన విషయం బీఆర్ఎస్ మరిచి పోయింది.. అని పాయల్ శంకర్ స్పష్టం చేశారు. మిగతా బీజేపీ ఎమ్మెల్యేలు సైతం ఈ తీర్మానాన్ని వ్యతిరేకించారు.

## హెచ్‌సీయూ లో ఉన్న 400 ఎకరాల భూమి వేలం ప్రక్రియను విరమించుకోవాలి

### హెచ్సీయూ భూముల వేలంపై సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గురువారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. రాష్ట్ర ఆదాయం కోసం గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి వేలం కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ భూముల వేలంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సీఎంకు రాసిన లేఖలో హెచ్సీయూ లో ఉన్న 400 ఎకరాల భూమి వేలం ప్రక్రియను విరమించుకోవాలని కోరారు. అలాగే గతంలో ప్రభుత్వ భూముల అమ్మకాలను వ్యతిరేక కించిన రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తు చేశారు. ఇదిలా ఉంటే ప్రభుత్వం వేలానికి నోటిఫికేషన్ ఇచ్చిన భూమి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో ఉంది. అది పూర్తిగా అటవీ సంపద, జింకలు, నెమళ్లు, వేలాది పక్షులు ఉన్నాయని వాటిని పరిరక్షించే అవసరం ఉందని, యూనివర్సిటీలోని విద్యార్థి సంఘాలు ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసనలు చేపట్టాయి. ఇదే క్రమంలో బీజేపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో సైతం ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అసెంబ్లీలో కాగ్ రిపోర్ట్ ప్రవేశపెట్టిన డిప్యూటీ సీఎం భట్టి



- 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఫైనాన్స్ అకౌంట్స్, అప్రోప్రియేషన్ అకౌంట్స్‌పై కాగ్ నివేదిక
- బడ్జెట్ అంచనా రూ.2,77,690 కోట్లు చేసిన వ్యయం రూ.2,19,307 కోట్లు

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః తెలంగాణ అసెంబ్లీలో రేవంత్ రెడ్డి సర్కారు గురువారం కాగ్ నివేదికను ప్రవేశపెట్టింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఫైనాన్స్ అకౌంట్స్, అప్రోప్రియేషన్ అకౌంట్స్పై కాగ్ నివేదిక సమర్పించగా దానిని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. ఇందులో 2023-24 బడ్జెట్ అంచనా రూ.2,77,690 కోట్లు కాగా, చేసిన వ్యయం రూ.2,19,307 కోట్లుగా చెప్పారు. గత ఐదేళ్లలో 4లక్షల 3వేల 664 కోట్ల అప్పులు చేసినట్టు సదరు కాగ్ రిపోర్టులో వెల్లడైంది. 2023-24 ఏడాదిలో పబ్లిక్ మార్కెట్ నుంచి రూ. 49,618 కోట్ల అప్పులు తీసుకున్నట్టు కాగ్ పేర్కొంది. గత ఏడాది కాలంలో 200 శాతం ఎఫ్ఆర్ఎంబి పరిధి పెరిగినట్లు తెలిపింది. పలు కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న అప్పు రూ.2 లక్షల 20 వేల కోట్లని వెల్లడించింది. వేతనాల కోసం రూ.26,981 కోట్లు ఖర్చు చేసినట్టు కాగ్ రిపోర్టో వెల్లడైంది. ప్రభుత్వ ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023-24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ.9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45% సర్కారీ ఉద్యోగుల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోందని నివేదికలో తెలిపింది. 2023-24లో రెవెన్యూ మిగులు రూ.779 కోట్లని, లోటు రూ49,977 కోట్లుని స్పష్టం చేసింది.

ప్రభుత్వ ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023-24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ.9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45% సర్కారీ ఉద్యోగుల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోందని నివేదికలో తెలిపింది. 2023-24లో రెవెన్యూ మిగులు రూ.779 కోట్లని, లోటు రూ49,977 కోట్లుని స్పష్టం చేసింది. 2023-24లో స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు రూ.76,776 కోట్లు చెల్లింపులు జరిగాయని, 11% పెరుగుదల స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు ప్రభుత్వం నిధుల పెంపుదలగా చెప్పింది. 2022-24లో ప్రభుత్వం తీసుకున్న అప్పు రూ.53,144 కోట్లుగా కాగ్ వెల్లడించింది. బడ్జెట్ అంచనాలో 79 శాతం వ్యయం అయిందని, ఆమోదం పొందిన బడ్జెట్ కంటే అదనంగా అంచనాల్లో 33 శాతం ఖర్చు కాగా, ఇది రూ.1,11,477 కోట్లుగా కాగ్ నివేదికలో వెల్లడైంది.

## సిర్పూర్ పేపర్ మిల్లు యూనియన్ ఎన్నికలు నిర్వహించాలి

### శాసనసభలో బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సిర్పూర్ పేపర్ మిల్లుకు ఏడేళ్లుగా యూనియన్ ఎన్నికలు నిర్వహించడం లేదని బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్బాబు అన్నారు. గురువారం శాసనసభలో ఆయన మాట్లాడారు. యాజమాన్యంతో కొంత మంది అధికారులు కుమ్మక్కై ఎన్నికలను వాయిదా వేస్తున్నారని ఆరోపించారు. దీంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం తక్షణమే యూనియన్ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. మరోవైపు రాష్ట్రంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సగటున రోజుకు 70 రోడ్డు ప్రమాదాలు జరుగుతుండగా 20మంది వీటిలో చనిపోతున్నారు. మన సోదరి, యువ ఎమ్మెల్యే కూడా రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని గుర్తు చేశారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని జాతీయ రహదారుల పక్కన ట్రామాకేర్ సెంటర్లు నిర్వహించాలి. రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తిని తక్షణమే ట్రామాకేర్ సెంటర్కు తరలించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చు. వీటిలో అన్ని రకాల సర్జన్లను అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల ఉందని, వీటికి అనుసం. దానంగా ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని పాల్వాయి హరీశ్బాబు కోరారు.

## తెలంగాణపై కేంద్రం చిన్నచూపు



- రాష్ట్ర అభివృద్ధిని మోదీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది
- తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా.. అసహాయ మంత్రులుగా మిగిలారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్

తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వంపై మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ అభివృద్ధిని మోదీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా.. అసహాయ మంత్రులుగా మిగిలారని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కేటీఆర్ ఆరోపించారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం జరిగింది.. కానీ రాష్ట్ర బడ్జెట్లో మాత్రం ఆ ప్రస్తావన ఎందుకు లేదని ప్రశ్నించారు. తెలంగాణ పథకాలను కేంద్రం అనుకరిస్తోందని అన్నారు. తెలంగాణకు జరిగిన అన్యాయంపై.. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడకపోవడం బాధాకరంగా ఉందని కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్పై అసెంబ్లీలో కేటీఆర్ చర్చించారు. రాష్ట్ర బడ్జెట్ చూస్తే ఆశ్చర్యమేస్తోందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించే మీరు.. కేంద్రాన్ని ఎందుకు నిలదీయడం లేదని కేటీఆర్ అన్నారు. ఎంపీ ఎన్నికల్లో తమకు వచ్చింది సున్నా అయితే.. కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి వచ్చింది కూడా గుండుసున్నా అని విమర్శలు చేశారు. కొట్లాడకపోతే కేంద్రం నిధులివ్వదు.. పోరాడాల్సిందేనని చెప్పారు. కేంద్రంపై పోరాడేందుకు రేవంత్ ప్రభుత్వానికి తాము మద్దతిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణకు కేంద్రం ఒక్క మెడికల్ కాలేజీ కూడా ఇవ్వలేదని అన్నారు. పసుపు బోర్డుకు కేంద్ర బడ్జెట్లో రూపాయి కూడా కేటాయించలేదని చెప్పారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కోసం ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చారు.. కానీ తెలంగాణలోని పరిశ్రమలను మాత్రం మూసివేస్తారని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా.. అసహాయ మంత్రులుగా మిగిలారని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణలోని ఆలయాలకు ఒక్క రూపాయి అయినా ఇచ్చారా అని ప్రశ్నించారు. సమ్మక్క - సారలమ్మ జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కుంభమేళాకు కేంద్రం నిధులు ఇస్తుంది.. సమ్మక్క సారలమ్మ జాతరకు ఎందుకు నిధులు ఇవ్వరని ప్రశ్నించారు. మనం అడగకపోతే కేంద్రం నిధులు ఇవ్వదని అన్నారు. పదేళ్లలో ఆర్థిక అరాచకత్వం జరిగిందని ప్రచారం చేశారన్నారు. తమ హయాంలో ఏడాదికి రూ.40వేల కోట్లు మాత్రమే అప్పు చేశామని తెలిపారు. అప్పు చేసి అభివృద్ధి చేశాం.. ఇదే విషయాన్ని కాగ్ చెప్పిందని గుర్తుచేశారు. ఈ ఏడాదిలోనే కాంగ్రెస్ రూ. 1.58లక్షల కోట్ల అప్పు చేసిందని కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ధాన్యం ఉత్పత్తిలో 2022లోనే హర్యానా, పంజాబ్ను తెలంగాణ మించిపోయిందని ఉద్ఘాటించారు. సాగుకు ఉచిత విద్యుత్ కోసమే రూ.61వేల కోట్లు ఖర్చు చేశామని కేటీఆర్ తెలిపారు.

## ఎల్‌ఎస్‌ఆర్ మాయ

- వెబ్‌సైట్‌లో అంతా తప్పుల తడక
- రూ. 14 లక్షల భూమికి రూ. 28 కోట్ల ఎల్ఆర్ఎస్ ఛార్జెస్
- మార్కెట్ ధర లక్షల్లో ఉంటే.. వెబ్‌సైట్‌లో కోట్ల రూపాయిలు
- ప్రజల్లో తీవ్ర ఆందోళన

తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎల్ఆర్ఎస్కు అనుమతించింది. దీంతో ఎల్ఆర్ఎస్ అధికారిక వెబ్ పోర్టల్లోకి వెళ్లిన వారు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ప్రస్తుత మార్కెట్ విలువ లక్షల్లో ఉంటే.. వెబ్ పోర్టల్లో మాత్రం వాటి విలువ కోట్లలో చూపిస్తోంది. ఎల్ఆర్ఎస్ ద్వారా నగదు చెల్లించేందుకు గడవు మరో రెండు రోజులు మాత్రమే ఉండడంతో.. ప్రజలు తీవ్ర ఆందోళనకు గరవుతున్నారు. ఒక బల్బ్, ఫ్యాన్ వాడితేనే.. వేలల్లో కరెంట్ బిల్లులు వచ్చిన సంఘటనలు తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో చూశాం. అసలు బిజినెస్సే లేని వారికి కోట్లలో ట్యాక్స్ కట్టాలంటూ ఐటీ నుంచి నోటీసులు రావడమూ చూశాం.. మరి 14 లక్షల విలువైన భూమి రిజిస్ట్రేషన్ కోసం రూ. 28 కోట్లు కట్టమనడం ఎప్పుడైనా చూశారా.. అయితే, మీరు ఎల్ఆర్ఎస్ చేయించుకోవాల్సిందే. అవును.. ఎల్ఆర్ఎస్ పోర్టల్లో భూముల రిజిస్ట్రేషన్ చేయించుకోవాలనుకునే వారికి రకరకాల అనుభవాలు ఎదురవుతున్నాయి. భూమికి రిజిస్ట్రేషన్ లేక ఒక సమస్య అయితే.. ఎల్ఆర్ఎస్ పోర్టల్లోని తప్పులు వినియోగదారులకు మరో తలనొప్పిగా మారాయి. ఇంతకీ ఏం జరిగింది.. ఎల్ఆర్ఎస్ గురించి జనాలు ఎందుకు భయపడుతున్నారు.. ఎల్ఆర్ఎస్ పోర్టల్పై వస్తున్న ఆరోపణలు, విమర్శలు ఏంటి.. సవివరంగా.. వేలల్లో విద్యుత్ బిల్లులు, ఇన్కమ్ ట్యాక్స్ అధికారుల నుంచి తప్పుడు నోటీసులు అంటే.. ఆయా శాఖల్లోని అధికారుల నిర్లక్ష్యమని అంటుంటారు. కానీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎల్ఆర్ఎస్ విషయంలోనూ ఇదే రీతిన జరుగుతోంది. ఎల్ఆర్ఎస్ పేరుతో పేదలకు కొంత మొత్తంతోనే తమ భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ.. వాస్తవ పరిస్థితులు మాత్రం అందుకు విరుద్ధంగా ఉన్నాయి. తాజాగా ఓ వ్యక్తికి 1300 గజాల స్థలం ఉంది. దాని వీలువ రిజిస్ట్రేషన్ శాఖ ప్రకారం అక్షరాల రూ. 14, 52, 000 లక్షలు ఉంది. కానీ, ఎల్ఆర్ఎస్ చేయించుకుందామని రిజిస్ట్రేషన్ ఆఫీసుకు వెళితే.. అక్కడ ఆ బిల్లు, ఈ బిల్లు అంటూ ఏకంగా రూ. 28, 94, 48, 603 కోట్లకు పైగా ఛార్జీలు కట్టాలని చెబుతున్నారు. ఇది చూసి భూమిని యజమాని అవాక్కయ్యారు.

## నియోజకవర్గ అభివృద్ధికి నిధులను కేటాయించాలి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వేములవాడ నియోజకవర్గంలో కొత్తగా ఏర్పాటైన మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శాసనసభ వేదికగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడిన మండలాల్లో తహసీల్దార్, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, ఇతర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం అవసరమని, ప్రజలకు ప్రభుత్వ సేవలు సమీపంలో అందుబాటులో ఉండేందుకు ఇవన్నీ నిర్మాణాలకు నిధులు కేటాయించాలని కోరారు. వేములవాడ పట్టణంలో మోడల్ పోలీస్ స్టేషన్, డీఎస్పీ కార్యాలయ సముదాయం, ఇతర పోలీస్ స్టేషన్ల అధికారుల నివాస సముదాయాల నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని, మహిళ భద్రతను పెంపొందించేందుకు వేములవాడ పట్టణంలో మహిళా పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడం అత్యవసరమని అన్నారు. వేములవాడ అర్బన్ మండలానికి పోలీస్ స్టేషన్ మంజూరు చేయాలని, రుద్రంగి మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రోడ్డు విస్తరణ, మరమ్మతులు చేపట్టాలని సూచించిన ఆయన, మోహన్ రావు పేట నుంచి ఈదుల లింగంపేట వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, తంగ్డి యాల నుండి పసునూరు మీదుగా కొత్త రోడ్డు నిర్మించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు అందించేందుకు రహదారుల అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు.

## రాజకీయ దుమారం రేపుతోన్న పేపర్ లీకేజీ ఘటన

- కేటీఆర్‌పై కేసులు ఎందుకు పెట్టారు
- విద్యావ్యవస్థ చాలా ఘోరంగా ఉంది
- లీకేజీకి కారకులెవ్వరు?
- బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్




తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః నల్గొండ జిల్లా నకిరేకల్లో పదవ తరగతి పరీక్ష పేపర్ లీకేజీ ఘటన రాజకీయ దుమారం రేపుతోంది. ఈ వ్యవహారానికి సంబంధించి నకిరేకల్ పోలీస్స్టేషన్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్పై కేసు నమోదైంది. పరీక్షలో మాస్ కాపీయింగ్ నిందితులతో మున్సిపల్ చైర్మన్కు సంబంధాలు ఉన్నాయంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. కేటీఆర్ ట్వీట్పై నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రజిత, శ్రీనివాస్ అభ్యంతరం వ్యక్తం చేశారు. తమపై తప్పుడు ఆరోపణలు చేశారని కేటీఆర్పై నకిరేకల్ పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తాజాగా ఈ ఘటనపై బీఆర్ఎస్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు. విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాల్సింది పోయి కేటీఆర్ మీదు కేసులు పెట్టడం ఏంటి? అని ప్రశ్నించారు. కొమురం భీం జిల్లా కాగజ్ నగర్లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ నల్గొండ జిల్లా నకిరేకల్లో తెలుగు పేపర్ లీకేజీ వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ జరపాలి. రెండవ అంతస్తులోని పేపర్ ఫోటోలు తీసుకోని వెల్తుంటే వ్యవస్థ ఏం చేసింది. పోలీసులు ఉన్నారా?, విద్యాశాఖ అధికారులున్నారా?, నిఘా వ్యవస్థ ఎక్కడికి పోయింది. విద్యావ్యవస్థ చాలా ఘోరంగా ఉంది. విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాల్సింది పోయి కేటీఆర్పై కేసులు పెట్టడం ఏంటి?. లీకేజీకి కారకులెవ్వరు?. అక్కడున్న వారికి లీకేజీ వ్యవహారం ఎక్కడ పెద్దగా అవుతుందో అని ఇది డైవర్షన్ అని అన్నారు. గోడదూకి పోయి ఆవిద్యార్థిని భయపెట్టించి పరీక్ష పత్రాన్ని ఫోటో తీసుకోని పోయారు. విద్యార్థిని ఎందుకు డిబార్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకాక.. మోసం చేయడం, పక్కదోవ పట్టించడం పనిగా పెట్టుకున్నాడు. ఆరు మంది పేపర్ లీకేజీ కోసం పనిచేసారు. వారి కులాలు కేటీఆర్కు ఎలా తెలుస్తది. రాష్ట్రంలో ప్రజా పాలన కాదు.. ప్రజల మీద, ప్రతిపక్షాల మీద ప్రతీకార పాలన సాగిస్తున్నారు. అక్రమ కేసులు పెట్టడమే పనిగా పెట్టుకున్నారు. మీరు పెట్టిన కేసుల ఎఫ్ఐఆర్ను కోర్టులు కొట్టేస్తున్నాయి. పోలీసులు బీఎన్ఎస్ యాక్ట్ చదువుతున్నారా?.. లేక రేవంత్ రెడ్డి గాంధీ భవన్ నుంచి చెప్పగానే కేసులు పెడుతున్నారా?. ఇంతకీ పోలీసు వ్యవస్థ ఉందా?. ఈ ఘటనపై రేవంత్ రెడ్డి సర్కార్ సమాధానం చెప్పాలి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.



# చివరి రోజు అవయవ దానం బిల్లు

- బిల్లును ప్రవేశపెట్టిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- బిల్లుకు మద్దతు తెలిపిన కేటీఆర్, హరీష్ రావు
- ట్రాన్స్ ప్లాంటేషన్ ను ఆరోగ్య శ్రీలో చేర్చాలని హరీష్ సూచన

తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా చివరి రోజు అవయవ దానం బిల్లును ప్రవేశపెట్టారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అనుమతితో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈ బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. ఈ క్రమంలో బిల్లుపై చర్చ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఎమ్మెల్యే కేటీఆర్ అవయవ దానానికి ముందుకొచ్చారు. అవయవదానానికి తాను సిద్ధంగా ఉన్నట్లు అసెంబ్లీ సాక్షిగా ఆయన ప్రకటించారు. సంబంధిత బిల్లుపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. మనం ప్రజా ప్రతినిధులం.. అందరికీ ఆదర్శంగా నిలవాలి. నియోజకవర్గాల్లోనూ అవయవ దానంపై చైతన్యం తేవాలి అని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో అవయవ దానానికి అందరినీ ప్రోత్సహించే బాధ్యత ప్రజాపతినిధులుగా అందరిపై ఉందని చెప్పారు. ఈ విషయంలో పార్టీ అందరి తరఫున తాను మాట్లాడటం లేదని.. వ్యక్తిగతంగా తాను అవయవ దానానికి సిద్ధంగా ఉన్నానని కేటీఆర్ ప్రకటించారు. స్పీకర్ ఆధ్వర్యంలో అసెంబ్లీ ఆవరణలో అవయవ దానంపై పేపర్ సైనింగ్ క్యాంపెయిన్ నిర్వహించాలని కోరారు. అన్ని నియోజకవర్గాల్లోనూ అవయవ దానంపై క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేలకు ఒక రోజు ప్రోగ్రామ్ పెట్టాలని.. అవయవదానం పత్రంపై ఎమ్మెల్యేగా తాను మొదటి సంతకం పెడతానని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇదే బిల్లుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ.. ట్రాన్స్ ప్లాంటేషన్ ను ఆరోగ్య శ్రీ లో చేయండి. అవయవ దానం చేసిన వారికి ప్రభుత్వ లాంఛనాల తో చేస్తే బాగుంటుంది. ఆ గౌరవం కోసం అయినా అవయవ దానం కి ముందుకు వస్తారు. అని సూచించారు.

# డీలిమిటేషన్ వల్ల దక్షిణాదికి అన్యాయం

- వ్యతిరేకంగా తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం
- తెలంగాణాలో అసెంబ్లీ నియోజకవర్గాలను 153కు పెంచాలి
- జనాభాకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ సీట్లను పెంచాలి
- కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ప్రయోజనం కోసం జమ్మూకశ్మీర్, అసోంలో నియోజకవర్గాలు పెంచారు
- రాష్ట్రాల అభిప్రాయాలను తీసుకోకపోవడాన్ని తీవ్రంగా ఖండించిన సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: రాష్ట్రాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా కేంద్రం ఇష్టానుసారంగా డీలిమిటేషన్ విధానంపై నిర్ణయం తీసుకుంటోందంటూ దక్షిణాది రాష్ట్రాలు తొలినుంచి తీవ్రంగా వ్యతిరేకిస్తూ వస్తున్నాయి. మొదట ఈ అంశంపై తమిళనాడు సీఎం స్టాలిన్ పోరాటం మొదలుపెట్టారు. తాజాగా సీఎం రేవంతడ్డి కూడా డీలిమిటేషన్ ప్రక్రియను ఖండిస్తూ శాసనసభలో తీర్మానం ప్రవేశపెట్టారు. డీలిమిటేషన్ అమల్లోకి వస్తే ప్రజలకు కలిగే నష్టాలను అసెంబ్లీ వేదికగా ఇలా వెల్లడించారు. డీలిమిటేషన్ విధానంపై సీఎం రేవంతడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ, డీలిమిటేషన్పై కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల అభిప్రాయాలు తీసుకోకపోవడాన్ని తెలంగాణ అసెంబ్లీ తీవ్రంగా ఖండిస్తోంది. డీలిమిటేషన్ అనేది సౌత్కు లిమిటేషన్గా మారే ప్రమాదం ఉంది. 1971 నుంచి జనాభా నియంత్రణ విధానాలను దక్షిణాది రాష్ట్రాలు సమర్థవంతంగా అమలు చేశాయి.కానీ ఉత్తరాది రాష్ట్రాల్లో జనాభా నియంత్రణ జరగలేదు. 2026లో జనాభా లెక్కలు చేపట్టి నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలనుకోవడం కరెక్ట్ కాదు. దీనివల్ల జనాభా తగ్గించిన రాష్ట్రాలు నష్టపోకూడదు. డీలిమిటేషన్ వల్ల ఆర్థిక ప్రయోజనాలతోపాటు ఉద్యోగ, ఉపాధి అంశంలో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరిగేలా ఉంది. లోక్సభ సీట్లను కేంద్రం పునర్విభజన చేస్తే దక్షిణాది ప్రమేయం లేకుండానే కేంద్రంలో ప్రభుత్వాలు ఏర్పడతాయని అన్నారు. 2026 జనాభా లెక్కల ప్రకారం పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన చేయవద్దని.. ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సీఎం రేవంతడ్డి తెలంగాణ అసెంబ్లీలో డీలిమిటేషన్కు వ్యతిరేకంగా తీర్మానం ప్రవేశపెట్టారు. దీంతో పాటుగా తెలంగాణాలో అసెంబ్లీ నియోజకవర్గాలను 153కు పెంచాలని.. జనాభాకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ సీట్లను పెంచాలని అన్నారు. కేంద్రం లో అధికారంలో ఉన్న పార్టీ ప్రయోజనం కోసం జమ్మూకశ్మీర్, అసోంలో నియోజక వర్గాలు పెంచారని ఉదహరించారు. డీలిమిటేషన్పై తమిళనాడు సీఎం స్టాలిన్ ఇటీవల ఏర్పాటు చేసిన సమావేశం గురించి కూడా సీఎం రేవంత్ ప్రస్తావించారు. నియోజవర్గాల పునర్విభజన జనాభా ప్రాతిపదికన చేపట్టడాన్ని వాజ్పేయీ సైతం వ్యతిరేకించారని గుర్తుచేశారు. ఈ ప్రక్రియను ఎంత మాత్రం అంగీకరించబోమని, ఒకవేళ ఈ విధానం అమల్లోకి వస్తే లోక్సభలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం 24 నుంచి 19 శాతానికి పడిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో అందరం ఒకే మాటపై ఉందామని పార్టీలను కోరారు. రాజకీయ ప్రయోజనాల కోసం సిక్కిం, జమ్మూ కశ్మీర్ నియోజకవర్గాలను పెంచిన కేంద్రం పునర్విభజన చట్టం ప్రకారం ఏపీ, తెలంగాణ శాసనసభ నియోజకవర్గాలను ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. పార్లమెంటులో 24 శాతం మాత్రమే ప్రాతినిధ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు 36 శాతం పన్నులు కడుతున్నా అందులోంచి తిరిగి వచ్చేది తక్కువే అని అన్నారు. ఇందుకు భిన్నంగా కేంద్రం పన్నుల్లో ఉత్తర్రప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్కు ఎక్కువ వాటా ఉందని అన్నారు.

## అసెంబ్లీలో వాయిదా తీర్మానాలపై
# చర్చకు విపక్షాల పట్టు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా చివరి రోజు బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐలు పలు అంశాలపై వాయిదా తీర్మానాలు అందజేశాయి. అయితే అసెంబ్లీ , శాసన మండలి లో ప్రశ్నోత్తరాలను రద్దు చేస్తున్నట్లుగా సభాపతులు ప్రకటించారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ డీఏలు చెల్లించాలని, పీఆర్సీ వెంటనే అమలు చేయాలని వాయిదా తీర్మానం ఇచ్చింది. బీజేపీ తెలంగాణలో కొత్త జోన్లు, కొత్త జిల్లాలకు అనుగుణంగా ఉద్యోగుల సర్దుబాటు కోసం ఉద్దేశించిన జీఓ నెం.317పై చర్చకు పట్టబడుతూ వాయిదా తీర్మానం సమర్పించింది. మరోవైపు సీపీఐ రాష్ట్ర వ్యాప్తంగా దళితులు గుడిసెలు వేసుకున్న స్థలాలను వారికే కేటాయించాలని కోరుతూ స్పీకర్ కార్యాలయంలో వాయిదా తీర్మానం అందజేసింది. చివరి రోజు అసెంబ్లీ సమావేశాల్లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అనుమతితో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సభలో కాగ్ రిపోర్టును ప్రవేశ పెట్టారు. ఆ రిపోర్టుపై చర్చ ముగిసిన వెంటనే కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోతున్న లోక్సభ నియోజకవర్గాల డీలిమిటేషన్ పై వ్యతిరేకంగా అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. అనంతరం ద్రవ్య వినిమయ బిల్లు, అవయవ దానం బిల్లులకు సభ ఆమోదం తెలిపింది.

# గత ప్రభుత్వం అప్పులు చేసింది

- కేంద్రం నుంచి నిధులు రాబట్టాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: రాష్ట్రానికి అప్పులు ఉన్నాయి ఆర్థికంగా అంతకన్నా పెంచినం అని చెప్పున్నారు. తెలంగాణ లో ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖు జీతాలు ఇచ్చుకోలేకపోయామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కాంట్రాక్టు బిల్లులు పెండింగ్ రూ. 40 వేల కోట్ల అప్పులు ఉన్నాయి. లక్ష 70 వేల కోట్లు సంక్షన్స్ ఇచ్చారు. మీరు ఆర్థికంగా ప్రభుత్వం సమర్థవంతంగా నడిపి ఉంటే సర్పంచ్ లకి సంబంధించి బిల్లులు పెండింగ్ ఉన్నాయి. క్షేత్ర స్థాయిలో కనబడుతున్న దానికి మీ లెక్కలకు తేడా కన్పిస్తుందన్నారు. 2004 లో నేను పోటీ చేసినప్పుడు మాన కొండూరు దగ్గర భూమి అమ్మితే 2 లక్షల 80 వెలకు పోయింది. తరువాత 2009 లో 2 కోట్లకు పోయింది.. భూములు తక్కువ సమయంలోనే పెరుగుతుంటాయి. తెలంగాణ కి సంబంధించి ధనిక రాష్ట్రం గా ఏర్పడింది. హైదరాబాద్ తో కూడిన రాష్ట్రం తేవడానికి ప్రభుత్వం సమకూర్చిన ఇన్ఫ్రా స్ట్రక్టర్ ఉంది. ప్రస్తుత పరిస్థితులు క్షేత్ర స్థాయిలో తెలుస్కోవాలి. మన రాష్ట్రాన్ని విమర్శించుకోవద్దు. కేంద్రం నుండి అధిక నిధులు తెచ్చుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

**మంత్రి పొన్నం, పీసీసీ చీఫ్ మహేష్తో కలిసి సీఎం రేవంత్ను కలిసిన జర్మన్ పారిశ్రామిక వేత్త స్టీఫెన్**

తాటి,ఈత చెట్ల నుండి వచ్చే కల్లుతో వైన్ ఆరక్ తదితర అనుబంధ పదార్థాలు తయారు చేసే పరిశ్రమను తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయడానికి తగిన సౌకర్యాలు కల్పించాలని కోరుతూ జర్మన్ ప్రతినిధి స్టీఫెన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క లను కలిసారు. గతంలో మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ప్రొఫెసర్ జానయ్య కాంబోడియా స్టడీ టూర్ వెళ్ళినపుడు అక్కడ ఈ పరిశ్రమ ఎంతో ఆర్థికంగా ఉపాధి కల్పిస్తుండడంతో తెలంగాణ లో కూడా పరిశ్రమ ఏర్పాటు కు స్టీఫెన్ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వీరి విజ్ఞప్తి మేరకు తెలంగాణ లో కల్లు ఆధారిత పరిశ్రమల్లో భాగంగా తాటి ఈత చెట్ల నుండి వైన్ అండ్ ఆరక్ తయారు చేసే పరిశ్రమ ఏర్పాటు చేస్తామని జర్మన్ ప్రతినిధి స్టీఫెన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలియజేశారు. గురువారం అసెంబ్లీ ప్రాంగణములో మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లతో కలిసి ముఖ్యమంత్రిని కలిసిన స్టీఫెన్ ఈ పరిశ్రమ తెలంగాణాలో ఏర్పాటు చేయడం వల్ల గీత కార్మికులు వృత్తి పరమైన ఆర్థికాభివృద్ధిని పొందడమే కాకుండా, వాల్యూ అడిషన్, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అయన వివరించారు.

తెలంగాణ కల్లు యూరప్ కి ఎగుమతి స్థానికంగా కల్లు దుకాణాల ఏర్పాటు.. గీత కార్మికులకు కనీసం ఆదాయం పెంపుదల ఇతర రాష్ట్రాలు ఇతర దేశాలకు మార్కెటింగ్ విస్తరణ తో పాటు రీసెర్చ్ డెవలప్మెంట్ విభాగం ఏర్పాటు చేయడం, తాటి ఈత మొక్కలు త్వరగా పెరిగి అధిక దిగుబడిని ఇచ్చే విత్తనాల తయారుకు తాము సిద్ధంగా ఉన్నట్లు ముఖ్యమంత్రికి వివరిం చారు. సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, జర్మన్ ప్రతినిధి స్టీఫెన్,పారిశ్రామిక వేత్త రోహిత్ పాల్గొన్నారు

## గాంధీజీ కలలుగన్న స్వరాజ్యం మోడీతోనే సాధ్యం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం భారత ప్రధాని మోడీతోనే సాధ్యమని ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. సహకార వ్యవస్థల బలోపేతం గురించి పార్లమెంట్ లో మాట్లాడిన ఎంపీ ఈటల రాజేందర్. ప్రధానమంత్రి నరేంద్ర నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత దేశ అభివృద్ధి కోసం అనేక గొప్ప నిర్ణయాలు తీసుకుంటున్నారు. అందులో సహకార వ్యవస్థ కూడా ఒకటి. అమిత్ షా 60 రకాల ఇనిషియేటివ్స్ తీసుకువచ్చి సహకార వ్యవస్థను బలోపేతం చేయడానికి నిర్ణయాలు తీసుకున్నారు. ఆ నిర్ణయాలు ఫలితాలు ఇప్పుడిప్పుడే అందుతున్నాయి. త్రిబుల్ వన్ దాస్ కొరియన్ వల్ల వైట్ రెవల్యూషన్ విజయవంతమైంది. రూరల్ డెవలప్ ఇన్స్టిట్యూట్ ను ఎక్సలెంట్ సెంటర్ గా మార్చడం విప్లవాత్మకమైన నిర్ణయం. నిరుద్యోగ సమస్య తీర్చేందుకు ఈ సెంటర్ ఎంతగానో ఉపయోగపడుతుంది.మన దేశంలో 8 లక్షల సొసైటీలు ఉన్నాయి.డైరీ, అగ్రికల్చర్, ఎస్ హెచ్ జి, మత్స్యకారుల సంఘాలు పని చేస్తున్నాయి.ఈ సోసిటీలలో 30 కోట్ల మంది సభ్యులున్నారు. గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్వప్నం, అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తి అయిన డెవెలప్మెంట్ విత్ ఈక్వల్ డిస్ట్రిబ్యూషన్ అమలు ఇంకా అవ్వడం లేదు. అది ఇలాంటి వాటితోనే సాధ్యం అవుతుంది. మనదేశంలో 65 % మంది ప్రజలు గ్రామీణ ప్రాంతాలలో ఉన్నారు. సహకార వ్యవస్థను గత కాంగ్రెస్ ప్రభుత్వాలు పట్టించుకోక నిర్వీర్యం చేశారు. దాని ప్రాముఖ్యత గుర్తించిన అమిత షా జీ.. రూరల్ డెవలప్మెంట్ యూనివర్సిటీని ఎక్సలెంట్ సెంటర్ గా చేస్తున్నారు. ఉత్పత్తి పెంచడానికి ఈ సెంటర్లు విప్లవాత్మకమైన మార్పులు తీసుకురాబోతున్నాయి. ఎక్సలెంట్ సెంటర్ అన్ని రాష్ట్రాల్లో పెట్టాలని కోరుతున్నాం. ఆర్థిక వ్యవస్థలో 11 వ స్థానంలో ఉన్న మన దేశాన్ని 5వ స్థానంలోకి తీసుకువచ్చారు. 3 వ స్థానంలోకి తీసుకురావడానికి సహకార వ్యవస్థ కూడా ముఖ్య పాత్ర పోషిస్తుందనీ ఈటెల రాజేందర్ స్పష్టం చేశారు.

## ఈ హత్యలో ఆయన ఆత్మ : అసెంబ్లీలో రాజలింగమూర్తి హత్యపై భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త నాగవెల్లి రాజలింగమూర్తి హత్య కేసు తాజాగా అసెంబ్లీలో వచ్చింది. ఈ హత్య ఘటనపై సమగ్ర విచారణ జరపాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రభుత్వాన్ని కోరారు. గురువారారం శాసనసభలో మాట్లాడిన ఎమ్మెల్యే రాజలింగమూర్తి గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుపై కోర్టుకు వెళ్లారని గుర్తు చేశారు. గత ప్రభుత్వంపై ఆయనపై అనేక పోరాటాలు చేస్తే ఆయన్ను ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టి బెదిరింపులకు పాల్పడ్డారన్నారని ఆరోపించారు. తనకు ప్రాణభయం ఉందని పోలీసులకు రాజలింగమూర్తి ఫిర్యాదు సైతం చేశారని గుర్తు చేశారు. అయినా మాజీ ఎమ్మెల్యే గండ్రా వెంకటరమణారెడ్డి ఆత్మగా పిలవబడే భూపాలపల్లి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు రాజలింగమూర్తి హత్య కేసులో నిందితుడిగా పట్టుబడి జైల్లో ఉన్నారని ఈ కేసును సమగ్రంగా విచారణ జరిపించాలని కోరారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా పోలీసుల అండదండలతో అనేక మంది కాంగ్రెస్ మండల నాయకులు, కౌన్సిలర్లపై కేసులు పెట్టించారని ఆరోపించారు.

## మెట్రో రెండో దశలో
# ముందడుగు
## ఢిల్లీలో అధికారుల సమావేశం



న్యూఢిల్లీ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాద్ మెట్రో రైల్ రెండోదశ ప్రాజెక్టులో ముందడుగు పడింది. ప్రస్తుతమున్న ప్రాజెక్టుతోపాటు నూతన ప్రాజెక్టుపై కదలిక రావడంతో ప్రతిపాదిత ప్రదేశాల్లో కొత్తగా మెట్రో రైలు ఏర్పాటుపై కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. తమ ప్రాంతాలకు మెట్రో కావాలని ఎదురుచూస్తున్న ఇక్కడి ప్రజల్లో మళ్లీ కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. మెట్రో రెండోదశ ప్రాజెక్టులో ముందడుగు పడింది. కేంద్ర ప్రభుత్వానికి పంపిన డీపీఆర్పై హైదరాబాద్ మెట్రోరైలు ప్రాజెక్ట్ అధికారులు ఢిల్లీలో సంబంధిత మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులతో బుధవారం తొలిసారిగా సమావేశయ్యారు. రెండో దశలో ప్రతిపాదించిన 5 మెట్రో మార్గాల డీపీఆర్లను క్షుణ్ణంగా పరిశీలించిన అధికారులు పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు. రెండో దశ డీపీఆర్ కేంద్ర ప్రభుత్వం వద్ద కొన్ని నెలలుగా పెండింగ్లో ఉంది. తాజాగా దానిపై చర్చించేందుకు రమ్మని పిలుపు రావడంతో అనుమతుల విషయంలో ముందడుగు పడిందనే అభిప్రాయాన్ని మెట్రో అధికారులు వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికుల సంఖ్య అంచనాతో పాటు నిర్మాణానికి అయ్యే వ్యయంపై చర్చించినట్లు సమాచారం. మరిన్ని చర్చల అనంతరం రెండోదశ మెట్రోకు కేంద్రం పచ్చజెండా ఊపే అవకాశం ఉందని తెలిసింది.

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్
## కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మతసామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం అని మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు.పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం బేగంపేట్ లో అభిషేక్ అడప ఏర్పాటు చేసిన విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులతో పాటు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులు అందరికీ రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ హైదరాబాద్ సంస్కృతి సాంప్రదాయం గంగా, జమునా, తహజీబ్ అని అన్నారు. రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ముస్లిం సోదరులు అతి పవిత్రంగా ఉపవాస దీక్షలు చేసి రంజాన్ రోజున అందరితో కలిసి రంజాన్ పండుగ చేసుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. రంజాన్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకు పలు తోఫా కార్యక్రమం నిర్వహిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే సంజీవరావు, సీనియర్ నాయకులు మేకలు మైకేల్, దేవ సహాయం, ర్మైమ్, కంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, హౌసిటోచర్, సీనియర్ నాయకులు మహిళా నాయకులు యువకులు భారీ ఎత్తులో పాల్గొని ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.



# వన్ బిలియన్ టన్నుల లక్ష్యాన్ని చేరుకోవడం అభినందనీయం




న్యూఢిల్లీ బ్యూరో ప్రతినిధి: ఈ ఏడాదితో కోలిండియా 50వ వసంతంలోకి, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా 175వ వసంతంలోకి అడుగు పెట్టిన మరో అద్భుత ఘట్టాన్ని సెలబ్రేట్ చేసుకుంటున్నాం అని అన్నారు. ఢిల్లీలోని తాజ్ హోటల్లో జరిగిన 12వ కోల్ బ్లాక్ వేలం కార్యక్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. బొగ్గు ఉత్పత్తిలో 1 బిలియన్ టన్నుల లక్ష్యాన్ని చేరుకున్న చరిత్రాత్మక సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవడంలో, సుస్థిర బొగ్గు ఉత్పత్తిలో కీలక పాత్ర పోషించిన, రాష్ట్ర ప్రభుత్వాలు, కోల్ కంపెనీలు, కార్మికులు, స్థానికులు, శాస్త్రవేత్తలు, పరిశోధకులు, ప్రైవేటు కంపెనీలు, పారిశ్రామికవేత్తలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయాలన్నీ గత పదేళ్లలో తీసుకున్న అద్భుతమైన పాలసీలు, సమష్టి కృషి కారణంగానే సఫలమైంది. ఒకప్పుడు అవినీతి, కుంభకోణాలకు కేరాఫ్ అడ్రస్గా ఉన్న బొగ్గు రంగం.. ప్రధాని నరేంద్ర మోదీ గారి నేతృత్వంలో అధునాతనంగా, పారదర్శకంగా మారి కొత్త పుంతలు తొక్కుతోంది. 2015లో వేలం ప్రక్రియను అమల్లోకి తీసుకొచ్చిన తర్వాత ప్రైవేటు రంగం భాగస్వామ్యం, నూతన సాంకేతికత సాయంతో ఈ రంగం ముఖ చిత్రమే మారిపోయిందన్నారు. ఇప్పటివరకు 125 బొగ్గు బ్లాకులను 11 దశల్లో విజయవంతంగా వేలం వేశాం. వీటిలో ప్రైవేటు రంగం కూడా భాగస్వామ్యం అయిందన్నారు. ఇవాళ 12వ ట్రాంచేలో భాగంగా 28 బొగ్గు, లిగ్నయిట్ బ్లాకులకు వేలం నిర్వహించాం. ఈ వేలం ప్రక్రియ ద్వారా బొగ్గు దిగుమతులు తగ్గడమే కాకుండా, విదేశీ మారక ద్రవ్యాన్ని కాపాడి, ఆత్మనిర్భర భారత్కు అసలైన నిర్వచనం ఇస్తున్నాయనడంలో సందేహం లేదు. – ఉద్యోగాల కల్పన, సరుకు రవాణాకు ఈ రంగం ఊపిరులూదుతోంది.

## బడ్జెట్లో విద్యారంగాన్ని విస్మరించిన ప్రభుత్వం
### విద్యకు 15% నిధులు కేటాయిస్తామన్న కాంగ్రెస్ మేనిఫెస్టో బుట్ట దాఖలు : టిపిటిఎఫ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అసెంబ్లీలో ఉపముఖ్యమంత్రి మరియు ఆర్థిక మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క గారు ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.57 శాతంనిధులతో 23,108 కోట్లు మాత్రమే కేటాయించడాన్ని టీపీటీఎఫ్ తీవ్రంగా నిరసిస్తున్నది. బడ్జెట్లో విద్యారంగ కేటాయింపులు పూర్తిగా అశాస్త్రీయమైనది. అన్ని రంగాల అభివృద్ధికి మూలం విద్యా రంగం అని ఒక వైపు చెబుతూనే విద్యారంగానికి సరైన నిధులు కేటాయించకపోవడం వల్ల పాలకుల డొల్లతనం అర్థమవుతున్నది. విద్యను ప్రైవేటుపరం చేయడానికి పాలకుల పన్నాగంగా కనిపిస్తుంది. పాలక పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా విద్యా రంగానికి 15% నిధులు కేటాయిస్తామన్న ఎన్నికల హామీని కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదు. విద్యతోనే సామాజిక అభివృద్ధి సాధ్యమంటూ బడ్జెట్లో ప్రస్తావించిన ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో మాత్రం అరకొర నిధులను కేటాయించింది. పేద పిల్లల విద్య పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి ఇది అద్దం పడుతుంది. 1023 ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో 662 రెసిడెన్షియల్ పాఠశాలలకు సొంత భవనాలు లేవని,వేలాది పాఠశాలలు అరకొర సౌకర్యాలతో నిర్వహించబడుతున్నవని ఉపముఖ్యమంత్రి గారే స్వయంగా అసెంబ్లీలో మాట్లాడి, ఆ మేరకు ఉన్న పాఠశాలల బాగుకోసం నిధులు కేటాయించకపోవడం వల్ల విద్యారంగం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో బట్టబయలైంది. విద్యారంగానికి నిధులు గణనీయంగా తగ్గించడం వల్ల ప్రభుత్వ విద్య విధ్వంసానికి గురై విద్యా ప్రమాణాలు అడుగంటిపోయే ప్రమాదం ఉంది. పేద ప్రజలను విద్యకు దూరం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వ విద్యా వ్యవస్థలను కనుమరుగు చేసే కుట్రలను పాలకులు పాలసీలు రూపొందిస్తున్నారు.1966 సంవత్సరంలోనే కొఠారి కమిషన్ రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి కనీసం 30% నిధులు కేటాయించాలని చేసిన సిఫారసుల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం కనీసం 20శాతం నిధులు కెటాయించి విద్యారంగ అభివృద్ధికి పాటుపడాలని డిమాండ్ చేశారు.

# దేశవ్యాప్త బీసీ ఆజాది ఉద్యమానికి జీవం పోస్తాం

- ఢిల్లీ వీధుల్లో బీసీల పోరాటం
- అన్ని రాజకీయ పార్టీల కార్యాలయాల్లో వినతులు
- జేఎన్ యూ, ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థులతో ముఖాముఖి సదస్సులు
- దేశవ్యాప్త కుల గణన కోసం, 9వ షెడ్యూల్ లో బీసీ బిల్ చేర్చాలని పార్లమెంట్ సభ్యులకు వినతులు
- అన్ని రాజకీయ పక్షాలను ఒప్పిస్తాం, కుల గణనను సాధిస్తాం
- బీసీ ఆజాది ఫెడరేషన్ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్
- ప్రాణాలైనా అర్పిస్తాం బీసీ హక్కులు సాధిస్తాం
- హిందూ బీసీ మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర పటేల్
- ఢిల్లీలో బీసీల పోరాటాన్ని తీవ్రతరం చేస్తాం
- దేశ వ్యాప్త బీసీ ఉద్యమాన్ని నిర్మాణం చేస్తాం
- బీసీ ఆజాది ఫెడరేషన్ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్



న్యూఢిల్లీ బ్యూరో, ప్రతినిధి: దేశవ్యాప్త కుల గణన చేయాలంటూ, తెలంగాణ, బీహార్ బిసి బిల్లులను ఇక్కడ పార్లమెంట్లో ప్రవేశపెట్టాలని, తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ గత 15 రోజుల నుంచి బీసీ ఆజాది జేఏసీ ఆధ్వర్యంలో ఢిల్లీలోని అన్ని రాజకీయ పార్టీలను కలుస్తూ మద్దతు తెలుపాలని కోరుతూ అఖిలపక్షాల మద్దతును కూడగడుతున్నామని బీసీ ఆజాది జేఏసీ కన్వీనర్ జక్కని సంజయ్ కుమార్ మీడియాతో తెలిపారు. దేశ జనాభాలో సగ భాగమైనప్పడికి బీసీలు విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ, సామాజిక రంగాల్లో వెనకబడి ఉన్నారని వారిని విముక్తి చేయడానికి మరో స్వతంత్ర పోరాటం చేయాల్సిన అవసరం ఉందని దాని కోసం దేశ వ్యాప్త బీసీ ఆజాది పోరాటానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్న నేటికీ బీసీల ఆర్థిక, విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ, సామాజిక రంగాలలో వెనుకబాటు నుంచి విముక్తి కలుగలేదని పోరాటాల ద్వారానే బీసీలను రాజులను చేసే అవకాశం ఉందని బీసీల వెనుకబాటు తనం నుంచి విముక్తి కోసం బీసీ ఆజాది ఫెడరేషన్ పోరాటం చేస్తున్నామని సూర్య ప్రతినిధితో బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ తెలిపారు, బీసీల కులాల జాబితాలోని పద్మశాలి కులానికి చెందిన జక్కని సంజయ్ కుమార్ విద్యార్థి దశ నుంచే అనేక సామాజిక రుగ్మతల్ని ఎదుర్కొని సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేశారు, ఉద్యమకారుడిగా ప్రశ్నించే గొంతుకగా నిత్యం పోరాటాలలో ఉండే జక్కని సంజయ్ కుమార్ కుమార్ గతంలో కేసిఆర్ పై బీఎస్పీ నుంచి పోటీ చేసి యుక్త వయసులోనే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ పై పోటీ చేసిన రికార్డు సాధించారు, తద్వారా తన యొక్క పోరాట పటిమను నిరూపించుకున్నారు, విద్యార్థి దశ నుంచే తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పని చేసిన జక్కని సంజయ్ కుమార్ అనేక కేసులను ఎదుర్కున్నారు, లాఠీ దెబ్బలు తిన్నారు, తెలంగాణ ఉద్యమ చరిత్రలోనే అత్యధిక రోజులు 1780 రోజులు తెలంగాణ ఉద్యమ రిలే దీక్ష శిబిరాన్ని పెద్దపల్లి జిల్లా, సుల్తానాబాద్ లో తన గురువు పారుపల్లి వైకుంఠ పతి గారితో కలిసి నిర్వహించారు, గత 13 సంవత్సరాలుగా బీసీల హక్కుల కోసం పోరాటాలు చేస్తూ అనేక బీసీల సమస్యల పరిష్కారం కోసం పని చేశారు, గల్లి నుంచి ఢిల్లీ వరకు పోరాటాలు నడిపిన జక్కని సంజయ్ పలుమార్లు ఢిల్లీ స్థాయి పోరాటాలలో అరెస్టుల పాలు అయినారు, గతంలో బీఎస్పీలో పని చేసిన ఆయన, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎదిగి బహుజన నేతగా గుర్తింపు పొందారు, బీసీల హక్కుల కోసం అలుపెరుగని పోరాట బాటసారిగా పని చేస్తున్న జక్కని సంజయ్, బత్తుల సిద్దేశ్వర పటేల్ గతంలో చేసిన 12 రోజుల అమరణ దీక్ష బీసీ ఉద్యమాన్ని ఉదృతం చేసింది, ఉద్యమానికి పురుడు పోసింది, అదే విధంగా జాతీయ స్థాయి బీసీ ఉద్యమానికి జీవం పోయాలని ఢిల్లీలో తమ స్థావరాన్ని ఏర్పాటు చేసుకొని జె ఎన్ యూ, ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థులతో కలుస్తూ, ఢిల్లీలోని వివిధ కుల సంఘాలను కలుస్తూ బీసీ ఉద్యమం బలాన్ని పెంచుతున్నారు, దాంతోపాటు అన్ని రాజకీయ పార్టీలను కలుస్తూ బీసీ ఉద్యమానికి మద్దతు తెలపాల్సిందిగా కోరుతూ జాతీయ నాయకులకు వినతులు చేస్తున్నారు, బీసీల దేశవ్యాప్త పోరాటం కోసం ప్రాణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని బీసీల ఆజాది నీ సాధిస్తామని తెలిపారు.

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC
సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి కార్యాలయం, కూకట్పల్లి జోన్ :GHMC
'ఇ' ప్రొక్యూర్మెంట్ ప్రకటన
నిట్ నెం.28/SE/KPZ/GHMC/2024-25, తేది: 27-03-2025
**పని పేరు:** సిసి రోడ్లు, శ్మశాన వాటికల అభివృద్ధి, బాక్స్ డ్రెయిన్లు, బ్యాలెన్స్ రిటైనింగ్ వాల్ నిర్మాణం. **అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 631.80 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీ మరియు సమయం :** 03-04-2025 మ॥ 2.00 గం॥ల నుండి 11-04-2025 మ॥ 2.00 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** SE/KPZ GHMC, సెల్: 9989930363.
DIPR.RO.No.12298-PP/CL/Advt/1/2024-25 , Dt: 27-03-2025
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, కూకట్పల్లి జోన్, GHMC




అమెరికా ఏనాటినుండో ప్రపంచ శక్తిగా ఆధిపత్యం కొనసాగిస్తున్న దేశం. ముఖ్యంగా భద్రత, ఆర్థిక వ్యవస్థ, సైనిక బలగాలు, అంతర్జాతీయ సంబంధాలు, టెక్నాలజీ, రాజకీయ ప్రాభవం వంటి విషయాల్లో తన సత్తాను ప్రపంచవ్యాప్తంగా చాటుతూ ఉన్న దేశం. ప్రపంచంలోని అత్యంత బలమైన సైనిక వ్యవస్థ, మిత్ర దేశాలతో కలిసి చేసుకున్న బలమైన రక్షణ ఒప్పందాలుబీ అత్యాధునిక ఆయుధాలు, న్యూక్లియర్ పవర్, మరియు హైపర్సోనిక్ మిసైళ్లతో ఒకవైపుబీ అత్యాధునిక ఆయుధాలు, న్యూక్లియర్ పవర్, మరియు హైపర్సోనిక్ మిసైళ్లు అమెరికా రక్షణ శక్తిని పెంచుతున్నాయి. ఇంకో వైపు గూఢచార సంస్థలు ప్రపంచవ్యాప్తంగా నిఘా ఉంచి భద్రతను కాపాడుతున్నాయి. హ్యాకింగ్ దాడులను నివారించేందుకు అమెరికా భారీగా పెట్టుబడులు పెడుతోంది. మరోవైపు అమెరికా అంతరిక్ష పరిశోధనలో అగ్రగామిగా ఉంది. ప్రపంచానికి దిశానిర్దేశం చేస్తున్న అధునాతన సాంకేతికతలు అమెరికా చేతుల్లోనే ఉన్నాయి. ఇవన్నీ ఎప్పటినుండో అమెరికా కీర్తి పతాకాన్ని ఎగరేస్తునే ఉన్నాయి. కాని ఇంత శక్తివంతమైన దేశంలో ఒక వీడియో లీక్ అయ్యింది. అది కూడా అమెరికా అంతర్గత రాజకీయ విషయానికి సంబంధించింది. ఇదే ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనియాంసం అయ్యింది.

2025 మార్చి 25న, అమెరికా సైన్యం యెమెన్లోని అనుమానిత ఉగ్రవాద స్థావరాలపై వైమానిక దాడులు నిర్వహించింది. ఈ దాడులు ఆ ప్రాంతంలో ఉ

## ట్రంప్ నిర్లక్ష్యం శృతిమించుతోందా?

గ్ర వాద కార్యకలాపాలను నిరోధించడానికి చేపట్టినట్లు అమెరికా ప్రభుత్వం ప్రకటించింది. అయితే, ఈ దాడుల్లో పౌరుల ప్రాణ నష్టం జరిగినట్లు స్థానిక వర్గాలు తెలిపాయి. ఈ సైనిక చర్యలతో సంబంధం కలిగిన రహస్య సమాచారంతో కూడిన వీడియో ఒకటి లీక్ అయింది. ఈ వీడియోలో సైనిక చర్యల ప్రణాళికలు, లక్ష్యాలు, మరియు అమలు విధానాలపై వివరాలు ఉన్నట్లు తెలుస్తోంది. "ది అట్లాంటిక్" పత్రిక ఈ లీక్పై ఒక ప్రకటన విడుదల చేసి, ఈ సమాచార లీక్ పట్ల ఆందోళన వ్యక్తం చేసింది. సున్నితమైన సైనిక సమాచార లీక్ అమెరికా భద్రతకు ముప్పు కలిగించవచ్చని పత్రిక పేర్కొంది. డెమోక్రాట్లు, ట్రంప్ ప్రభుత్వంపై ఈ సైనిక చర్యల విషయంలో తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్లోని డెమోక్రాటిక్ సభ్యులు, ఈ దాడులు అనవసరమైనవి మరియు అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించేవని ఆరోపించారు. అలాగే, ఈ చర్యలు స్థానిక పౌరుల ప్రాణాలకు హాని కలిగించాయని, అమెరికా యొక్క అంతర్జాతీయ ప్రతిష్టను దెబ్బతీస్తాయని వారు పేర్కొన్నారు.

ఇక లీక్ అయిన వీడియోలో చర్చకు వచ్చిన అన్ని అంశాలను గమనిస్తే గ్రూప్ చాట్ లో అమెరికా ఆయుధాల మోహరింపు,దాడులు చేసే దిశ వంటివి ముఖ్యమైనవి. ఇక "ది అట్లాంటిక్" పత్రిక ఎడిటర్ యూరోప్ లో పెట్టుబడులు పెట్టడం అనవసరం అని,అలాగే హూతిల మీద చేసే దాడుల కోసం ఎలాంటి వ్యూహాలు అనుసరించాలి, వంటి విషయాల గురించి వార్ ప్లాన్ చర్చించుకున్నారు. సిగ్నల్ యాప్ ద్వారా అనుకోకుండా అట్లాంటిక్ పత్రిక ఎడిటర్ జెఫ్రీ గోల్డ్ బర్గ్ కు ఆహ్వానం వచ్చింది. అందులో ఆయన జాయిన్ అయ్యారు. ఇవి చూస్తూ ఆ ఎడిటర్ షాక్ అయ్యారు. ఒక్క ట్రంప్ తప్ప అమెరికా భద్రతా వ్యవస్థలో ఉన్న ప్రముఖులందరూ కూడా ఈ గ్రూప్ లో ఉన్నారు. దీని గురించి ఆయన బయటకు చెప్పాకే ఈ విషయం బయటపడింది.

ట్రంప్ గతంలో అధికారంలో ఉన్నప్పుడు కూడా ఎన్నో సార్లు భద్రత విషయంలో అలసత్వం కనబడింది. డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షతలో (2017-2021), అమెరికా సైబర్ భద్రత పెద్ద సంఖ్యలో సమస్యలను ఎదుర్కొంది. అమెరికా ప్రభుత్వానికి చెందిన గోప్యమైన సమాచారాన్ని రష్యా, చైనా, ఉత్తర కొరియా వంటి దేశాల హ్యాకర్లు లీక్ చేయడం, ట్రంప్ పాలనలో సైబర్ దాడులను అణిచే దిశగా సరైన చర్యలు తీసుకోకపోవడం వల్ల అమెరికా భద్రతకు ముప్పు పెరిగింది. రష్యా ప్రభుత్వానికి చెందిన హ్యాకర్లు సోలార్ విండ్స్ అనే అమెరికా సాఫ్ట్వేర్ కంపెనీ ద్వారా అమెరికా ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలపై విస్తృతమైన సైబర్ దాడి చేశారు. అమెరికా ప్రభుత్వం, సైనిక విభాగాలు, భారీ కార్పొరేషన్లు సోలార్ విండ్స్ సాఫ్ట్వేర్ను ఉపయోగించేవి. హ్యాకర్లు ఈ సాఫ్ట్వేర్ను హ్యాక్ చేసి, దాదాపు 18, 000 సంస్థలకు ప్రవేశం పొందారు. ఈ దాడి జరిగినప్పటికీ, ట్రంప్ దీనిని తేలికగా తీసుకున్నారు. రష్యా బాధ్యత ఉందని స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ, "ఇది చైనా కూడా కావొచ్చు" అని అనవసరంగా దారి తప్పించే ప్రయత్నం చేశారు. నేషనల్ సెక్యూరిటీ ఏజెన్సీ (ఎన్ ఎస్ ఏ ), ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్ బి ఐ ) దీనిపై అవగాహన పెంచే ప్రయత్నం చేసినా, ట్రంప్ వారి హెచ్చరికలను పరిగణనలోకి తీసుకోలేదు. అమెరికా క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ అయిన ఇక్విఫాక్స్ పై చైనా హ్యాకర్లు సైబర్ దాడి చేశారు. దాదాపు 14.7 కోట్ల మంది అమెరికన్ల వ్యక్తిగత సమాచారం లీక్ అయింది. ఈ దాడి ద్వారా సోషల్ సెక్యూరిటీ నంబర్లు, క్రెడిట్ స్కోర్లు, బ్యాంక్ అకౌంట్ సమాచారం బయటకు లీక్ అయింది. అమెరికా ప్రభుత్వానికి చెందిన ముఖ్యమైన వ్యక్తిగత సమాచారం ఇలా హ్యాక్ అయినా సరైన రక్షణ చర్యలు తీసుకోలేదు. ఫెడరల్ సైబర్ సెక్యూరిటీ నిబంధనలను కఠినతరం చేయకుండా నిర్లక్ష్యం చూపించారు. 2018లో హవాయి ప్రజలకు "ఉత్తర కొరియా అణు క్షిపణి దాడి చేస్తున్నది" అనే ఒక తప్పుడు అలర్ట్ పంపబడింది. అమెరికా ప్రభుత్వ సైబర్ వ్యవస్థలోని లోపాల వల్ల ఈ మెసేజ్ ప్రజలకు వెళ్లింది. ప్రజలు భయాందోళనకు గురై తక్షణమే రక్షణ కోసం తలపట్టుకున్నారు. ఇవన్నీ కూడా ట్రంప్ అధ్యక్షకాలంలో జరిగినవే.

ఇప్పుడు జరిగిన తప్పిదాన్ని కూడా ట్రంప్ తేలికగానే తీసుకున్నారు. దీన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా విమర్శిస్తున్నాయి. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా శత్రువులను తయారు చేసుకుంటున్న ట్రంప్ ఇప్పుడు ఇప్పుడు ఈ ఘటనను కూడా తేలిగ్గా తీసుకుంటే మాత్రం అమెరికా నుండే తీవ్ర వ్యతిరేకత తలెత్తే ప్రమాదం ఉంది. ఇప్పుడు సూపర్ పవర్ ఎలా స్పందిస్తుందో చూద్దాం!

# ఇక సముద్రగర్భ సంపద కూడా మిగలనట్టేనా?

■ గత కొన్ని దశాబ్దాలలో విపరీతంగా పెరిగిన అరుదైన లోహాల వినియోగం ■ భూగర్భ వనరులకు పెరుగుతున్న డిమాండ్ ■ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి లోనూ వాటి వినియోగం
■ సముద్ర గర్భంలో ఖనిజాల వెలికితీతకు అనుమతిచ్చిన నార్వే ప్రభుత్వం
■ ఇప్పటికే భారత ప్రభుత్వం 'డీప్ ఓషన్ మిషన్' కు ఆమోదం



తేజస్వి
హైదరాబాద్

భూమిపై ఉన్న ఖనిజాలు, సహజ వనరులు, అరుదైన లోహాల వినియోగం గత కొన్ని దశాబ్దాలలో విపరీతంగా పెరిగింది. ఈ వనరులు సాంకేతిక పరికరాలు, ఎనర్జీ ఉత్పత్తి, ఇతర పారిశ్రామిక అవసరాలకు కీలకంగా మారాయి. భూగర్భ వనరుల తగ్గుదల, మరియు పెరుగుతున్న డిమాండ్ కారణంగా, ప్రపంచ దేశాలు సముద్ర గర్భంలోని ఖనిజాలపై దృష్టి సారిస్తున్నాయి. ఈ మార్పు పర్యావరణ, ఆర్థిక, మరియు సామాజిక అంశాలపై విస్తృత ప్రభావాలను కలిగి ఉంది. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందడంతో, స్మార్ట్ఫోన్లు, ల్యాప్టాప్లు, విద్యుత్ వాహనాలు వంటి పరికరాల తయారీలో అరుదైన లోహాల వినియోగం పెరిగింది. కోబాల్ట్, లిథియం, నికెల్ వంటి లోహాలు బ్యాటరీల తయారీలో ముఖ్యమైనవి. దీనితో, ఈ లోహాల కోసం డిమాండ్ విపరీతంగా పెరిగింది, కానీ భూగర్భంలో ఉన్న నిల్వలు తగ్గిపోతున్నాయి. దీనివల్ల, దేశాలు కొత్త వనరుల కోసం అన్వేషణ ప్రారంభించాయి.

సముద్ర గర్భంలో పాలీమెటాలిక్ నోడ్యూళ్లు, కోబాల్ట్-రిచ్ క్రస్టు, సల్ఫైడ్ నిక్షేపాలు వంటి ఖనిజాలు ఉన్నాయి. ఈ వనరులు కోబాల్ట్, నికెల్, కాపర్, మాంగనీస్ వంటి లోహాలతో సమృద్ధిగా ఉంటాయి. నార్వే వంటి దేశాలు సముద్ర గర్భంలో ఖనిజాల వెలికితీతకు అనుమతిస్తూ నిర్ణయాలు తీసుకుంటున్నాయి. 2024 జనవరిలో, నార్వే ప్రభుత్వం సముద్ర గర్భంలో ఖనిజాల వెలికితీతకు అనుమతిస్తూ బిల్లును ఆమోదించింది. ఇది సముద్ర జీవులకు ముప్పు కలిగించవచ్చని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారతదేశం కూడా సముద్ర గర్భ ఖనిజాల అన్వేషణలో చురుకుగా పాల్గొంటోంది. ఇంటర్నేషనల్ సీబెడ్ అథారిటీ (ఐ ఎస్ ఏ ) నుండి అన్వేషణ లైసెన్సులను పొందేందుకు భారత ప్రభుత్వం దరఖాస్తు చేసింది. హిందూ మహాసముద్రంలో ఉన్న ఖనిజాలను అన్వేషించడం లక్ష్యంగా పెట్టుకుంది. 2021లో, భారత ప్రభుత్వం 'డీప్ ఓషన్ మిషన్' కు ఆమోదం తెలిపింది, దీని ద్వారా సముద్ర గర్భంలో ఖనిజాల అన్వేషణ, శక్తి ఉత్పత్తి, మరియు జీవవైవిధ్య పరిరక్షణకు చర్యలు తీసుకుంటోంది. సముద్ర గర్భంలోని ఖనిజాలు, సహజ వనరుల అన్వేషణలో అమెరికా, చైనా, రష్యా వంటి దేశాలు ప్రముఖంగా పాల్గొంటున్నాయి. ఈ దేశాలు తమ ఆర్థిక , సాంకేతిక అభివృద్ధిని వేగవంతం చేయడానికి సముద్ర వనరులను వినియోగిస్తున్నాయి. అమెరికా సముద్ర గర్భ ఖనిజాల అన్వేషణలో సాంకేతిక మరియు శాస్త్రీయ పరిశోధనలకు పెద్దపీట వేస్తోంది. సముద్ర గర్భంలోని పాలీమెటాలిక్ నోడ్యూళ్లు, కోబాల్ట్-సమృద్ధ క్రస్టు, సల్ఫైడ్ నిక్షేపాలపై పరిశోధనలు చేస్తోంది. అమెరికా సంస్థలు మరియు విశ్వవిద్యాలయాలు ఈ రంగంలో పరిశోధనలు కొనసాగిస్తున్నాయి. చైనా సముద్ర గర్భ ఖనిజాల అన్వేషణలో ప్రపంచంలోనే ముందంజలో ఉంది. సముద్ర గర్భంలో ఉన్న పాలీమెటాలిక్ నోడ్యూళ్లు, కోబాల్ట్-సమృద్ధ క్రస్టు వంటి వనరులను అన్వేషించేందుకు చైనా ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. చైనా యొక్క 'జియాంగ్యాంగ్ హాంగ్ 01' వంటి పరిశోధనా నౌకలు సముద్ర గర్భంలో ఖనిజాల అన్వేషణలో నిమగ్నమై ఉన్నాయి.

సాంకేతికంగా ఈ సముద్రవనరుల ప్రయోజనాలను గమనిస్తే కోబాల్ట్, నికెల్, కాపర్, మాంగనీస్ వంటి లోహాలను సాంకేతిక పరికరాల తయారీలో కీలకంగా ఉపయోగించబడుతున్నాయి. కోబాల్ట్ , లిథియం వంటి లోహాలు బ్యాటరీల తయారీలో ఉపయోగించబడుతున్నాయి, ఇవి స్మార్ట్ఫోన్లు, టాబ్లెట్లు వంటి పరికరాల పనితీరును మెరుగుపరుస్తున్నాయి. కాపర్, గోల్డ్ వంటి లోహాలు సర్క్యూట్ బోర్డులు, కనెక్టర్లు, ఇతర భాగాల తయారీలో ఉపయోగించబడుతున్నాయి, ఇవి కంప్యూటింగ్ పరికరాల నాణ్యతను పెంచుతున్నాయి. రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ వంటి పదార్థాలు హై-డెఫినిషన్ డిస్ప్లేలు, ఆడియో పరికరాల తయారీలో కీలకంగా ఉపయోగించబడుతున్నాయి.

సముద్ర గర్భ ఖనిజాల వెలికితీత పర్యావరణంపై తీవ్రమైన ప్రభావాలను చూపిస్తుంది. సముద్ర గర్భంలో నివసించే జీవజాతులు, జీవస్థానాలు నశించిపోవడం, మరియు సముద్రపు ఆహార గొలుసు దెబ్బతినడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి. సముద్ర గర్భంలో ఖనిజాల అన్వేషణ పర్యావరణానికి హానికరం కావచ్చని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు.

ఇక ఆర్థిక,సామాజిక ప్రభావాలను గమనిస్తే, సముద్ర గర్భ ఖనిజాల అన్వేషణ ద్వారా దేశాలు ఆర్థిక లాభాలను పొందగలవు. కానీ, ఈ ప్రక్రియ స్థానిక సముద్ర జీవులకు, మత్స్యకారులకు, మరియు సముద్రంపై ఆధారపడే సముదాయాలకు నష్టం కలిగించవచ్చు. అంతర్జాతీయ సముద్ర ప్రాధికార సంస్థ (ఐ ఎస్ ఏ ) ఈ విషయంలో నియంత్రణలను విధిస్తోంది, కానీ పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక అభివృద్ధి మధ్య సమతుల్యత సాధించడం సవాలుగా ఉంది.

ఈ నేపథ్యంలో ఈ భూమి మీద మనుషులు జీవించే పరిస్థితులు ఉండాలంటే ఈ సముద్ర వనరుల దోపిడీకి ఒక ముగింపు రావాలి. సముద్ర గర్భ ఖనిజ అన్వేషణను పరిమితం చేసే కొత్త అంతర్జాతీయ చట్టాలు రూపొందించాలి. యునైటెడ్ నేషన్స్ మరియు అంతర్జాతీయ సముద్ర ప్రాధికార సంస్థ (ఐ ఎస్ ఏ ) మరింత కఠిన నియంత్రణలను అమలు చేయాలి. కొత్త ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వడానికి కఠినమైన పర్యావరణ ప్రమాణాలు అమలు చేయాలి. సముద్ర గర్భంలో అన్వేషణకు ముందుగా దీని వల్ల కలిగే ప్రభావాలపై సమగ్ర అధ్యయనం చేయాలి. పునరుపయోగ (రీసైక్లింగ్ ) మరియు పునర్నిర్మాణం (రీఫర్బిషింగ్ ) ద్వారా కొత్త ఖనిజాల అవసరాన్ని తగ్గించాలి. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సమర్థవంతంగా రీసైకిల్ చేయడం ద్వారా అరుదైన లోహాల వినియోగాన్ని తగ్గించవచ్చు. ఖనిజాలపై ఆధారపడని కొత్త రసాయన పదార్థాలను మరియు మిశ్రమాలను అభివృద్ధి చేయాలి. అధునాతన సాంకేతికత ద్వారా మౌలిక వనరుల వినియోగాన్ని తగ్గించాలి.

అలాగే వీటికి ప్రత్యామ్నాయాలు కూడా అన్వేషించాలి. సముద్రం కాకుండా భూమిలోని అరుదైన లోహాల నిల్వలను మరింత సమర్థంగా అన్వేషించాలి. ఇప్పటికే ఉన్న గనులను మెరుగుపరిచి, అధిక ఉత్పాదకత పెంచేలా పరిశోధనలు చేయాలి. అరుదైన లోహాలకు ప్రత్యామ్నాయంగా కొత్త పదార్థాలను రూపొందించాలి. నానో టెక్నాలజీ, పాలిమర్లు, బయో-మెటీరియల్స్ వంటివి తక్కువ ఖర్చుతో, పర్యావరణానికి హానికరంగా లేని విధంగా అభివృద్ధి చేయాలి. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సమర్థంగా రీసైకిల్ చేయడం ద్వారా అరుదైన లోహాల తిరిగి ఉపయోగాన్ని పెంచాలి. పాత ఎలక్ట్రానిక్ పరికరాల నుండి అరుదైన లోహాలను ప్రొఫెషనల్ విధానంలో విభజించి, తిరిగి వినియోగించాలి. గాలి మరియు సౌరశక్తి ఆధారిత నూతన బ్యాటరీ టెక్నాలజీలను అభివృద్ధి చేయడం ద్వారా అరుదైన లోహాల వినియోగాన్ని తగ్గించవచ్చు. ఈ పరిష్కారం భవిష్యత్తులో సముద్ర గర్భ గనుల అన్వేషణను నిరోధించగలదు. వృథాగా పోయే సహజ వనరులను ఉపయోగించి కొత్త పదార్థాలను రూపొందించాలి. సముద్ర గర్భ ఖనిజాల అవసరాన్ని తగ్గించేందుకు పరిశోధనలను ప్రోత్సహించాలి.

సముద్ర గర్భ ఖనిజ వనరుల వినియోగాన్ని నిలిపివేయడం అత్యవసరం. దీని కోసం పర్యావరణ పరిరక్షణ చట్టాలను మరింత కఠినతరం చేయాలి, పునరుపయోగ పద్ధతులను ప్రోత్సహించాలి, అలాగే కొత్త సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేయాలి. మనం భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవనశైలిని అందించాలంటే సముద్ర గర్భ ఖనిజ వనరుల వినియోగాన్ని తగ్గించడం తప్పనిసరి.

# న్యాయవ్యవస్థకు కళంకం

■ పరువు, ప్రతిష్టలను మంట గలిపిన జస్టిస్ యశ్వంత్ వర్మ! ■ అవినీతికి మరో కేర్ ఆఫ్ అడ్రస్ గా న్యాయ వ్యవస్థ మారితే పరిస్థితి ఏంటి? ■ కేవలం బదిలీలతోనే సమస్యకు దక్కుతుందా పరిష్కారం
■ నిర్దిష్ట చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ కు దక్కేనా న్యాయం
■ అతి పెద్ద సమస్యగా, ఓ ఊడలమర్రిలా పరిణమించక ముందే చర్యలకు ఉపక్రమించాలి సుప్రీం



- బుగ్గన మధుసూదనరెడ్డి
9000369660

ఇటీవల ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో భారీగా నగదు దొరికిన ఘటన యావత్ దేశ వ్యాప్తంగా చాలా తీవ్ర స్థాయిలో కలకలం లేపింది అనే మాట సత్య దూరం కాదు. దీంతో నీతి,న్యాయానికి పెట్టింది పేరైనా న్యాయ వ్యవస్థకే తీవ్ర కళంకం తీసుకువచ్చేలా వ్యవహరించి అవినీతికి కేర్ ఆఫ్ అడ్రస్గా నిలిచిన జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారశైలి, తీరుతెన్నులను చూసి అశేష దేశ ప్రజలు ఒక్కసారిగా ముక్కు మీద వేలు వేసుకునేలా చేసింది. ఒక విధంగా చట్టానికి వ్యతిరేకంగా ఎవరైనా వ్యవహరిస్తే వారి భరతం పట్టి వారికి తగిన శిక్ష పడేలా చేయాల్సిన సాక్షాత్ జస్టిస్ వంటివారే ఇలాంటి అవినీతికి పాల్పడితే ఇక సామాన్య ప్రజలకు న్యాయం ఏ విధంగా లభిస్తుంది అనే విషయం ఇప్పుడు దేశ వ్యాప్తంగా ఒక చర్చనీయాంశంగా మారిపోయింది అనే మాట అక్షర సత్యం. ఇక ఈ అవినీతి ఘటన యొక్క పూర్వపరాలను మనం ఒక్కసారి విశ్లేషణ గావించాల్సి వస్తే జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో లేని సమయంలో వారి ఇంట్లో మంటలు చెలరేగడంతో వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెంది తక్షణమే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడం,వారు వచ్చి మంటలు అర్పుతున్నప్పుడు ఒక గదిలో లెక్కల్లో చూపని భారీ నగదును పోలీసు,అగ్నిమాపక అధికారులు వారి ఇంట్లో కనుగొనడంతో అయన అవినీతి గుట్టు,బాగోతం ఒక్కసారిగా రట్టు అయ్యింది,సభ్య సమాజానికి అయన అవినీతి సామ్రాజ్యం బహిర్గతం అయ్యింది.

దీంతో ఈ విషయాన్ని కాస్త వారు సీనియర్ అధికారులకు తెలియ జేయడం,తత్ఫలితంగా ఈ అవినీతి వ్యవహారం సుప్రీం కోర్టు దాక చేరడం రెప్ప పాటుతో జరిగిపోయింది. అదేమాదిరి ఈ అవినీతి బాగోతం అంశాన్ని చర్చించడానికి భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా అత్యవసరంగా కోలీజియం సమావేశాన్ని ఏర్పాటు చేయడం,ఇక ఈ సమావేశంలో జస్టిస్ యశ్వంత్ వర్మను తిరిగి అలహాబాద్కు బదిలీ చేయాలని ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకుపోవడం జరిగిపోయింది. అంతేకాదు ఐదుగురు న్యాయమూర్తుల కోలీజియంలోని సభ్యులు ఈ నేరానికి అంతర్గత విచారణ అవసరం అని అభిప్రాయపడిన నేపథ్యంలో,ఇక కొంతమంది న్యాయమూర్తులు అయితే ఈ అవినీతి వ్యవహారాన్ని కేవలం బదిలీతో వదిలేస్తే ఈ దేశ ప్రజలకు న్యాయ వ్యవస్థపై వున్న నమ్మకం కాస్త పోతుందని వారు అభిప్రాయపడటం ఎంతైనా ఆలోచించాల్సిన విషయం. ఇంకాచెప్పుకుంటూ పోతే ఈ అవినీతి వ్యవహారంలో సుప్రీం కోర్టు సైతం ఒక అడుగు ముందుకు వేసి అంతర్గత విచారణను సైతం చేపట్టడం ఎంతైనా హర్షణీయమైన విషయం. అందులో భాగంగా ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ నుంచి కూడా సుప్రీంకోర్టు ఓ నివేదికను కోరింది. అందులో భాగంగా జరిగిన న్యాయమూర్తుల ఫుల్ కోర్టు సమావేశంలో జస్టిస్ యశ్వంత్ వర్మపై శిక్షాత్మక బదిలీ సరిపోదని,ఖచ్చితంగా న్యాయమూర్తిపై కొంత నిర్దిష్ట చర్య తీసుకోవాలని మెజారిటీ న్యాయమూర్తులు తమ అభిప్రాయంవ్యక్తం చేయడం ఎంతైనా సమంజసమైన,అర్థవంతమైన,న్యాయబద్ధమైన, చట్టానికి వన్నె తెచ్చే నిర్ణయమే అనడంలో ఎలాంటి సందేహానికి తావులేదు.

ఏదిఏమైన సుప్రీంకోర్టు కొలీజియం జస్టిస్ యశ్వంత్ వర్మని అలహాబాద్ కు బదిలీ చేయాలని సిఫారసు చేసిన నేపథ్యంలో,ఈ సిఫారసుపై అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడం,అందులో భాగంగా అలహాబాద్ హైకోర్టు చెత్త బుట్ట కాదు,అతణ్ణి ఇక్కడకు పంపించడానికి వీల్లేదు,అవినీతి పరుల ను మేం అంగీకరించం, అవసరమైతే కోర్టు పనిని మానివేస్తాం అని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనిల్ తివారీ తమ అభిప్రాయాన్ని ఖరాఖండిగా వ్యక్తం చేసిన నేపథ్యంలో జస్టిస్ యశ్వంత్ వర్మ చేసిన అవినీతి ఎంత తీవ్రస్థాయిలో వుందో మనం ఇట్టే ఊహించవచ్చు. ఏమైనా యావత్ దేశ ప్రజలకు ఏదైన చట్టపరమైన సమస్య తలెత్తినప్పుడు,వారికి అన్యాయం జరిగినప్పుడు,వారు ఎవరి చేతిలో నైనా దగా పడినప్పుడు, మోసపోయినప్పుడు వారి పక్షాన ఉండి వకల్తా పుచ్చుకొని వారికి తక్షణమే న్యాయం చేసేలా తమ వంతు ప్రయత్నాన్ని చాలా సిన్సియర్ గా చేయాల్సిన న్యాయమూర్తులే యశ్వంత్ వర్మ తరహాలో అవినీతికి పాల్పడితే ఏ ఒక్కరూ కూడా ఇలాంటి బరి తెగించిన అవినీతిని క్షమించరు గాక క్షమించరు,పైగా ఇలాంటి అవినీతిని చాలా తీవ్రమైన విషయంగా ఈ సమాజంలోని ప్రతి ఒక్కరూ భావించడం తథ్యం. అన్నింటికి మించి న్యాయ వ్యవస్థలోనే గాకుండా, ఈ సమాజంలో భాసిల్లుతున్న అన్ని రంగాలలో అవినీతి అనేది ఒక అతి పెద్ద సమస్యగా,ఓ ఊడలమర్రిలా పరిణమించిన నేపథ్యంలో ఈ విషయంపై గౌరవనీయులు అయిన న్యాయస్థానం వారు తమ దృష్టిని చాలా తీవ్ర స్థాయిలో కేంద్రికరించే సమయం ఆసన్నమైంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. అవినీతిని కుక్కటివేళ్ళతో సహా పేకలించాలి!న్యాయం అనేది ఈ ప్రజాస్వామ్యంలో మరో పది కాలాలపాటు అత్యంత

# అధ్వాన్న స్థితిలో ప్రభుత్వ విశ్వ విద్యాలయాలు

డా. ముచ్చుకోట . సురేష్ బాబు, 9989988912

తల్లికి తిండి పెట్టలేదు కానీ పిన్నమ్మకు బంగారు గాజులు కొని పెడుతున్నారంటే వెనకటికి ఒకడు, ఇక్కడ ఉన్న ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు దిక్కు లేదు ఉత్తరాంధ్రకు జార్జియా యూనివర్సిటీ తెస్తున్నాడు మన లోకేష్ బాబు. స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీ లో చదివిన విద్యాశాఖ మంత్రి ప్రవచనాలు బోధించే బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు విద్యార్థులకు నైతికత మానవ సంబంధాలు మెరుగుపడడానికి సలహాదారులుగా నియమించి విద్యార్థులకు శాస్త్రీయ స్పృహ, శాస్త్రీయ తెంపరితనం ఇంకిత జ్ఞానం లేకుండా పాతరేసిన సంగతి మరచిపోయారు. ఆరింటికి ఓసారి ఏడింటికి ఓసారి పావు తక్కువ పదింటికి ఓసారి, పడుకుంటే ఓసారి మేలుకుంటే ఓసారి, ఏమి తోచక కూర్చుంటే ఓసారి వచ్చున్దాయి ఫీలింగ్స్ అంటూ వరదలా వచ్చే అస్లీల సంస్కృతి బెట్టింగ్ భూతాన్ని ఎలా అరికడతారో అర్థం కావడం లేదు. కొడంగల్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అభ్యసించిన తెలంగాణ ముఖ్యమంత్రి విద్య కమిషన్ ఏర్పాటు చేసి విద్యారంగంలో నిష్ణాతులైన వారిని నియమించి స్కిల్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు చేసి, చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయానికి 550 కోట్లు కేటాయించి ముందున్నారు. బెట్టింగ్ భూతాన్ని పీచమణచడానికి ఇప్పటికే అగ్రతారలపై కేసులు బనాయించారు, పేట్రేగిపోతున్న హింస, అనైతికత అశ్లీలతకు డ్రగ్ మాదకద్రవ్యాల సంస్కృతికి కఠిన చర్యలు తెలంగాణ ప్రభుత్వం చేపడుతుంది, ఆంధ్రాలో కూటమి ప్రభుత్వం రే మామ ఏక్ పెగ్ లా అంటూ దబిడి దిబిడే పాటల్లో నటించిన వారికి బెట్టింగ్ యాప్స్ ప్రచారం చేసిన వారికి పద్మ అవార్డులు ఇచ్చి సత్కరిస్తున్నారు. ఊడిపోయే జుట్టు ఎంత ఒత్తిన ఏముందిలే అంటాడు సినారె, అయ్యవార్లు లేక, రీసర్చ్ గ్రాంటులు, బ్లాక్ గ్రాంట్స్ లేక శ్మశాన ప్రశాంతత నెలకొన్న విశ్వవిద్యాలయాలలో ఏడాదికి రెండు సార్లు అడ్మిషన్లని యూజీసీ ప్రకటించింది. గత పది సంవత్సరాలుగా దేశంలోని విశ్వవిద్యాలయాలలో చలనం లేకుండా పోయింది. విశ్వవిద్యాలయాల పరిస్థితి సమీక్షించుకుంటే అశాంతి, అలజడులు, సుదీర్ఘ పోరాటాలకు ప్రధాన కారణం బోధన సిబ్బంది నియామకాలే అని గ్రహించగలం. బోధన, పరిశోధన, క్రమశిక్షణ, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడాలంటే అధ్యాపకులను నియమించాల్సిందే. విశ్వవిద్యాలయాలకు అద్భుతాలు సృష్టించే శక్తి ఉంది, విద్యారంగంలో అత్యంత కీలకం తరగతి బోధనేనని ఉపకులపతులు గ్రహించాలి. విద్యార్థులపై తరగతి బోధన విధానం తీవ్ర ప్రభావం చూపుతుంది, అధ్యాపకులు సైతం విద్యార్థులను ప్రభావితం చేసే విధంగా బోధన విధానాలు, సామర్థ్యాలు ఉన్నతీకరించుకోవాలి. విశ్వవిద్యాలయం పరీక్షల్లో అనేక మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉంది, అలాగే వివిధ వర్సిటీల్లో అమలులో ఉన్న పరీక్షల విధానం సమగ్ర అధ్యయనం చేసి విద్యార్థులకు లాభం చేకూర్చే పద్ధతిని అవలంబించుకోవాలి. విద్యా విధానంలో నాణ్యత తగ్గిపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి, ప్రధానంగా పాలన, ఆర్థిక వనరుల కేటాయింపు, పరిశోధన ప్రగతి, ఏపీఐ స్కోర్, పర్ఫామెన్స్ బేస్డ్ అకడమిక్ స్కోర్ వంటి కీలకాంశాలు విద్యా రంగంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు నేడు స్మశాన ప్రశాంతత నెలకొని ఉంది. ఉన్నత విద్యాధికారులు ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తూ వీటిలో సీట్లు భర్తీ అయిన తర్వాత మొక్కుబడిగా అడ్మిషన్లు చేపడుతున్నారు. ప్రైవేటు విద్యాసంస్థలలో సీట్ల భర్తీ జూన్ నెలలో ముగుస్తుంది, ఇక్కడ సెప్టెంబర్ అయినా అడ్మిషన్ ప్రక్రియ మొదలవదు. పరిస్థితి ఇలాగే ఉంటే 2030 నాటికి దేశంలో 80 శాతం ప్రైవేటు విశ్వవిద్యాలయాలు ఏర్పడతాయి. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ఇంజనీరింగ్ కళాశాల కనీసం ముప్పై శాతం సీట్లు భర్తీ కాక మూసివేశారు. డిప్లొమా విద్య ఇంకా దారుణంగా కేవలం 35 శాతం అడ్మిషన్లు అయింది అంటే పరిస్థితి ఎంత అధ్వానంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. విశ్వవిద్యాలయాలకు మరింత స్వేచ్ఛను అందించినప్పుడే ఉన్నత విద్య, పరిశోధన రంగంలో నాణ్యత మెరుగుపడుతుంది అలాగే దేశీయ విశ్వవిద్యాలయాలలో విద్య పరిశోధన రంగంలో అంతర్జాతీయ విద్యా సంస్థల పోటీ పడాలంటే రీసెర్చ్ గ్రాంట్లు, మైనర్, మేజర్ ప్రాజెక్టులు రూపకల్పన చేయాలి. ఇప్పుడు విశ్వవిద్యాలయాల్లో సెంటర్ ఆఫ్ పొటెన్షియల్ ఎక్సెలెన్స్ ఉన్న విభాగాలు ఒక్కటీ లేదు. దేశంలో ఉన్నత విద్య రంగానికి కేటాయిస్తున్న నిధులు ఇతర అన్ని రంగాల కంటే అత్యల్పంగా ఉంది. దేశ స్థూల జాతీయ ఉత్పత్తిలో ఉన్నత విద్యారంగానికి కేటాయించే నిధులు పెంచడంతోపాటు వివిధ మార్పులకు అవకాశం కల్పించాలి . విశ్వవిద్యాలయాలు గుర్తింపులు ఇవ్వడాన్ని రద్దు చేసి, పరీక్షా విధానంలో సమూల మార్పులు తీసుకు వచ్చినప్పుడు విద్యా రంగంలో నాణ్యతతో కూడిన ప్రమాణాలు మెరుగుపడతాయి. విద్యారంగానికి దశాబ్దం క్రితం వరకు ఎంతో ప్రాధాన్యం ఉండేది, విశ్వవిద్యాలయాలు సమాజ ఉన్నతికి దోహదపడే విధంగా ఉండాలి. పాఠ్య ప్రణాళిక రూపకల్పన, సిలబస్ నిర్ణయించడంలో, అమలులోకి తీసుకు రావడం అధ్యాపకుడి పాత్ర ప్రధానంగా ఉండి, జ్ఞానాన్ని, నైపుణ్యాన్ని, విలువలు పెంచేదిగా విద్య ప్రణాళిక ఉండాలి. ఇప్పుడు పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది అధ్యాపకులు లేకుండా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. వీటిలో నాణ్యత ప్రమాణాలు పరిశీలించడానికి ప్రైవేటు కన్సల్టెన్సీలు ఉన్నాయి. లోపం ఎక్కడుంది గ్రహించకుండా విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారు. విద్యార్థిని కేంద్రీకృతం చేసుకొనే పద్ధతి ఈనాడు అవసరము, ఓపన్బేస్ ఎడ్యుకేషన్ విధానాన్ని విస్తృతపరిస్తే విద్యార్థి విజ్ఞాన స్థాయి మెరుగుపడుతుంది. సాంకేతిక విశ్వవిద్యాలయాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది, అలాగే కోర్ ఇంజనీరింగ్ బ్రాంచీలను బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కొత్తగా ప్రవేశ పెడుతున్న ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, మెషిన్ లార్న్ఇంగ్, క్లౌడ్ కంప్యూటింగ్, సెక్యూరిటీ అంశాలు అధ్యాపకులు బోధించడానికి అకడమిక్ స్టాఫ్ కాలేజీలు లేవు, అధ్యాపకులకు వీటిపై నైపుణ్యత పెంపొందించుకొని బోధిస్తే ఉత్తమ ఫలితాలు రాబట్టవచ్చు. పరిశోధన ప్రాజెక్టులు కొన్ని మధ్యలో ఆగిపోయే పరిస్థితి ఏర్పడుతున్నాయి, వాటికి కారణం నిధులు నిలిపివేయడం లేదా తగ్గించడం జరుగుతుంది. ప్రభుత్వం అశాస్త్రీయమైన విధానాలు, జీవం లేని విద్య ప్రమాణాలు తో నైపుణ్యం లేని సమాజాన్ని తయారు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మెరుగైన జీతాలు లేక ప్రభుత్వ ఉపాధ్యాయులు, జీతాలే లేక ప్రైవేటు ఉపాధ్యాయులు కాలం వెలిబుచ్చుతున్నారు. ఈ సంక్షోభం ఇక్కడితో ఆగదు, అజ్ఞాన సమాజం లో వికృత రూపాలు తో సామాజిక సంక్షోభం రాబోతున్నది. ఇప్పుడైనా ప్రభుత్వ సలహాదారులు, విద్యా రంగంలో నిష్ణాతులు, మేధావులు, ఉపాధ్యాయులు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులకు మంచి జీతాలు ఇచ్చి పర్యవేక్షణ ఏర్పాటు చేసి విలువలు తో కూడిన విద్య ప్రమాణాలు ను తీసుకొని రావాలి. విద్యార్థులలో అభ్యాసన సామర్థ్యాలు లేవు అధ్యాపకులకు బోధనా సామర్థ్యాలు అంతకంటే లేవు.

# కొత్త డిఫెండర్ ఆక్టా వచ్చేసింది

ఎముంబై : భారతదేశంలోని అన్స్టాపబుల్ 4%ఇ%4 డిఫెండర్ ఫ్యామిలీలో అత్యంత కఠినమైన, అత్యంత సామర్థ్యం గల మరియు అత్యంత విలాసవంతమైన %ాఖఎ% అయిన న్యూ డిఫెండర్ %ాజూూా%ని డిఫెండర్ విడుదల చేసింది. ఈ అధిక-పనితీరు గల అడ్వెంచర్ ఐకాన్ అసమానమైన విశ్వాసం మరియు మెరుగుదలతో ఏ భూభాగాన్ని అయినా జయించటానికి రూపొందించబడింది. జెఎల్ఆర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ రాజన్ అంబ మాట్లాడుతూ: "డిఫెండర్ భారతదేశంలో మాకు గేమ్-ఛేంజర్గా నిలిచింది, మా బెస్ట్ సెల్లింగ్ మోడల్గా మాత్రమే కాకుండా దాని వర్గంలో అత్యధికంగా అమ్ముడైన మోడల్గా కూడా ఉద్భవించింది, దాని ప్రారంభమైనప్పటి నుండి డిమాండ్లో అద్భుతమైన పెరుగుదల ఉంది. ఈ ఐకానిక్ వాహనం మార్కెట్లో తిరుగులేని బ్రాండ్ ఈక్విటీని నిర్మించింది, దాని సాటిలేని సామర్థ్యం, లగ్జరీ మరియు సాహసానికి విలువనిచ్చే క్లయింట్లతో లోతుగా పతిధ్వనిస్తుంది. నేడు, డిఫెండర్ %ాజూూా% ప్రారంభంతో, మేము డిఫెండర్ కుటుంబంలో అత్యంత కఠినమైన మరియు అత్యంత మన్నికైన మోడల్ను పరిచయం చేస్తున్నాము, ఇది లగ్జరీ మరియు అధిక-పనితీరు సామర్థ్యాన్ని మరొక స్థాయికి తీసుకువెళుతుంది. కొత్త డిఫెండర్తో ఒక్టా, మేము అత్యంత సవాలుతో కూడిన భూభాగాలను జయించగల సామర్థ్యం ఉన్న వాహనాన్ని మాత్రమే కాకుండా ప్రీమియం డ్రైవింగ్ అనుభవాన్ని కూడా అందిస్తున్నాము." అని అన్నారు.



సూర్య
హైదరాబాద్
శుక్రవారం
28 మార్చి 2024



# లాభాల్లో ముగిసిన సూచీలు

**సెన్సెక్స్ 317, నిఫ్టీ 105 పాయింట్లు చొప్పున లాభం**



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. నిన్నటి భారీ నష్టాల నుంచి కోలుకున్నాయి. ఆటో దిగుమతులపై 25 శాతం టారిఫ్లు విధిస్తామని ట్రంప్ పేర్కొనడంతో ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు.. బ్యాంకింగ్ స్టాక్స్లో కొనుగోళ్ల మద్దతుతో రాణిం చాయి. ఆటో, ఫార్మా, టెలికమ్యూ నికేషన్ షేర్లు మినహా మిగిలిన అన్ని రంగాల షేర్లు రాణించాయి. నిఫ్టీ స్మాల్, మిడ్క్యాప్ సూచీల్లోనూ కొనుగోళ్ల మద్దతు కనిపించింది. ట్రంప్ టారిఫ్ ఎఫెక్ట్ నేపథ్యంలో జాగ్వార్ ల్యాండ్ రోవర్ మాతృ సంస్థ అయిన టాటా మోటార్స్ షేర్లు 6 శాతం మేర కుంగాయి. జాగ్వార్ ల్యాండ్ రోవర్కు అమెరికా కీలకమైన మార్కెట్ కావడం ఇందుకు కారణం. సెన్సెక్స్ ఉదయం 77,087.39 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 77,288.50) నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 77,082.51 - 77,747.46 పాయింట్ల మధ్య కదలాడిన సూచీ.. చివరికి 317.93 పాయింట్ల లాభంతో 77,606.43 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 105.10 పాయింట్లు లాభపడి 23,591.95 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.79 గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో బజాజ్ ఫిన్సర్వ్, ఇండస్ ఇండ్ బ్యాంక్, ఎన్టీపీసీ, ఎల్అండ్టీ, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు లాభపడ్డాయి. టాటా మోటార్స్, సన్ఫార్మా, కోటక్ మహీంద్రా బ్యాంక్, భారతీ ఎయిర్టెల్, హెచ్సీఎల్ టెక్నాలజీస్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 73.61 డాలర్లు వద్ద కొనసాగుతుండగా.. బంగారం ధరకు మళ్లీ పెరిగి ఔన్సు 3087 డాలర్లు వద్ద ట్రేడవుతోంది.

## కొత్త వాహన బీమాను ప్రారంభించిన ఫోన్ పే




ఫోన్ పే ద్విచక్ర వాహనాలు మరియు నాలుగు చక్రాల వాహనాల కోసం తన "కొత్త వాహన" బీమా ఆఫర్ను ప్రారంభించినట్లు ప్రకటించింది. సాంప్రదాయ డీలర్షిప్ బీమా ప్లాన్లతో పోలిస్తే అన్ని కొత్త వాహన కొనుగోలుదారులకు ఖర్చుతో కూడుకున్న ఆన్లైన్ ప్రత్యామ్నాయాలను అందించడం ఈ ప్రయోగం లక్ష్యం. ఈ ప్రారంభంతో, వినియోగదారులు ఇప్పుడు బహుళ బీమా సంస్థల పాలసీలను పోల్చవచ్చు -ఫోన్ పే యాప్లో ఆన్లైన్లో కొనుగోలు చేయ వచ్చు. ఫోన్ పే ఇన్సూరెన్స్ బ్రోకింగ్ సర్వీసెస్ సిఈఓ విశాల్ గుప్తా మాట్లా డుతూ, "అందరికీ బీమాను అందుబాటులోకి తీసుకురావడానికి మరియు సరసమైనదిగా చేయడానికి మా నిబద్ధతలో, అన్ని కాబోయే ద్విచక్ర వాహన మరియు నాలుగు చక్రాల వాహన యజమానుల కోసం మా తాజా "కొత్త వాహనం" బీమా ఆఫర్ను ప్రారంభించడం పట్ల మేము సంతోషిస్తున్నాము. ఈ కవరేజ్ వినియోగదారులకు పాలసీ ఎంపికలు మరియు ధరలను సజావుగా డిజిటల్ అనుభవం ద్వారా సరిపోల్చడం ద్వారా సమాచారంతో కూడిన నిర్ణ యాలు తీసుకోవడంలో సులభతరం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఫోన్ పేలో, బీమా-కొనుగోలును సులభతరం చేయడం మరియు ప్రక్రియను విని యోగదారులకు పారదర్శకంగా మరియు ఇబ్బంది లేకుండా చేయడం మా లక్ష్యం. ఈ ప్రారంభంతో, వినియోగదారులు తమ కొత్త వాహనాల కోసం బీమాను కొనుగోలు చేసే విధానాన్ని మార్చాలని మేము ఆశిస్తున్నాము." అన్నారు.

## ఇన్ఫినిక్స్ నోట్ 50 ఎక్స్ 5 జి లాంచ్



ఇన్ఫినిక్స్ అనేది కొత్త తరం స్మార్ట్ఫోన్ బ్రాండ్. ఈరోజు నోట్ 50 ఎక్స్ 5 జి ం స్మార్ట్ఫోన్ యొక్క పనితీరు, డిజైన్ మరియు వినియోగదారుల అనుభవాన్ని ని డిజిటల్ జీవన శైలి తో అందిస్తుంది. 10,499 రూపాయల ( ఆఫర్స్ తో పాటు) ప్రత్యేక లాంచ్ తో ప్రారంభమయ్యింది. నోట్ 50 ఎక్స్ 5 జి ం ఫ్లిప్కార్ట్ లో 3 ఏప్రెల్ 2025 లో మొదలవుతుంది. ఈ బ్రీజ్ గ్రీన్( వేగన్ లెధర్), టైటానియం గ్రే %ఢ% మెరుగైన పర్పుల్( మెటాలిక్ ఫినీష్) తో మూడు రంగులలో అందుబాటులో ఉంటుంది. ఈ పరికరం ప్రేక్షకుల అవసరాలకు తగ్గట్టు తయారు చేయబడింది. అవి టెక్నికల్ వినియోగదారుల నుంచి రోజువారీ వినియోగదారులకు ఉపయోగపడుతుంది. ఇన్ఫినిక్స్ వద్ద, సంబంధిత, అధునాతనమైన మరియు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ఉత్పత్తులను రూపొందించడానికి నిరంతరం సరిహద్దులను పెంచడం ద్వారా వేగంగా కదిలే తరంతో కొత్త ఆవిష్కరణలకు మేము కట్టుబడి ఉన్నాము. పనితీరు ఎల్లప్పుడూ మా ప్రయాణంలో ప్రధానాంశంగా ఉంటుంది మరియు 2025లో మేము దానిని మరింత ముందుకు తీసుకువెళుతున్నామురోజువారీ వినియోగంతో అత్యాధునిక సాంకేతికతను సజావుగా అనుసంధానించే పరికరాలను అందజేస్తాము. వినియోగదారు అంతర్దృష్టులతో రూపొందించబడిన, మేము ధైర్యమైన సి ఎం ఎఫ్ విధానాన్ని స్వీకరించాము, వ్యక్తిగతతను ప్రతిబింబించే స్టైలిష్ స్మార్ట్ఫోన్లను రూపొందించడానికి ప్రీమియం అల్లికలు, వినూత్న పదార్థాలు మరియు సమకాలీన రంగులను మిళితం చేసాము. అని ఇన్ఫినిక్స్ ఇండియా యొక్క సి ఈ ఓ అనీష్ కపూర్ అన్నారు.

# చిన్న పట్టణాలకు అమేజాన్ ఫ్రెష్ నాణ్యమైన కిరాణా సరుకులు

బెంగళూరు : అమేజాన్ ఇండియా అమేజాన్ ఫ్రెష్ యొక్క గణనీయమైన విస్తరణను ప్రకటించింది, దీని పూర్తి-బాస్కెట్ కిరాణా సరుకుల సేవలు ఇప్పుడు దేశవ్యాప్తంగా170 నగరాలు/పట్టణాలలో విస్తరించాయి. ఈ విస్తరణ హెచ్ 2'24 వెర్సస్ హెచ్ 2'23లో అమే జాన్ ఫ్రెష్ యొక్క ప్రభావితపరిచే 50% ఇయర్-ఓవర్-ఇయర్ వృద్ధి సమయంలోనే కలిగింది అమెజాన్.ఇన్ పై అత్యంత వృద్ధి చెందే శ్రేణులలో ఒకటిగా తన స్థానాన్ని బలపరిచింది. అమేజాన్ ఫ్రెష్ పండ్లు, కూరగాయలు, పాలు,బ్రెడ్, ఫ్రోజెన్ ఉత్పత్తులు, సౌందర్య వస్తువులు, బేబీ కేర్ అవసరాలు, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులు మరియు పెట్ సరఫరాలు సహా వెట్ మరియు డ్రై కిరాణా సరుకుల విస్తృత శ్రేణిని అందిస్తోంది. ఈ సేవలు గొప్ప ఆదాలు, విస్తృత శ్రేణి ఎంపిక, నిర్దిష్టమైన సమయాలలో ఇంటి వద్ద డెలివరీలు చేసే సౌకర్యంతో నిరంతరంగా షాపింగ్ అనుభవాన్ని కేటాయించే లక్ష్యాన్ని కలిగి ఉన్నాయి.

తాజాదనం మరియు నాణ్యతను నిర్ధారించడానికి, అమేజాన్ ఫ్రెష్ విక్రేతలు పండ్లు మరియు కూరగాయలను 11,000 రైతుల నుండి సేకరిస్తారు. అన్ని ఉత్పత్తులు కస్టమర్ వద్దకు చేరడానికి ముందు తీవ్రమైన '4-స్టెప్ నాణ్యతా తనిఖీ' ప్రక్రియకు గురవుతాయి. నాణ్యత కోసం ఈ నిబద్ధత అనేది అమేజాన్ ఫ్రెష్ కోసం పెరిగిన కస్టమర్ల ప్రాధాన్యతకు తోడ్పడింది, దాని ఆదాలు, విస్తృతమైన ఎంపిక మరియు నమ్మకమైన డెలివరీలతో ప్రోత్సహించబడింది.




శ్రీకాంత్ శ్రీ రామ్, అమేజాన్ ఫ్రెష్ ఇండియా డైరెక్టర్, మాట్లాడుతూ "170ం పట్టణాలు/నగరాలకు మా విస్తరణ అనేది భారతదేశపు టియర్- 2, టియర్-3 పట్టణాలు/నగరాలు మరియు అంతకు మించి చేరుకోవడాన్ని విస్తరించడానికి అనుమతినిచ్చింది, పోటీయుత ధరలకు కస్టమర్లు ఉన్నతమైన నాణ్యత గల కిరాణా సరుకులు పొందేలా , వారి ఇంటి వద్ద సౌకర్యవంతంగా అందచేయడానికి అవకాశం కల్పించింది. 24' వెర్సస్ 23' రెండవ సగంలో 50% వృద్ధితో, వినియోగదారులు ఆదాలు, విస్తృతమైన ఎంపిక, నమ్మకమైన నిర్దిష్టమైన సమయాల డెలివరీల కోసం అమేజాన్ ఫ్రెష్ ను ప్రశంసించడం మేము గమనించాము. భారతదేశంలో ఆన్ లైన్ కిరాణా షాపింగ్ ను మార్చడం మరియు ప్రతి కొనుగోలును మా కస్టమర్లకు నిరంతరంగా మరియు బహుమానపూర్వకమైన అనుభవంగా మార్చడమే మా లక్ష్యం. అని అన్నారు.

# బిఎస్ఈలో ప్రచయ్ క్యాపిటల్ పబ్లిక్ ఇష్యూ

హైదరాబాద్ : ఆర్బిఐ-నమోదిత నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ - ఇన్వెస్ట్మెంట్ అండ్ క్రెడిట్ కంపెనీ అయిన ప్రచయ్ క్యాపిటల్ లిమిటెడ్, కొత్త పెట్టుబడి అవకాశాలను తీసుకువస్తూ , దాని సెక్యూర్డ్, రేటెడ్, రిడీమబుల్ నాన్-కన్వర్టబుల్ డిబెంచర్లు ను బిఎస్ఈ లిమిటెడ్లో అధికారికంగా లిస్ట్ చేసింది. పెట్టుబడిదారుల విశ్వాసాన్ని చూపుతూ , కంపెనీ తమ పబ్లిక్ ఇష్యూను 106% సబ్స్క్రిప్షన్తో విజయవంతంగా ముగించింది. ఫిబ్రవరి 28, 2025న ప్రారంభమైన ఈ ఇష్యూ, రూ. 50 కోట్లు (గ్రీన్షూ ఆప్షన్ మినహా) సేకరించడం లక్ష్యంగా పెట్టుకుంది మరియు మార్చి 13, 2025న ముగిసింది.




క్రిసిల్ ద్వారా బిబిబి /స్టేబుల్-రేటింగ్ పొందిన ఈ ఎన్సిడి లు, నెలవారీ వడ్డీ చెల్లింపులతో సంవత్సరానికి ఆకర్షణీయమైన 13% రాబడిని అందిస్తాయి, సురక్షితమైన స్థిర-ఆదాయ మార్గాలను కోరుకునే పెట్టుబడిదారులకు ఒక ఆకర్షణీయమైన ఎంపికను అందిస్తాయి.

ప్రచయ్ క్యాపిటల్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ గిరీష్ మురళీధర్ లఖోటియా మాట్లాడుతూ "బిఎస్ఈ లిమిటెడ్లో మా సెక్యూర్డ్ నాన్-కన్వర్టిబుల్ డిబెంచర్లు ) విజయవంతంగా లిస్ట్ చేయటం, ప్రచయ్ క్యాపిటల్ లిమిటెడ్లోని మా అందరికీ చాలా సంతోషంగా ఉంది. ఈ ఎన్సిడి జారీ మా విస్తరణ వ్యూహంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. నిర్మాణాత్మక కార్పొరేట్ రుణాలు , ప్రైవేట్ రుణ పెట్టుబడులపై దృష్టి సారించటంతో, స్థిరమైన, పోటీతత్వ రాబడిని అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము.." అని అన్నారు.

# హైదరాబాద్లో క్రియేటర్లను అధికం చేస్తున్న స్నాప్ చాట్

హైదరాబాద్: స్నాప్ చాట్ తన మొట్టమొదటి స్నాప్చాట్ క్రియేటర్ కనెక్ట్ ను హైదరాబాద్లో ప్రారంభించడంతో దేశంలోని అభివృద్ధి చెందుతున్న క్రియేటర్ల సమూహం పట్ల తన నిబద్ధతను బలోపేతం చేస్తోంది. స్థానిక ప్రతిభను శక్తివంతం చేయడం, పరిశ్రమ సహకారాలను పెంపొందించడం, క్రియేటర్లు తమ కమ్యూనిటీలను పెంచుకోవడానికి, వారి డిజిటల్ స్టోరీలను డబ్బు సాధించేవిగా చేయడానికి, వాటి సంఖ్యను అధికం చేయడానికి అవకాశాలను మెరుగుపరచడాన్ని ఈ ఆన్-గ్రౌండ్ ఈవెంట్ లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ కార్యక్రమంలో భాగంగా, స్నాప్చాట్ హైదరాబాద్లోని ప్రముఖ సృష్టికర్త ఏజెన్సీలు, తమడ మీడియా, చాయ్ బిస్కెట్ - మ్యుటినీ, ఎన్ఆర్ జివై ం, సిల్లీ మాంక్స్, వాక్డ్ అవుట్ మీడియాతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ప్రాంతీయ కంటెంట్ క్రియేటర్లకు మద్దతు ఇవ్వడానికి, తదుపరి తరం ప్రతిభకు తోడ్పడేందుకు మరిన్ని భాగస్వామ్యాలను ఏర్పాటు చేస్తోంది. స్నాప్ క్రియేటర్లకు అవగాహన కల్పించడం, మార్గదర్శకత్వం అందించడంపై తన దృష్టిని బలోపేతం చేసింది. స్నాప్ స్కూల్ వంటి కార్యక్రమాలను చాటిచెప్పింది. ఇది ఉద్భవిస్తున్న ప్రతిభావంతులు వారు తమ స్టోరీ చెప్పే నైపుణ్యాలను మెరుగుపరచడంలో, ప్లాట్ఫామ్లో వృద్ధి చెందడానికి, స్నాప్చాట్ సాధనాలను ఉపయోగించుకోవడంలో సహాయపడుతుంది. సావీ ఆన్ స్నాప్ వంటి కంటెంట్ ఎనేబుల్మెంట్ ప్రోగ్రామ్ల ద్వారా, భాగస్వాములు తమ స్నాప్ చాట్ కమ్యూనిటీలకు ఉత్తమ పాప్ సంస్కృతిని తీసుకురావడంలో సహాయ పడటానికి స్నాప్ చాట్ అనుకూలీకరించిన కన్సల్టింగ్ మద్దతు, వనరులను అందిస్తుంది. మానిటైజేషన్ అవకాశాలను మరింత బలోపేతం చేస్తూ, స్నాప్చాట్ ప్రపంచ క్రియేటర్-కేంద్రీకృత ఆదాయ వాటా, రివార్డ్ ప్రోగ్రా మ్లను కూడా అమలు చేస్తోంది. క్రియేటర్లు తమ ప్రేక్షకులను నిమగ్నం చేస్తూ సుస్థిర కెరీర్లను నిర్మించు కోగలరని నిర్ధారిస్తుంది.




"భారతదేశంలో అత్యంత ఉత్తేజకరమైన క్రియేటర్లకు హైదరాబాద్ నిలయం. మా మొట్టమొదటి స్నాప్చాట్ క్రియే టర్ కనెక్ట్ ఐపీని ఇక్కడ ప్రారంభించడం మాకు చాలా ఆనందంగా ఉంది. క్రియేటర్లుగా, వినియోగదారులుగా జెడ్ తరం కేంద్రంగా మారడంతో భారతదేశం ఒక నమూనా మార్పునకు లోనవుతోంది. దృశ్యమాన కథ చెప్పడం అయినా, ట్రెండ్లను ఆకర్షించే శక్తి అయినా, స్నేహితులు, కుటుంబ సభ్యుల ఇన్నర్ సర్కిల్ ప్రాము ఖ్యత అయినా లేదా నిజంగా ప్రామాణికంగా ఉండవలసిన అవసరం అయినా, స్నాప్చాట్ ఈ మార్పునకు కేంద్రంగా ఉంది. పాప్ సంస్కృతిలో ఈ మార్పుకు నాయకత్వం వహించే క్రియేటర్లను మేం నిమగ్నం చేసే మార్గాలలో క్రియే టర్ కనెక్ట్ ఒకటి. భారతదేశం అంతటా వారిని కలవడానికి మేం ఉత్సాహంగా ఉన్నాం " అని స్నాప్ ఇన్ కార్పొ రేషన్ కంటెంట్, ఏఆర్ భాగస్వామ్యాల డైరెక్టర్, సాకేత్ ఝా సౌరభ్ అన్నారు.

# సవాలుగా నకిలీ మరియు అక్రమ రవాణా చట్ట అమలు

న్యూఢిల్లీ : ఢిల్లీ పోలీస్ అకాడమీ అదనపు కమిషనర్ ఆఫ్ పోలీస్ మరియు జాయింట్ డైరెక్టర్ ఆసిఫ్ మొహమ్మద్ అలీ మాట్లాడుతూ, "నకిలీ అక్రమ రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు చట్ట అమలు సంస్థలకు గణనీయమైన సవాళ్లను పరిణమిస్తున్నాయి. పోలీసు అధికారులుగా, మార్కెట్లో విస్తృతంగా అందుబాటులో ఉన్న నకిలీ మరియు అక్రమ రవాణా వస్తువుల ప్రాబల్యాన్ని మనం గుర్తించాలి. ఈ చట్టవిరుద్ధమైన పద్ధతులు పౌరుల సామాజిక, మానసిక మరియు మొత్తం శ్రేయస్సుపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి."

ఎఫ్ఐసిసిఐ కాస్కాడ్ సామర్థ్య నిర్మాణ కార్యక్రమం పోలీ సు అధికారులకు నకిలీ మరియు అక్రమ రవాణాను నిరోధించడానికి అధికారం ఇస్తుంది మరియు సమాజంలో చట్ట అమలు సంస్థల పాత్ర యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ, శ్రీ అలీ ఇలా ఉద్ఘాటించారు, "పోలీసు అధికారులుగా, బాధితుల బాధలను నిజంగా అర్థం చేసుకోవడానికి వారి బూట్లలోకి అడుగుపెట్టడం ద్వారా మనం వారితో సానుభూతి చెందాలి. ప్రతి గుర్తించదగిన నేరాన్ని గుర్తించడం, నైతిక మరియు చట్టపరమైన బాధ్యతలను నిలబెట్టడం మరియు నేరస్థులపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం మన విధి."ప్రజా భద్రతను నిర్ధారించడంలో చట్ట అమలు సంస్థల కీలక పాత్రను హైలైట్ చేస్తూ, "ఇటువంటి నేరాలు సమాజాన్ని గణనీయంగా ప్రభావితం చేయకుండా, ప్రజా సంక్షేమాన్ని కాపాడుతూ, శాంతిభద్రతలను కాపాడుతూ నిరోధించడానికి మనం శ్రద్ధగా పనిచేయాలి" అని అలీ అన్నారు.




ఢిల్లీ పోలీస్ అకాడమీ అసిస్టెంట్ డైరెక్టర్ యోగేష్ మల్హోత్రా మాట్లాడుతూ, "నకిలీ, అక్రమ రవాణా మరియు ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాల వంటి ముప్పుల నుండి రక్షణకు నైపుణ్యం కలిగిన మరియు సాధికారత కలిగిన పోలీసు దళం మొదటి మార్గం. శిక్షణా వర్క్షాప్లు వారి సామర్థ్యాలను బలోపేతం చేయడంలో, చట్ట నియమాలను సమర్థించడంలో మరియు సమాజ శ్రేయస్సును కాపాడడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి." అన్నారు.

# పంజాబ్ కింగ్స్కు 'అధికారిక భాగస్వామి'గా ఎకోలింక్

దేశం మిరిమిట్లుగొలిపే క్రికెట్ సీజన్ కోసం సిద్ధం కాగా, లైటింగ్లో ప్రపంచ అగ్రగామి %ాఅన్త్ర-అఅటఎ%, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 కోసం పంజాబ్ కింగ్స్తో ఎకోలింక్ తన భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ భాగస్వామ్యం పనితీరు, ఆవిష్కరణ, వినియోగదారులు మరియు అభిమానులకు అసాధారణ అనుభవాలను అందించడం పట్ల భాగస్వామ్య నిబద్ధతతో నడిచే రెండు సంస్థలను ఒకచోట చేర్చింది ఈ భాగస్వామ్యం రానున్న రోజుల్లో అభిమానుల కోసం వినూత్నంగా విడుదల చేయనున్న ఎకోలింక్ ఉత్పత్తుల శ్రేణితో సంపూర్ణంగా సరిపోతుంది. పంజాబ్ కింగ్స్ క్రికెట్ మైదానంలో శ్రేష్ఠత కోసం ప్రయత్నిస్తున్నట్లే, ఎకోలింక్ తన విస్తృత శ్రేణి విశ్వసనీయ, సమర్థవంతమైన ఉత్పత్తుల ద్వారా లక్షలాది మంది భారతీయ కుటుంబాల జీవితాల్లోకి ప్రవేశించాలని నిశ్చయించుకుంది. ఈ సినర్జీ భాగస్వామ్యాన్ని సహజంగా సరిపోయేలా చేస్తుంది. ఐపిఎల్ 2025 సీజన్ వ్యాప్తంగా, ఎకోలింక్ పంజాబ్ కింగ్స్ ప్రమోషనల్ క్యాంపెయిన్లు, డిజిటల్ యాక్టివేషన్లు, వ్యూహాత్మక బ్రాండ్ ప్లేస్మెంట్లతో పాటు ఆటగాళ్ల హెల్మెట్లు, క్యాప్ల వెనుక ప్రదర్శించబడం ద్వారా చక్కని విజిబిలిటీని పొందనుంది.గ్రేటర్ ఇండియాలోని ప్రభుత్వ మార్కెటింగ్, వ్యూహం, ప్రభుత్వ వ్యవహారాలు మరియు కార్పొరేట్ సామాజిక బాధ్యత- సిగ్నిఫై హెడ్ నిఖిల్ గుప్తా మాట్లాడుతూ, "భారతదేశంలో క్రికెట్ ఒక క్రీడ కన్నా ఎక్కువబీ ఇది ఒక ఏకీకరణ శక్తి. పంజాబ్ కింగ్స్తో భాగస్వామ్యం కావడం, లక్షలాది మంది అభిమానులతో అనుసంధానం కావడం మాకు చాలా ఆనందంగా ఉంది. ఈ సహకారం ఎకోలింక్కి భారత మార్కెట్లో మా ఉనికిని బలోపేతం చేసుకునేందుకు ఒక శక్తివంతమైన వేదికను అందిస్తుంది. జట్టుకు మద్దతు ఇచ్చేందుకు, మైదానంలో మరియు వెలుపల అభిమానులకు మరపురాని అనుభవాలను సృష్టించేందుకు మేము ఎదురుచూస్తున్నాము. ఈ భాగస్వామ్యం ద్వారా, మేము నివాసాలను, క్రికెట్ ప్రపంచాన్ని సుసంపన్నం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. శ్రేష్ఠతకు మా భాగస్వామ్య నిబద్ధతను ప్రదర్శిస్తాము" అని వివరించారు.




పంజాబ్ కింగ్స్ సీఈఓ సతీష్ మీనన్ మాట్లాడుతూ, "ఐపీఎల్ 2025 కోసం మా అధికారిక భాగస్వామిగా ఎకోలింక్ను స్వాగతిస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము. ఈ భాగస్వామ్యం మైదానంలో, వెలుపల మా ఉమ్మడి శ్రేష్ఠతను, ఆవిష్కరణల అన్వేషణను ప్రతిబింబిస్తుంది. ఈ సహకారం పంజాబ్ కింగ్స్ కుటుంబానికి అపారమైన విలువను జోడిస్తుందని, అదే సమయంలో మా అభిమాన అభిమానులకు అనుభవాన్ని మెరుగుపరుస్తుందని మేము విశ్వసిస్తున్నాము" అని తెలిపారు.

# ఈజీ ఇన్ లెవిస్ లూజ్ ఫిట్




లెవిస్ బ్రాండ్ తన తాజా ప్రచారం, 'ఈజీ ఇన్ లెవిస్'తో శైలి సంస్కృతి సరిహ ద్దుల ను ముందుకు తెస్తూనే ఉంది. గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్, మ్యూజిక్ ఐకాన్ మరియు ఫ్యాషన్ ట్రైల్బ్లేజర్, దిల్జిత్ దోసాం జ్, ఈ ప్రచారం రిలాక్స్ -లూజ్ ఫిట్లను ముందంజలోకి తెస్తుంది, విశ్వాసం మరియు సౌలభ్యంతో అప్రయత్న శైలిని పునర్నిర్వచిస్తుంది. డెనిమ్ ట్రెండ్లు అభివృద్ధి చెందుతున్నాయి మరియు రిలాక్స్ - లూజ్ సిల్హౌట్లు ప్రధాన వేదికను తీసుకుంటున్నాయి. "ఈజీ ఇన్ లేవీస్ ప్రచారం కొత్త రిలాక్స్ మరియు లూజ్ ఫిట్లను పరిచయం చేస్తుంది, ఇవి కంఫర్ట్ మరియు స్వీయ-వ్యక్తీకరణను తాజాగా అందిస్తాయి. టైంలెస్ స్ట్రెయిట్-లెగ్ ఫిట్, 555 రిలాక్స్ స్ట్రెయిట్ శ్రమ లేకుండా, రోజువారీ దుస్తులు ధరించడానికి సరైన స్థలంతో వస్తుంది. '90 ప్రేరేపిత అనుభూతితో, 568 లూస్ స్ట్రెయిట్ స్ట్రెయిట్ తో రిలాక్స్ గా ఉంటుంది, ఇది సులభమైన కూల్ వైబ్లను అందిస్తుంది. బంచ్లో అత్యంత బోల్డ్ అయిన 578 బ్యాగీ, అన్పోలోజెటిక్ 90ల స్ట్రీట్వేర్ సౌందర్యాన్ని పునరుజ్జీవింపజేసే పేర్చబడిన చీలమండలతో కూడిన భారీ, స్లోచీ ఫిట్ను కలిగి ఉంటుంది. ""ఈజీ ఇన్ లెవిస్'తో, సౌకర్యాన్ని స్టైల్తో కలిపే రిలాక్స్ మరియు లూజ్ సిల్హౌట్ల కోసం పెరుగుతున్న డిమాండ్ను మేము ఉపయోగించుకుంటున్నాము," అని దక్షిణాసి యా, మిడిల్ ఈస్ట్ మరియు ఆఫ్రికా మేనేజింగ్ డైరెక్టర్ మరియు ఎస్విపి అమీషా జైన్ అన్నారు

## ప్లాటినంతో ప్రత్యేక పండుగగా ఉగాది



హైదరాబాద్ 'ఉగాది'కి తెలుగు లోగిళ్లలో ఎంతో ప్రత్యేకత ఉంది. వసంత ఋతువును ఆహ్వానిస్తూ.. కొత్త ఆరంభాలకు సంకేతంగా ఈ పండగను జరుపుకుంటారు. కుటుంబ సభ్యులు సంప్రదాయాన్ని పాటిస్తూ ఆనందాన్ని పంచుకుంటూ, కొత్త అధ్యాయాన్ని స్వాగతించేందుకు కలుసుకునే ఈ ప్రత్యేక సందర్భాన్ని, అరుదైన, విలువైన 'ప్లాటినం'తో మరింత విశిష్టంగా మార్చుకోవచ్చు. శాశ్వతమైన కాంతిని కలిగి ఉన్న ఈ ప్లాటినం ఉగాది నాడు కొత్త అవకాశాలు, ఆకాంక్షలకు వేదికగా నిలవనుంది. మీ కోసం ఏదైనా ప్రత్యేకమైన దానిని పొందాలనుకున్నా, మీ ప్రియమైన వారికి అర్థవంతమైన బహుమతిని అందించాలనుకున్నా, ప్లాటినం ఆభరణాలు వైపు చూడవచ్చు. మెన్ ఆఫ్ ప్లాటినం, ప్లాటినం ఎవారా, ప్లాటినం లవ్ బ్యాండ్స్ కలవు. ఇవి పురుషులు, స్త్రీలు, యువత కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఆభరణాలు. ఏది ఎంచుకున్నా ప్లాటినం మృదువైన మహత్యం ఉగాది వేడుకలకు మరింత అందాన్ని తెస్తుంది. 95 శాతం స్వచ్ఛత కలిగిన ప్లాటినం అత్యంత విలువైన లోహాలలో ఒకటిగా పేరు పొందింది. నక్షత్రాలలో పుట్టిన ఈ అరుదైన లోహం దినసరి వాడకంలోనూ తన ప్రకాశాన్ని, రూపాన్ని కోల్పోదు. మెన్ ఆఫ్ ప్లాటినంలోని ఆకర్షణీయమైన గొలుసులు, ప్లాటినం ఎవారాలోని ఉంగరాలు, చెవి గొలుసులు, కంకణాలు, ప్లాటినం లవ్ బ్యాండ్స్ లోని శాశ్వతమైన ప్రేమ ప్రతీకలు మనస్సుకు ఎంతో హాయిని ఇస్తాయి. ప్రతీ ఆభరణం ఒక కళాఖండంగా ఉంటుంది. ఈ ఉగాది నాడు అందమైన ప్లాటినం ఆభరణాలు ధరించండి. ఇవి దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ ఆభరణాల దుకాణాలలో లభ్యమవుతున్నాయి.

## ఇండియాలో వివో వై39 5జీ లాంచ్




వివో ఇన్నోవేటివ్ గ్లోబల్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ వివో వై39 ను ఈ రోజు లాంచ్ చేసింది. ఇది దాని వై సిరీస్ లైనప్కు అద్భుతమైన కొత్త అదనంగా ఉంది. స్టైలిష్ మరియు రిఫైన్డ్ గ్లేజ్డ్ సిరామిక్ లాంటి కెమెరా మాడ్యూల్ మరియు డైనమిక్ లైటింగ్ ఎఫెక్ట్స్ తో ప్రీమియం డిజైన్ ను కలిగి ఉన్న ఈ స్మార్ట్ ఫోన్ దాని దృఢమైన నిర్మాణానికి సొగసును జోడిస్తుంది. వివో వై39 స్మార్ట్ ఫోన్ బ్లూవోల్ట్ టెక్నాలజీతో నడిచే 6,500 ఎంఏహెచ్ బ్యాటరీ 13తో సాటిలేని అనుభవాన్ని అందిస్తుంది. ఇది ఐదేళ్ల బ్యాటరీ ఆరోగ్యాన్ని నిర్ధారిస్తుంది. ఈ స్మార్ట్ ఫోన్ లో మిలిటరీ గ్రేడ్ సర్టిఫైడ్ 14 మన్నిక షీల్డ్ గ్లాస్ ప్రొటెక్షన్, రాక్ సాలిడ్ బాడీ, ఎస్జీఎస్ సర్టిఫికేషన్ ఉన్నాయి. స్మార్ట్ ఫీచర్ల కోసం పెరుగుతున్న వినియోగదారుల అవసరాన్ని అర్థం చేసుకుంటూ వై39 ఏఐ స్క్రీన్ ట్రాన్స్లేషన్, లైవ్ టెక్స్, ఏఐ ఆడియో అల్గారిథమ్ సర్కిల్ టు సెర్చ్ మరియు ఏఐ సూపర్ లింక్ వంటి సాధనాలతో లోడ్ చేయబడింది, ఇది ఏఐ ఫీచర్లతో వచ్చిన మొదటి వై సిరీస్ పరికరం.లోటస్ పర్పుల్, ఓషన్ బ్లూ అనే రెండు అద్భుతమైన రంగుల్లో లభించే వివో వై39 5జీ స్మార్ట్ ఫోన్ 8 జీబీ128జీబీ ధర రూ.16,999 (అన్ని పన్నులతో కలిపి), 8జీబీ256జీబీ వేరియంట్ ధర రూ.18,999 (అన్ని పన్నులతో కలిపి) కాగా, సొగసైన డిజైన్, అంతరాయం లేని అనుభవం, అసాధారణ కెమెరా సామర్థ్యాలను కోరుకునే వారికి వివో వై39 5జీ తుది ఎంపిక. క్లాస్-లీడింగ్ బ్యాటరీ మరియు మన్నిక అన్నీ ఒకే స్మార్ట్ ఫోన్ లో ఉన్నాయి.

## బెంచ్ మార్క్ అధిగమించిన ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లు

ముంబై, : పిఎల్ వెల్త్ మేనేజ్మెంట్, పిఎల్ క్యాపిటల్ వెల్త్ మేనేజ్మెంట్ విభాగం మ్యూచువల్ ఫండ్ పనితీరు విశ్లేషణలో తాజా అధ్యయనాన్ని వెల్లడించింది. సెక్టోరల్/థీమాటిక్ ఫండ్లను మినహాయించి, ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ల అసెట్స్ అండర్ మేనేజ్మెంట్ జనవరి, 2025లో ₹24,85,843.60 కోట్ల నుండి ఫిబ్రవరి, 2025లో 6.97% తగ్గి ₹23,12,570.67 కోట్లకు చేరిందని పేర్కొంది. 294 ఓపెన్-ఎండ్ ఈక్విటీ డైవర్సిఫైడ్ ఫండ్లను విశ్లేషించిన ఈ అధ్యయనంలో, 54.08% ఫండ్లు ఫిబ్రవరి 28, 2025లో వాటి బెంచ్మార్క్లను అధిగమించాయి. ఈ పీరియడ్లో మొత్తం 159 ఫండ్లు మెరుగైన పనితీరును నమోదు చేశాయి. స్మాల్ క్యాప్ ఫండ్లు అత్యుత్తమ పనితీరు కనబరిచాయి, 79.31% స్కీములు తమ బెంచ్మార్క్ను అధిగమించాయి. వీటి తరువాత, ఫోకస్డ్ ఫండ్స్ 67.86% మరియు లార్జ్ %ఢ% మిడ్ క్యాప్ ఫండ్స్ 65.63% ఉత్తమ పనితీరుతో నిలిచాయి. లార్జ్

# హరిచంద్ ఠాకుర్‌కు ప్రధాని మోడీ నివాళి



న్యూఢిల్లీ: శ హరిచంద్ ఠాకుర్ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు నివాళులు అర్పించారు. సమాజంలో దగాపడ్డ వర్గాల అభ్యున్నతితోపాటు సమానత్వం, కరుణ, న్యాయం.. వంటి విలువలను పెంపొందింపచేయడానికి శ్రీ ఠాకుర్ కృషి చేశారంటూ మోదీ ప్రశంసించారు. ఈ ఏడాది మతువా ధర్మ మహా మేళాకు మోదీ శుభాకాంక్షలు తెలిపారు.
ఎక్స్‌లో మోదీ ఒక సందేశాన్ని పొందుపరుస్తూ, ఆ సందేశంలో: హరిచంద్ ఠాకుర్కు నివాళులు. సేవ చేయడం, ఆధ్యాత్మికత.. వీటి ప్రాముఖ్యాన్ని ఆయన ఉద్బోధించి, అసంఖ్యాక ప్రజల హృదయాల్లో చిరంజీవిగా ఉన్నారు. సమాజంలో మోసానికి గురైన వర్గాల అభ్యున్నతికీ, సమానత్వం, కరుణ, న్యాయం.. ఈ విలువలను పెంపొందింపచేయడానికీ ఆయన తన జీవనాన్ని అంకితం చేశారు. పశ్చిమ బెంగాల్లో ఠాకుర్నగర్ను, బంగ్లాదేశ్లో ఓరకాండీని నేను సందర్శించి, ఆయనకు శ్రద్ధాంజలి ఘటించాను. ఆ సందర్భాలను నేను ఎన్నటికీ మరచిపోను.
మతువా సముదాయ వైభవోపేత సంస్కృతిని కళ్లెదుట నిలిపే మతువా ధర్మ మహా మేళా 2025 కు నా శుభాకాంక్షలు. మతువా సముదాయం సంక్షేమానికి మా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది. మరి మేం రాబోయే కాలంలో కూడా వారి శ్రేయం కోసం అలుపెరుగక పని చేస్తూనే ఉంటాం. అని పేర్కొన్నారు.

# జస్టిస్ యశ్వంత్ వివాదంపై ఏం చేద్దాం..?

### బార్ అసోసియేషన్ హెడ్స్‌తో సిజెఐ భేటీ



న్యూఢిల్లీ: ఒకవైపు ఢిల్లీ హైకోర్టులో బాధ్యతలు ఏమీ అప్పగించడం లేదు.. మరొకవైపు అలహాబాద్ హైకోర్టేమో వద్దంటోంది. ఇది జస్టిస్ యశ్వంత్ వర్మ ప్రస్తుత పరిస్థితి. ఢిల్లీలోని తన ఇంట్లో జరిగిన అగ్ని ప్రమాదంలో భారీ ఎత్తున నోట్ల కట్టలు బయటపడ్డాయన ఆరోపణల నేపథ్యంలో జస్టిస్ యశ్వంత్ వర్మ చిక్కుల్లో పడ్డారు. దీనిపై సమగ్ర దర్యాప్తు చేయడానికి పూనుకున్న సుప్రీంకోర్టు.. ముగ్గురు ప్రధాన న్యాయమూర్తులతో కూడిన కమిటీని ఇప్పటికే నియమించింది. అయితే యశ్వంత్ వర్మ సచ్ఛీలురుగా బయటకొచ్చేవరకూ అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయొద్దంటూ అక్కడ బార్ అసోసియేషన్ తో పలు రాష్ట్రాల బార్ అసోయేషన్స్ కూడా కోరాయి. గుజరాత్ హైకోర్టు బార్ అసోసియేషన్, కేరళ హైకోర్టు బార్ అసోసియేషన్, కర్ణాటక హైకోర్టు బార్ అసోసియేషన్, లక్నో బార్ అసోసియేషన్స్ డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో దీనిపై సీజేఐ ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ క్రమంలోనే పలు బార్ అసోసియేషన్ హెడ్స్ తో సీజేఐ సంజీవ్ ఖన్నా ఢిల్లీలో సమావేశమయ్యారు. ప్రస్తుతానికి జస్టిస్ యశ్వంత్ బదిలీని నిలుపుదల చేయాలని సదరు బార్ అసోసియేషన్స్ కోరిన తరుణంలో వారితో సీజేఐ భేటీ అయ్యారు. ఆయా రాష్ట్రాల బార్ అసోసియేషన్ అధ్యక్షులతో సీజేఐ సమావేశమై వారితో చర్చించారు. వారి డిమాండ్ ను పరిగణలోకి తీసుకుంటామని సీజేఐ సంజీవ్ ఖన్నా హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది.

# అన్నాడీఎంకే-బీజేపీ పొత్తు

### స్వాగతించిన పన్నీర్ సెల్వం..

### తమిళనాడు ఎన్నికల ముందు బీజేపీ, అన్నాడీఎంకే కీలక భేటీ



చెన్నై: వచ్చే ఏడాది తమిళ నాడు అసెంబ్లీ ఎన్నికలు జరుగబోతున్నాయి. ఈ నేప థ్యంలో మంగళవారం అన్నా డీఎంకే చీఫ్ ఎడప్పాడి పళని స్వామి, కేంద్ర హోం మంత్రి తో భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇరువురు నేతలు కూడా గంటల తరబడి చర్చించారు. దీనిని బట్టి చూస్తే వచ్చే ఎన్నికల్లో మళ్లీ బీజేపీ-అన్నాడీఎంకేల పొత్తు తెర పైకి వస్తుందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అధికార డీఎంకేని ఓడించేందుకు ఎవరితో ఐనా కలిసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు బీజేపీ తమిళనాడు చీఫ్ అన్నామలై చెప్పడం, దీనికి తోడు పళని స్వామి కూడా ఇదే విషయాన్ని వెల్లడించడం చూస్తే పొత్తు దాదాపుగా ఉంటుందనే తెలుస్తోంది. ఇదిలా ఉంటే, అన్నాడీఎంకేలో ఆధిపత్య పోరుతో పార్టీ నుంచి బహిష్కరణకు గురైన మాజీ సీఎం, పన్నీర్ సెల్వం కూడా ఈ పొత్తును స్వాగతిస్తున్నట్లు చెప్పారు. తాను బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేలో భాగమని, బీజేపీ అన్నాడీఎంకేల మధ్య చర్చల్ని స్వాగతిస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో అన్నాడీఎంకెకు నాయకత్వంపై మాట్లాడుతూ.. కాలం నిర్ణయిస్తుందని అన్నారు. ఇదిలా ఉంటే, పొత్తు నేపథ్యంలో అన్నాడీఎంకె బీజేపీ కేంద్ర అధిష్టానం ముందు కీలక ప్రతిపాదన పెట్టినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో బీజేపీ తమిళనాడు చీఫ్ అన్నామలై పాత్ర తగ్గించాలని పళనిస్వామి అమిత్ షాకు చెప్పినట్లు త్నెస్తోంది. పొత్తు విషయంలో టీటీవీ దినకరన్, వీకే శశికళ, పన్నీర్ సెల్వం తను ఎలాంటి ఆందోళన లేదని పళని స్వామి చెప్పినట్లు వెల్లడించారు.

# పర్యటకుల జలాంతర్గామి మునక

### ఘటనలో ఆరుగురు మృతి

### మరో తొమ్మిది మంది తీవ్ర గాయాలు



న్యూఢిల్లీ : ఈజిప్టు తీర నగరమైన హుర్ఘడలో ఎర్ర సముద్రంలో పర్యటకుల జలాంతర్గామి మునిగిపోయింది. ప్రమాద సమయంలో సబ్మెరైన్లో దాదాపు 40 మంది ఉండగా వీరిలో ఆరుగురు మృతి చెందినట్లు తెలిసింది. మరో తొమ్మిది మందికి గాయాలు కాగా వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. నౌకాశ్రయానికి సమీపంలోనే ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది.
హుర్ఘడ నగరం పర్యటకానికి ఎంతో ప్రసిద్ధి. ఇక్కడి బీచ్లు, పగడపు దిబ్బలు పర్యటకులను ఎంతగానో ఆకర్షిస్తుంటాయి. దీంతో పర్యటక జలాంతర్గాములు ఇక్కడ సేవలందిస్తుంటాయి. ఇందులో సింద్బాద్ అనే టూరిస్ట్ సబ్మెరైన్ కూడా ఒకటి. సముద్రంలో 25 మీటర్ల లోతు వరకు పర్యటకులను అనుమతిస్తుంటారు. తాజా ప్రమాదంపై సదరు సంస్థ స్పందిస్తూ.. ప్రపంచ వ్యాప్తంగా ఇటువంటి జలాంతర్గాములు 14 మాత్రమే ఉన్నాయని, వాటిలో రెండు సర్వీసులు తమవేనని పేర్కొంది.
హుర్ఘడలో కొంతకాలంగా పర్యటక పడవల ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి. గత నవంబర్లోనూ ఓ టూరిస్టు బోటు మునిగిపోయిన ఘటనలో ఓ బ్రిటిష్ జంట సహా 16 మంది ప్రాణాలు కోల్పోయారు. 35 మంది ప్రాణాలతో బయటపడ్డారు. గడిచిన ఐదేళ్లలో ఇటువంటివి 16 సంఘటనలు చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది.

# మా సహనాన్ని పరీక్షించొద్దు..

### కామ్రాను అరెస్టు చేయండి - పోలీసులకు మహారాష్ట్ర మంత్రి శంభురాజ్ దేశాయ్ హెచ్చరిక



ముంబై : మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్నాథ్ శిందే పై స్టాండప్ కమెడియన్ కునాల్ కామ్రా ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో కామ్రాను వెంటనే అరెస్టు చేయాలని, శివసేన శ్రేణుల సహనాన్ని పరీక్షించొద్దని పోలీసులను ఉద్దేశించి పార్టీ నేత, మంత్రి శంభురాజ్ దేశాయ్ వ్యాఖ్యానించారు.
"శిందే మమ్మల్ని సంయమనం పాటించమని కోరారు. అందుకే మౌనంగా ఉన్నాం. కామ్రా ఎక్కడ దాక్కున్నా ఎలా బయటకు తీసుకురావాలో శివసేన కార్యకర్తలుగా మాకు తెలుసు. కానీ.. మంత్రులుగా మాకు కొన్ని పరిమితులు ఉన్నాయి. పోలీసులకు ఒక విషయం చెప్పాలనుకుంటున్నాం. మా సహనాన్ని పరీక్షించొద్దు. ఎక్కడ ఉన్నా అతడిని పట్టుకోండి. 'ప్రసాదం' పెట్టండి" అని మీడియా ముందు మంత్రి దేశాయ్ మాట్లాడారు.
ఇటీవల ముంబయిలో కునాల్ కామ్రా హాస్య వినోద కార్యక్రమం నిర్వహించారు. ఇందులో శిందేను "గద్దార్" (ద్రోహి)గా పేర్కొంటూ ఓ పేరడీ పాటను ఆలపించడం ఈ వివాదానికి కారణమైంది. ఉప ముఖ్యమంత్రిపై అవమానకర వ్యాఖ్యలు చేశారన్న కారణం చూపుతూ పోలీసులు ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆ వ్యాఖ్యలకు నిరసనగా కార్యక్రమ వేదికపై శివసేన కార్యకర్తలు దాడి చేశారు. ఈ పరిణామాలపై శిందే ఇప్పటికే స్పందించారు. "ఇలాంటి పనులు చేయడానికి ఆయన (కునాల్) ఎవరి నుంచో సుపారీ తీసుకున్నారు. ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛ ముఖ్యం. కానీ వేరే వారి తరఫున ఇతరుల గురించి తప్పుగా మాట్లాడటం సరికాదు. నా గురించి మర్చిపోండి.. ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి, హోం మంత్రి గురించి ఏం మాట్లాడారో చూడండి. అలాగే నేను విధ్వంసాన్ని సమర్థించను" అని శిందే అన్నారు.

# బంగ్లాదేశ్‌కు ప్రధాని మోడీ లేఖ

### మోడీని కలవడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్న బంగ్లాదేశ్ - స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా లేఖ

### . 1971 బంగ్లాదేశ్ విముక్తి యుద్ధాన్ని ప్రస్తావించిన మోడీ



న్యూఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోడీని కలవడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్న బంగ్లాదేశ్ ప్రధాన సలహాదారు మహ్మద్ యూనస్ కు ఒక లేఖ అందింది. ఈ లేఖను బంగ్లాదేశ్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి మోడీ రాశారు. బంగ్లాదేశ్ మార్చి 26న స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంది. ఈ సందర్భంగా 1971లో భారతదేశం సైనిక సహాయంతో బంగ్లాదేశ్ తూర్పు పాకిస్థాన్ నుంచి విడిపోయి స్వతంత్ర దేశంగా అవతరించిన చారిత్రాత్మక క్షణాన్ని గుర్తు చేశారు. ఈ లేఖలో ప్రధాని మోడీ చరిత్రను ప్రస్తావిస్తూ.. 1971 బంగ్లాదేశ్ విముక్తి యుద్ధ స్ఫూర్తిని బలమైన భారతదేశం-బంగ్లాదేశ్ సంబంధాలకు పునాదిగా అభివర్ణించారు. బంగ్లాదేశ్ స్థాపనలో భారతదేశం పాత్రను గుర్తు చేశారు. బంగా బంధు షేక్ ముజిబురాహ్మాన్ వారసత్వాన్ని తుడిచిపెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో మోడీ తన లేఖలో బంగ్లాదేశ్ విముక్తి యుద్ధాన్ని ప్రస్తావించారు. బంగ్లాదేశ్లోని భారత హైకమిషన్ పంచుకున్న సందేశంలో ప్రధాని మోడీ బంగ్లాదేశ్ ప్రజలను పలకరిస్తూ.. "ఈ రోజు మన ఉమ్మడి చరిత్ర, త్యాగాలకు నిదర్శనం. ఇవి మన ద్వైపాక్షిక భాగస్వామ్యానికి పునాది వేశాయి" అని రాశారు. మరోవైపు.. యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడంలో ఇబ్బంది పడుతుండగా, మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా రాజకీయ పునరాగమనం గురించి చర్చలు ఊపందుకుంటున్నాయి. షేక్ హసీనా అధికారం నుంచి వైదొలిగిన తర్వాత.. బంగ్లాదేశ్ కొత్త ప్రభుత్వం భారతదేశం పట్ల ఘర్షణాత్మక వైఖరిని అవలంబించడం గమనార్హం. కానీ చాలా విషయాల్లో భారతదేశంపై ఆధారపడిన బంగ్లాదేశ్ ఇప్పుడు మళ్లీ కాళ్ల బేరానికి వస్తోంది.

# 2,000 వీసా అపాయింట్‌మెంట్స్ రద్దు

### మోసపూరిత కార్యకలాపాల కారణంగా వీసా దరఖాస్తుల తిరస్కరణ - భారత్ లోని అమెరికా రాయబార కార్యాలయం ప్రకటన




న్యూఢిల్లీ: అమెరికా వెళ్లాలనుకునే వారికి షాక్. భారత్లో 2,000 వీసా అపాయింట్ మెంట్స్ ను అమెరికా రద్దు చేసింది. మోసపూరిత కార్యకలాపాల కారణంగా 2 వేలకుపైగా వీసా దరఖాస్తులను రద్దు చేసినట్లు భారత్ లోని అమెరికా రాయబార కార్యాలయం బుధవారం తెలిపింది. గత సంవత్సరం యూఎస్ రాయబార కార్యాలయం అంతర్గత దర్యాప్తు నిర్వహించి దరఖాస్తుదారులకు వీసాలు పొందడానికి నకిలీ పత్రాలను సమర్పించడం ద్వారా యుఎస్ ప్రభుత్వాన్ని "మోసం" చేసిన 30 మంది ఏజెంట్ల జాబితాను రూపొందించింది. అపాయింట్మెంట్ షెడ్యూలింగ్ వ్యవస్థలో లోపాన్ని గుర్తించనట్లు తెలిపింది. ఆ తర్వాత అనుబంధ ఖాతాల షెడ్యూలింగ్ అధికారాలను నిలిపివేసింది. ఏజెంట్లు, ఫిక్సర్ల పట్ల జీరో-టాలరెన్స్ విధానాన్ని పాటిస్తున్నట్లు కూడా రాయబార కార్యాలయం తెలిపింది. "కాన్సులర్ టీం ఇండియా బాట్లు చేసిన సుమారు 2000 వీసా అపాయింట్మెంట్లను రద్దు చేస్తోంది . మా షెడ్యూలింగ్ విధానాలను ఉల్లంఘించే ఏజెంట్లు ఫిక్సర్లను మేము సహించము" అని భారత్ లోని %ఖూ% రాయబార కార్యాలయం ట్విట్టర్ ద్వారా వెల్లడించింది. మోసాల నిర్మూలనకు ప్రయత్నాలను మేము కొనసాగిస్తాము. మోసాన్ని మేము ఎంతమాత్రం సహించము అని స్పష్టం చేసింది. అమెరికా రాయబార కార్యాలయం వీసా మోసాన్ని గుర్తించిన తర్వాత, ఢిల్లీ పోలీసులు ఫిబ్రవరి 27న వీసా, పాస్పోర్ట్ ఏజెంట్లపై కేసు నమోదు చేశారు. ఈ ఏజెంట్లు దరఖాస్తుదారులకు వీసాలు పొందడానికి నకిలీ పత్రాలను సమర్పించడం ద్వారా అమెరికా ప్రభుత్వాన్ని "మోసం" చేశారు. గత సంవత్సరం మే, ఆగస్టు మధ్య, రాయబార కార్యాలయం అంతర్గత దర్యాప్తు నిర్వహించి, వీసా కన్సల్టెంట్లు, డాక్యుమెంట్ విక్రేతలు, పాస్పోర్ట్ డెలివరీ సేవలు, విద్యా కన్సల్టెంట్లతో సంబంధం కలిగి ఉన్నట్లు భావిస్తున్న బహుళ ఐపీ చిరునామాలతో ముడిపడి ఉన్న 30 మంది ఏజెంట్ల జాబితాను రూపొందించింది. ట్రంప్ అధికారం చేపట్టిన తర్వాత అక్రమ మార్గాల ద్వారా దేశంలోకి ప్రవేశించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకున్న తర్వాత వీసా నియామకాల రద్దు శరవేగంగా కొనసాగుతోంది.

# ఇమ్మిగ్రేషన్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

### దేశాభివృద్ధి కోసం వస్తున్న వలసదారులను మేము స్వాగతిస్తాం

### 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారాలనేది లక్ష్యం

### ఇప్పటికే చాలా పాత చట్టాలను రద్దు చేశాం

### నకిలీ పాస్‌పోర్ట్ లేదా వీసా ఉపయోగించి భారత్ లో ఉంటే భారీ జరిమానా

### లోక్ సభలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ఇమ్మిగ్రేషన్ బిల్లును లోక్‌సభ ఈరోజు (మార్చి 27) ఆమోదించింది. చొరబాటు, అక్రమ వలసలను ఆపడం లక్ష్యంగా తీసుకువచ్చిన ఈ బిల్లు పేరు ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారిన్ బిల్లు 2025. ఈ సందర్భంగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశాభివృద్ధి కోసం వస్తున్న వలసదారులను మేము స్వాగతిస్తామని హెూం మంత్రి లోక్‌సభలో వెల్లడించారు. విద్య, వ్యాపారం, పరిశోధన కోసం దేశానికి వచ్చే వారిని మేము స్వాగతిస్తాము. 2047 నాటికి దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలనేది ప్రధాని మోడీ లక్ష్యం. అందుకే చాలా పాత చట్టాలను రద్దు చేశామన్నారు. వలస అనేది ఒక ప్రత్యేక సమస్య కాదు. దేశంలోని అనేక సమస్యలు దీనితో ముడిపడి ఉన్నాయి. జాతీయ భద్రత దృష్ట్యా, దేశ సరిహద్దులోకి ఎవరు ప్రవేశిస్తారో తెలుసుకోవడం చాలా ముఖ్యం. దేశ భద్రతకు హాని కలిగించే వారిపై తీవ్రంగా వ్యవహరిస్తామని అన్నారు. ఈ బిల్లు దేశ భద్రతను బలోపేతం చేస్తుందని, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా అవతరించేందుకు సహాయపడుతుందని కేంద్ర హెూం మంత్రి అన్నారు.
**పాత చట్టాలను రద్దు చేస్తాం :** ఈ బిల్లు చట్టరూపం దాల్చిన తర్వాత, వలసలు, విదేశీ పౌరులకు సంబంధించిన నాలుగు పాత చట్టాలు కూడా రద్దు చేయబడతాయి. దీంతో అక్రమ చొరబాటుదారులకు అడ్డుకట్టపడుతుంది. ఇమ్మిగ్రేషన్ అండ్ విదేశీ బిల్లు 2025 చట్టంగా మారిన తర్వాత ప్రభుత్వం 4 చట్టాలను రద్దు చేస్తుంది. వీటిలో విదేశీయుల చట్టం 1946, పాస్‌పోర్ట్ చట్టం 1920, విదేశీయుల నమోదు చట్టం 1939, వలస చట్టం 2000 ఉన్నాయి.
**ఇమ్మిగ్రేషన్ బిల్లు అమల్లోకి వస్తే..** ది ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు 2025 ప్రకారం.. ఎవరైనా నకిలీ పాస్‌పోర్ట్ లేదా వీసా ఉపయోగించి భారత్ లోకి ప్రవేశిస్తే లేదా దేశంలో ఉంటున్నట్లు తేలితే ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ. 10 లక్షల వరకు జరిమానా విధించనున్నారు.

# కామెడీ చేయటం మానుకోండి

### యోగిపై స్టాలిన్ ఫైర్



చెన్నై త్రిభాషా సూత్రాని కి వ్యతిరేకంగా ప్రాంతీయ పార్టీలను ఒకతాటిపైకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్న తమిళనాడు ముఖ్యమంత్రి వైఖరి సరిగా లేదంటూ ఇటీవల యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తీవ్రంగా విమర్శిం చారు. ఇందుకు వెంటనే తనదైన శైలిలో సమాధానం చెప్పారు స్టాలిన్. ఆయన మాటలు వ్యంగ్యంగా లేవని పొలిటికల్ బ్లాక్ కామెడీ చేస్తున్నట్లుగా ఉన్నాయంటూ ఘాటుగా జవాబిచ్చారు. తమిళనాడు ఎప్పుడూ ఏ భాషను వ్యతిరేకించదని, కానీ అహంకారంతో బలవంతంగా మీ విధానాలకు రుద్దేందుకు ప్రయత్నిస్తున్న బీజేపీ మా పోరాటానికి జడిసి ఇలా మాట్లాడుతోందని అన్నారు.ఓ జాతీయ మీడియాకు ఇంటర్వ్యూలో ఉత్తరప్రదేశ్ సీఎం యోగి డిఎంకె నాయకుడిని లక్ష్యంగా చేసుకుని . ఎన్నికల ముందు ఓటు బ్యాంకు ఎక్కడ కోల్పోతామో అనే భయాందోళనలతోనే ప్రాంతీయ, భాషా విభేదాలను సృష్టించేందుకు సీఎం స్టాలిన్ ప్రయత్నిస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సంస్కృతం తర్వాత అత్యంత పురాతనమైన తమిళంపై మాకు గౌరవం ఉంది. కానీ హిందీని ఇంతలా ద్వేషించడం ఎందుకు. ఉత్తరప్రదేశ్ విశ్వవిద్యాలయాల్లో తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం తదితర భాషలు బోధిస్తున్నపుడు తమిళనాడులో హిందీ బోధిస్తే తప్పేంటని ప్రశ్నించారు. హెూంమంత్రి ఈ విషయంపై స్పష్టంగా మాట్లాడిన తర్వాత రాజకీయ ఎజెండాతో సమావేశం నిర్వహించేందుకు ప్రయత్నించడం సమంజసం కాదని అన్నారు. డీఎంకే పార్టీవి సంకుచిత రాజకీయాలని మండిపడ్డారు.కేంద్రం జాతీయ విద్యా విధానం(ఎన్ఈపీ)లో త్రిభాషా విధానాన్ని ప్రవేశపెట్టడాన్ని డీఎంకే ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. దక్షిణాది రాష్ట్రాలపై బలవంతంగా హిందీని రుద్దేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపిస్తోంది. 2026 తర్వాత డీలిమిటేషన్ అమల్లోకి వస్తే తీవ్రంగా నష్టపోయేది దక్షిణాది రాష్ట్రాలేనని వాదిస్తోంది. దశాబ్దాల తరబడి కుటుంబ నియంత్రణ సమర్థంగా అమలు చేసి దేశ జీడీపీ పెరిగేందుకు కృషి చేసినందుకు ఫలితంగా దక్షిణాది వారికి పార్లమెంటులో ప్రాధాన్యత తగ్గడమే బహుమానంగా లభిస్తోందని ఎండగట్టింది.ఎక్స్ లో తమిళనాడు సీఎం స్టాలిన్ చేసిన పోస్టులో, "రెండు భాషలు, డీలిమిటేషన్ పై తమిళనాడు వైఖరిని దేశవ్యాప్తంగా సమర్థిస్తున్నారు. బీజెపి పార్టీ తీరుపై విరుచుకుపడుతున్నారు. ఈ సమయంలో గౌరవనీయులైన యోగి ఆదిత్యనాథ్ ద్వేషం గురించి మాకు ఉపన్యాసాలు ఇవ్వాలనుకుంటున్నారా? మమ్మల్ని వదిలేయండి. ఇది వ్యంగ్యం కాదు. పొలిటికల్ బ్లాక్ కామెడీ చీకటి దశలో ఉంది. మేము ఏ భాషను వ్యతిరేకించము. బలవంతంగా రుద్దడాన్ని, దురభిమానాన్ని వ్యతిరేకిస్తాము. ఇది ఓట్ల కోసం అల్లర్లు సృష్టించేందుకు చేసే రాజకీయాలు కాదు. గౌరవం, న్యాయం కోసం జరుగుతున్న యుద్ధం" అని ఆయన అన్నారు.

# ప్రజాపాలనలో రాక్షసపర్వం

### మహిళలపై పోలీసుల వేధింపులు - సివిల్ మ్యాటర్లో తలదూర్చిన సీఐ

### ప్రజాపాలనలో బాధితులపైనే కేసులు - మహిళ అని కూడా చూడకుండా సీఐ వేధింపులు

### బాధిత మహిళపై రౌడీ షీట్ తెరుస్తామని బెదిరింపులు - కోర్టు ఆదేశాలను చెత్త బుట్టలో పడేసిన వైనం

### కాపాడమని 100కు డయల్ చేస్తే ఉల్టా కేసులు పెట్టిన ఖాకీలు




పేరుకేమో ప్రజాపాలన. జరుగుతున్నదంతా రాక్షస పాలన. ఖాకీలను అడ్డం పెట్టుకుని ప్రజాప్రతినిధులు ముఖ్యంగా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు చేస్తున్న దుర్మార్గాలకు అంతులేదు. దానికి పరాకాష్ట ఈ కథనం. వివరాల్లోకెళితే.... హన్మకొండ జిల్లా, హసన్ పర్తి మండలం, రెడ్డిపురం గ్రామ శివారులో 126 సర్వే నంబరులో ఎకరం ఆస్థి కోసం గతంలో అవతలి పక్షం మధ్య సివిల్ తగాదాలున్నాయి. సదరు సర్వే నంబరులోని జాగా దుగ్గంపుడి టేకులమ్మ భర్త మర్ రెడ్డికి చెందినది. ఈ భూమి కోసం కోర్టులో ఇరువర్గాలు సుదీర్ఘ న్యాయపోరాటం చేశాయి. అయితే ఈ భూ తగాదాను పరిష్కరించేందుకు గౌరవ జిల్లా న్యాయస్థానం అడ్వకేట్ కమిషన్ ని నియమించి ఇరువర్గాల సమక్షంలోనే వారి సమ్మతితోనే రిపోర్ట్ ఇవ్వడం జరిగింది. హన్మకొండ జిల్లా కోర్టు, తెలంగాణ హైకోర్టు సైతం సదరు టేకులమ్మ ఆమె కుమారుడు రంజిత్ కుమార్కు అనుకూలంగా తీర్పునిచ్చింది. 2017లోనే ఈ భూ తగాదాకు కోర్టులు పరిష్కారం చూపించాయి.
2019 మే 31 నుంచి గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ గుర్తింపుతో సదరు స్థలానికి ఇంటి పన్ను-కరెంట్ బిల్లు కడుతూ వస్తున్నారు. అయితే ప్రభుత్వం మారిన తర్వాత సదరు స్థలంపై స్థానిక ఎమ్మెల్యే మనుషుల కన్నుపడింది. బాధిత కుటుంబం పోలీసులను ఆశ్రయించి... కోర్టు ఆదేశాలను సైతం ముందుపెట్టినా పోలీసు-రెవిన్యూ యంత్రాంగం వాటిని పెడచెవిన పెడుతూ బాధితులను హింసిస్తుండటం ఇపుడు తీవ్ర చర్చనీయాంశం అవుతోంది.
ఈ తగాదాలోకి స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మనుషులు ముఖ్యంగా రజినీకర్ రెడ్డి కొంతమంది రౌడీలతో ఈ స్థలంపై కన్నేశాడు. 2024 మే నుంచి సదరు స్థలాన్ని కబ్జా చేసేందుకు భూ యజమానులకు ఆటంకాలు సృష్టిస్తూ వస్తున్నారు. 2024 ఆగస్ట్ 31 అర్ధరాత్రి స్థలానికి సంబంధించిన ప్రహరీ గోడను, ఇంటిని రజినీకర్ రెడ్డి మనుషులే కూల్చివేశారని బాధితుల అనుమానం. 2025 ఫిబ్రవరి 24న సీసీటీవీ కెమెరాలను సైతం చోరీ చేశారు. 2025 మార్చి 18న రజినీకర్ రెడ్డి 15 మందితో వచ్చి ఈ స్థలంలో తిష్ట వేశాడు. దాన్ని అడ్డుకునేందుకు వెళ్లిన బాధిత మహిళ రత్న మేరి మీద దుర్భాషలాడుతూ దాడికి దిగారు. ఈ మూడు సందర్భాలలో బాధిత కుటుంబం పోలీసులను ఆశ్రయించగా తిరిగి వారిపైనే కేసులు నమోదు చేయడం ఇక్కడ ట్విస్ట్. ఈమొత్తం వ్యవహారంలో బాధితులనే బెదిరించేలా పోలీసులు, ముఖ్యంగా కాకతీయ యూనివర్సిటీ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ వ్యవహార శైలి తీవ్ర వివాదస్పదంగా మారింది. నిజానికి 2025 మార్చి 18న కొంతమంది గుంపుగా వచ్చి సదరు స్థలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటంతో సీఐ రవికుమార్కి ఫోన్ చేయగా 100కు డయల్ చేయిస్తే చర్యలు తీసుకుంటామని సీఐ చెప్పారట. తీరా స్థలానికి వెళ్లి 100కు డయల్ చేస్తే ఆమె(%ణ%. రత్న మేరి) మీదనే %ఖీ×=% ఫైల్ చేశారు పోలీసులు. అదేమని అడిగితే సదరు స్థలాన్ని పరిశీలించేందుకు వచ్చిన రెవిన్యూ ఇన్స్పెక్టర్పై సదరు మహిళ దాడి చేశారని, దుర్భాషలాడారని కంప్లైంట్ కట్టారు. అక్కడితో ఆగకుండా ఆ స్థలాన్ని వదిలేసి వరంగల్ ఖాళీ చేయకపోతే సదరు మహిళ(రత్న మేరి) మీద రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని సీఐ బెదిరించాడట. ఈ వ్యవహారంలో తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబం రాష్ట్రపతికి, జాతీయ మహిళా కమిషన్కు, రాష్ట్ర మహిళా కమిషన్కు ఫిర్యాదు చేయడం సంచలనంగా మారింది. దేశానికి రాష్ట్రపతిగా ప్రథమ మహిళ సారథ్యం వహిస్తున్న ఈ దేశంలో ఓ మహిళకు జరిగే న్యాయం ఇదేనా అని నిలదీస్తున్నారు. దీనిపై రేవంత్ సర్కారు ఎలా స్పందిస్తుందో చూద్దాం.



# చర్యలు తీసుకోకుంటే రాజీనామా చేస్తా - టీడీపీ ఎమ్మెల్యే అల్టిమేటం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఉప ఎన్నికల ఫలితాలు వెల్లడవుతున్నాయి. హోరా హోరీగా ఎన్నికలను కూటమి.. వైసీపీ రెండు వైపులా ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ఇదే సమయంలో టీడీపీ ఎమ్మెల్యే తాజాగా పార్టీకి అల్టిమేటమ్ జారీ చేసారు. పార్టీలో ఆరోపణలు ఎదుర్కొంటున్న నేత పైన చర్యలు తీసుకోకుంటే.. తాను ఎమ్మెల్యేగా ఉండి ఉపయోగం లేదని.. రాజీనామాకు సిద్దమంటూ చేసిన హెచ్చరిక ఇప్పుడు సంచలనంగా మారుతోంది. రాజీనామాకు సిద్దం టీడీపీలో తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి ఒక సంచలనం. ఎమ్మెల్యే సీటు దక్కించుకోవటం నుంచి గెలిచిన కొలికపూడి నిర్ణయాలు విమర్శలకు కారణమయ్యాయి. గతంలో మద్యం దుకాణా లు.. ఒక సర్పంచ్ భార్య ఆత్మహత్యాయత్నం వంటి విషయాల్లో పార్టీ నాయకత్వం ఎమ్మెల్యే నుంచి వివరణ కోరింది. పార్టీ క్రమశిక్షణా కమిటీ వద్ద హాజరైన ఎమ్మెల్యే తన వాదన వినిపించారు. టీడీపీ లోని ఇతర నేతలతో ఎమ్మెల్యేకు సత్సంబంధాలు లేవని చెబుతున్నారు. ఇదే సమయంలో తాజాగా కొలికపూడి అల్టిమేటం జారీ చేసారు. మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమేశ్ రెడ్డి పైన స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసారు. రమేశ్ రెడ్డి పైన పార్టీ 48 గంటల్లోగా చర్యలు తీసుకోకుంటే రాజీనామా చేస్తానని కొలికపూడి సంచలన ప్రకటన చేసారు. రమేశ్ రెడ్డి పైన అనేక ఫిర్యాదులు ఉన్నాయి. స్థానిక గిరిజన మహిళతో అసభ్యకరంగా మాట్లాడిన అంశం వైరల్ అయింది. దీంతో, వారంతా ఎమ్మెల్యే వద్ద తమ ఆవేదన వెలిబుచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే ఇప్పటి వరకు రమేశ్ రెడ్డి పైన ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. లోన్ కోసం ఒక అమ్మాయి ఫోన్ చేస్తే సమాజం సిగ్గుపడేలా అసభ్యకరంగా మాట్లాడారని మండిపడ్డారు. రమేశ్ రెడ్డికి విజయవాడ ఎంపీ కార్యాలయం లోని వారి నుంచి మద్దతు లభిస్తోందని చెప్పుకుంటు న్నారని పేర్కొన్నారు. చిన్ని ఆఫీసులోని కిషోర్ నాలుగు ట్రాక్టర్లు 50 లక్షలు ఇచ్చాను రమేష్ రెడ్డి అంటున్నారని.. తాను విచారిస్తే ఒక టాక్టర్ ఇచ్చిన మాట వాస్తవమని తేలిందని చెప్పుకొచ్చారు.

# నిర్దేశించిన సమయానికి పోలవరం పూర్తి

**● ప్రాజెక్ట్ పనులు నిర్దేశించిన సమయంలో పూర్తిచేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టేందుకు వెనకాడబోము**

**● 2027 పుష్కరాలకంటే ముందుగానే పోలవరం ప్రాజెక్ట్ పనులు పూర్తిచేసి జాతికి అంకితం చేస్తాం**

**● కాంట్రాక్టర్లు చిత్తశుద్ధితో పనిచేయాలి ● పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు పూర్తికి దశలవారీగా లక్ష్యాల నిర్దేశం**

**● పాపికొండల నుండి ధవళేశ్వరం వరకు పర్యాటకంగా కూడా అభివృద్ధి చెందేలా చర్యలు**



ఏలూరు, సూర్య బ్యూరో : పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను నిర్దేశించిన సమయంలో పూర్తిచేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టేందుకు వెనుకాడబోమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హెచ్చరించారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం అధికారులు, కాంట్రాక్టర్లతో సీఎం ప్రాజెక్ట్ సమావేశపు హాలులో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ ను 2027 పుష్కరాలకు ముందుగానే పనులు పూర్తిచేసి జాతికి అంకితం ఇచ్చేలా లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలన్నారు. ఇందుకుగాను కాంట్రాక్టర్లు వారికి కేటాయించిన పనులను నిర్దేశించిన సమయానికంటే ముందుగానే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మార్చి నెలాఖరుకు కాంట్రాక్టర్లకు నిర్దేశించిన పనులలో కొంతమంది కాంట్రాక్టర్లు వెనుకబడి ఉండడం, కొందరు సమావేశానికి హాజరు కాకపోవడంపై ముఖ్యమంతి స్పందిస్తూ పోలవరం ప్రాజెక్ట్ జాతీయ ప్రాజెక్ట్ అని దీని దృష్ట్యా పనులు పూర్తి చేయడంలో కాంట్రాక్టర్లు అలసత్వం వహించవద్దన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేసేందుకు దశలవారీగా లక్ష్యాలను నిర్దేశిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. డయాఫ్రమ్ నిర్మాణాన్ని 2025 డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని,రైట్ మెయిన్ కెనాల్ కనెక్టవిటీ లను జులై, 2026 నాటికి పూర్తిచేయాలన్నారు. ఈ సి ఆర్ ఎఫ్ –గ్యాప్ 1 పనులను 2026 మార్చి , లోగా పూర్తి చేయాలన్నారు. ఈ సి ఆర్ ఎఫ్ –గ్యాప్ 2 పనులను 2027 డిసెంబర్ నాటికి లక్ష్యం నిర్దేశించినప్పటికీ గోదావరి పుష్కరాల కంటే ముందుగానే 2027, ఏప్రిల్ నాటికి పూర్తిచేసి, జాతికి అంకితం చేసేలా అధికారులు, కాంట్రాక్టర్లు పనిచేయాలన్నారు. అర్హులైన ప్రతీ నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాపికొండల నుండి ధవళేశ్వరం వరకు పర్యాటకంగా హోటల్స్ ఏర్పాటుచేయడం, పోలవరం ప్రాజెక్ట్ వద్ద ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణంతోపాటు, పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. బట్రస్ డాం పూర్తి కి 82 కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు.





ప్రాజెక్ట్ అత్యవసర పనులు నిమిత్తం 400 కోట్ల రూపాయలు, భూసేకరణ, పునరావాస కార్యక్రమాలకు అత్యవసరంగా 486 కోట్ల రూపాయలు మొత్తం 886 కోట్ల రూపాయలు అవసరం అవుతాయని ఇంజనీరింగ్ అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా ఇంచార్జి మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి డా. నిమ్మల రామానాయుడు, రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, జలవనరుల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్, జలవనరుల శాఖ సలహాదారు ఎం. వెంకటేశారరావు, ఆర్ అండ్ ఆర్ కమీషనర్ ఎస్. రామసుందర్ రెడ్డి, జెన్కో ఎండి చక్రధరబాబు, శాసనసభ్యులు చిర్రి బాలరాజు, పితాని సత్యనారాయణ, చింతమనేని ప్రభాకర్, సొంగా రోషన్ కుమార్, డా. కామినేని శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, రంపచోడవరం ఐటి డిఏ ప్రాజెక్ట్ అధికారి ఏ .సింహాచలం, పోలవరం ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ కె. నరసింహమూర్తి, మెగా కంపెనీ డైరెక్టర్ సి.హెచ్. పి . సుబ్బయ్య,ఎం ప్రభృతులు పాల్గొన్నారు.

# సూర్యలంక బీచ్‌కు మహర్దశ

**● కేంద్ర ప్రభుత్వ స్వదేశీ దర్శన్ స్కీమ్ 2.0 క్రింద బీచ్ అభివృద్ధికి రూ.97.52 కోట్ల నిధుల విడుదలకు ఆమోదం ● ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ శాస్కి స్కీమ్ క్రింద అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులకు రూ.172.34 కోట్లు విడుదల ● పర్యాటక మంత్రి చొరవతో కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా రూ.269.86 కోట్లు నిధులు ● త్వరలోనే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో సూర్యలంక బీచ్ రూపురేఖలు మారుస్తామం**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలోని బాపట్ల జిల్లాలో ఉన్న సూర్యలంక బీచ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ స్వదేశీ దర్శన్ స్కీమ్ 2.0 క్రింద రూ.97.52 కోట్ల నిధుల విడుదలకు ఆమోదం లభించిందని మంత్రి కందుల దుర్గేష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. త్వరలోనే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో సూర్యలంక బీచ్ రూపురేఖలు మారుస్తామని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. త్వరలోనే సూర్యలంక ప్రాజెక్టు పట్టాలెక్కనుందని, సరికొత్త హంగులతో పర్యాటకులకు దర్శనమివ్వబోతుందని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ప్రధానంగా సూర్యలంక బీచ్ లో మౌలిక వసతుల కల్పన, బీచ్ ను పరిశుభ్రంగా ఉంచే అంశంపై దృష్టిసారించి అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించే విధంగా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. నిధుల వినియోగం విషయానికి వస్తే రూ.15.43 కోట్లతో సూర్యలంక బీచ్ లో పర్యాటకులకు ఆహ్లాదకరమైన అనుభూతి కల్పన, రూ.4.37 కోట్లతో షాపింగ్ స్ట్రీట్ అభివృద్ధి,రూ. 7.76 కోట్లతో స్థిరమైన పర్యాటకాభివృద్ధి, పర్యాటకుల వాహనాలకు పార్కింగ్ సౌకర్యం, రూ.11.69 కోట్లతో కెనాల్ ఎక్స్‌పీరియన్స్ డెవలప్ మెంట్, రూ.19.36 కోట్లతో సూర్యలంక ఎక్స్ పీరియన్స్ జోన్, రూ. 18 కోట్లతో ఇతర మౌలిక వసతులు కల్పించనున్నామన్నారు. అనంతరం బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ కోసం కృషి చేస్తామన్నారు.ఇప్పటికే సూర్యలంక బీచ్ అభివృద్ధి కోసం, పర్యాటకుల స్వర్గధామంగా తీర్చిదిద్దడానికి అవసరమైన ప్రణాళికలతో కూడిన ప్రతిపాదనలు కేంద్రానికి పంపించామన్నారు. ఇటీవల న్యూఢిల్లీ వెళ్లినప్పుడు కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ను కలిసి సూర్యలంక బీచ్ కు నిధులు ఇవ్వమని కోరానని అందుకు ఆయన సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే ఇచ్చిన మాట ప్రకారం త్వరితగతిన నిధులు విడుదలకు ఆమోదం తెలిపినందుకు కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ కు మంత్రి దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా నూతన టూరిజం పాలసీ, పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పన తదితర వినూత్న నిర్ణయాలతో రాష్ట్ర పర్యాటకాభివృద్ధిని ప్రోత్సహిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనునిత్యం క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ, అధికారులకు విలువైన సలహాలు, సూచనలు ఇస్తూ రాష్ట్ర పర్యాటక ప్రగతికి కృషి చేస్తున్న టూరిజం సెక్రటరీ అజయ్ జైన్,ఎండీ ఆమ్రపాలి కాట, పర్యాటకశాఖ అధికారులను మంత్రి దుర్గేష్ అభినందించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రానికి మరిన్ని భారీ పర్యాటక ప్రాజెక్టులు వస్తాయని మంత్రి దుర్గేష్ అన్నారు.సమిష్టి కృషితో రాష్ట్రాన్ని పర్యాటకాంధ్రప్రదేశ్ గా తయారుచేసుకుందామని అధికారులకు పిలుపునిచ్చారు. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తో చొరవతో కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా రాష్ట్ర పర్యాటక రంగానికి రూ.269.86 కోట్లు నిధులు విడుదలయ్యాయి. అందులో భాగంగా ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ శాస్కి స్కీమ్ క్రింద అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులకు రూ.172.34 కోట్లు మంజూరు కాగా సంబంధిత పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తయ్యింది. తాజాగా బాపట్ల జిల్లాలోని సూర్యలంక బీచ్ కు రూ.97.52 కోట్ల విడుదలకు ఆమోదం లభించింది.పర్యాటక రంగానికి నిధుల వెల్లువతో రాష్ట్ర పర్యాటకానికి మంచి రోజులు వచ్చాయని పలువురు కొనియాడుతున్నారు.

# పల్లెపల్లెల్లో 'నిఘా' నేత్రాలు



**● సీసీ కెమెరాల ఏర్పాటు పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభం ● త్వరలో పాయకరావుపేటలోనూ అమలు చేస్తాం ● పోక్సో చట్టానికి సంబంధించిన 'స్టాటిస్టిక్స్ ఆఫ్ షేమ్' పుస్తకం ఆవిష్కరణ ● అసాంఘీక కార్యకలాపాలు, అవాంఛనీయ సంఘటలకు చెక్ ● నేరాల నియంత్రణలో ప్రతి పౌరుడిది బాధ్యతే ● ఇకపై ఇంట్లో కనీస అవసరాల్లో ఒకటిగా సీసీ కెమెరా ● విజయనగరంలో డ్రోన్ ఎగరేసి..పేకాటరాయుళ్లను పట్టుకున్నాం ● జగ్గయ్యపేటలో సీసీ టీవీల ఏర్పాటు ప్రారంభోత్సవానంతరం హోమ్‌మంత్రి అనిత**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విజయనగరంలో ఇటీవల డ్రోన్‌ను ఎగరేసి పేకాటరాయుళ్లను పట్టుకున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారి ఆటలు ఇకమీదట సాగనివ్వబోమని టెక్నాలజీ ద్వారా ఆట కట్టిస్తామని ఆమె హెచ్చరించారు. ఇన్విజిబుల్ పోలిసింగ్ కు ఈ ఘటనను నిదర్శనంగా హోంమంత్రి పేర్కొన్నారు. జగ్గయ్యపేటలో సీసీ కెమెరాల ఏర్పాటు పైలట్ ప్రాజెక్టును హోంమంత్రి అనిత ప్రారంభించారు. కొత్తగా 509 సీసీల ఏర్పాటుతో నేరాల నియంత్రణలో జగ్గయ్యపేట సర్కిల్ నమూనాగా నిలుస్తుందన్నారు. త్వరలోనే తన సొంత నియోజకవర్గమైన పాయకరావుపేటలోనూ ఈ ప్రాజెక్టును అమలు చేస్తామని హోంమంత్రి స్పష్టం చేశారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య చొరవను హోంమంత్రి అభినందించారు. సీసీ టీవీల ఏర్పాటుకు కృషి చేస్తోన్న సీపీ రాజశేఖర్ బాబు నేతృత్వంలోని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని ప్రశంసించారు. జగ్గయ్యపేటలోని 71 గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన దాతలకు ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు.ఇకపై ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి రక్షిస్తామని చెప్పారు.

**ప్రతి ఇంటికి సీసీ కెమెరా అనివార్యం : హోంమంత్రి అనిత :** గత ప్రభుత్వంలో పోలీసు వ్యవస్థను వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని హోంమంత్రి అనిత విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి సీసీ కెమెరాలు, డ్రోన్ లతో నేరస్థులు ఎక్కడికక్కడ చెల్లాచెదురవుతున్నారన్నారు. కొన్ని రోజుల కిందటే ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో 1000సీసీ కెమెరాలు, 28 డ్రోన్ లు ఏర్పాటు చేశామన్నారు. టీవీ, ఫ్రిడ్జ్, ఏసీలతో పాటు ప్రతి ఇంట్లో సీసీ కెమెరా కూడా కచ్చితంగా ఉండాలన్నారు. మద్యం, డ్రగ్స్, గంజాయి, పేకాట వంటి అసాంఘీక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామని తెలిపారు. శక్తి యాప్ , శక్తి టీంలు మహిళలను రక్షిస్తాయన్నారు. పోక్సో యాక్ట్ తో పాటు తప్పు చేస్తే శిక్షపడే చట్టాలకు ప్రచారం కల్పిస్తామన్నారు. నేర నియంత్రణలో ప్రతి పౌరుడు బాధ్యత వహించాలన్నారు.

**పోక్సో చట్టానికి సంబంధించిన 'స్టాటిస్టిక్స్ ఆఫ్ షేమ్' పుస్తకావిష్కరణ :** హెల్మెట్ లేదని పోలీసులు పట్టుకుంటే నేరుగా ఎమ్మెల్యేలకు ఫోన్ చేసే పరిస్థితి వాహనదారులకు మంచిది కాదని హోంమంత్రి అభిప్రాయపడ్డారు. ఫోన్ కి స్క్రీన్ గార్డు వేయిస్తారు..విలువైన ప్రాణాన్ని రక్షించే హెల్మెట్ పెట్టుకోరా? అంటూ ఆమె సూటిగా ప్రశ్నించారు. హెల్మెట్ లపై జరిమానాలు కేంద్ర ప్రభుత్వం నిర్ణయమన్నారు. హెల్మెట్ వినియోగిస్తే జరిమానా కట్టనవసరం లేదు..ప్రమాదంబారిన పడాల్సిన అవకాశం ఉండదన్నారు. పోక్సో చట్టానికి సంబంధించిన 'స్టాటిస్టిక్స్ ఆఫ్ షేమ్' పుస్తకాన్ని హోంమంత్రి ఆవిష్కరించారు. పుస్తకం కోసం కృషి చేసిన పోలీసు ఉన్నతాధికారులకు హోంమంత్రి ప్రశంసా పత్రాలను అందజేశారు. హెల్మెట్ వినియోగం మన ప్రాణాల్ని రక్షించడానికేనని యువత అర్థం చేసుకోవాలన్నారు. పోక్సో కేసుల్లో బాధితులు, నిందితులంతా నిరక్షరాస్యులే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, డీసీపీలు గౌతమి, సరిత, ఉదయరాణి, సురక్ష కమిటీ కన్వీనర్ నర్సయ్య, ఇతర పోలీస్ ఉన్నతాధికారులు, జగ్గయ్యపేట ప్రజలు పాల్గొన్నారు.

## అవకాశాలు ఇస్తే మహిళలు

# అద్భుతాలు సృష్టిస్తారు

నారా భువనేశ్వరి

**● సీఎం చంద్రబాబు డ్వాక్రా స్థాపించారు ● మహి ళలు పారిశ్రామికవేత్తలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుంది**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మహిళలు తలుచుకుంటే సాధించ లేనిది ఏమీ లేదని, మహిళలకు అవకాశాలు ఇవ్వాలేకానీ అద్భుతా లు సృష్టిస్తారని నారా భువనేశ్వరి అన్నారు. మహిళలు వారి కాళ్లపై వారు నిలబడి ఆర్థికం గా బలోపే తం అవడం కోస మే సీఎం చంద్ర బాబు డ్వాక్రా స్థాపించారని, మహి ళలు పారిశ్రా మికవేత్తలుగా ఎదిగేం దుకు కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని అన్నారు. గురువారం నాడు రెండవ రోజు పర్యటన లో భాగంగా కుప్పంలో ఎలీప్ ఆధ్వర్యంలో మహిళలకు 6 రోజులపాటు నిర్వహించే శిక్షణా తరగతులను నారా భువనేశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి మాట్లాడు తూ ఎలీప్ నా మనసు దోచుకుంద ని మహిళల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసి, వారికి సరైన శిక్షణ అందించ డం ద్వారా పారిశ్రామికవేత్తలుగా తయారుచేయడంలో ఎలీప్ చేస్తు న్న కృషి నా మనసును దోచు కుం దని ఆమె తెలిపారు. రమాదేవి ఆమె టీం సభ్యులందరూ ఎలీప్ ద్వారా అనేకమంది మహిళలను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దారని అందుకోసం వారు హైదరాబాద్ లో ఇన్నాళ్లు చేసిన కృషి అమోఘం. అందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. చంద్రబాబు గారు హైదరాబాద్ లో ఎలీప్ ఏర్పాటు చేశారు. ఎలీప్ నా కళ్ల ముందు పుట్టి ఎదిగింది. మహి ళా పారిశ్రామిక వేత్తల కోసం కుప్పం లో ఎలీప్ ఏర్పాటు కాబోతోం ది. దీని ద్వారా మహిళలు పారిశ్రామిక వేత్తలుగా తయారై మరో పదిమంది కి ఉద్యోగాలు కల్పించే స్థాయికి చేరుకుంటారని ఆమె అన్నారు.

# బీసీ హాస్టల్ విద్యార్థి దుర్మరణం బాధాకరం

**● వార్డెన్ సస్పెన్షన్‌కు ఆదేశం ● విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడాలి ● తల్లిదండ్రుల కంట కన్నీరు రానీయొద్దు ● రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు బీసీ హాస్టల్ విద్యార్థి కిశోర్ చెరువులో పడి దుర్మరణం పాలవ్వడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విద్యార్థి మృతిపై విచారకరమని ఆవేదన వ్యక్తంచేస్తూ, విద్యార్థులపై పర్యవేక్షణ లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన హాస్టల్ వార్డెన్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. పల్నాడు జిల్లా వెందుర్తి మండలం గంగలకుంట గ్రామానికి చెందిన బి.కిశోర్ గుంటూరుకు చెందిన వట్టి చెరుకూరు బీసీ హాస్టల్ లో తొమ్మిదో తరగతి చదువుతున్నాడన్నారు. ప్రమాదవశాత్తు గురువారం ఉదయం చెరువులో పడి కిశోర్ దుర్మరణం పాలవ్వడం బాధాకరమన్నారు. దుర్ఘటన జరిగిన వెంటనే మృతుడి తల్లిదండ్రులకు సమాచారమందించామన్నారు. హాస్టల్ విద్యార్థుల కదలికలపై దృష్టి పెట్టకుండా నిర్లక్ష్యం వహించిన వార్డెన్ శారదా రాణిని సస్పెండ్ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. చేతికంది కొచ్చిన కొడుకు మృతి చెందడం బాధాకరమని, మృతుడి తల్లిదండ్రుల కడుపుకోత వర్ణనాతీతమని ఆవేదన వ్యక్తంచేశారు. విద్యార్థి తల్లిదండ్రులకు మంత్రి సవిత తన ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. దుర్ఘటనకు గల కారణాలపై విచారణకు ఆదేశించామన్నారు.

**విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకోండి**

హాస్టల్ విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకోవాలని వార్డెన్లకు, ఇతర సిబ్బందికి మంత్రి సవిత స్పష్టంచేశారు. ప్రభుత్వంపైనా, అధికారులపైనా నమ్మకంతో తమ పిల్లలను హాస్టళ్లలో చేర్చుతున్నారన్నారు. తల్లిదండ్రులు కంటనీరు పెట్టకుండా, గర్వపడేలా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత హాస్టల్ సిబ్బందిపై ఉందన్నారు. వట్టిచెరుకూరు వంటి ఘటనలు చోటుచేసుకోడం క్షమించరాని నేరమన్నారు. మరోసారి ఇటువంటి ఘటనలు పునరావృతం కానివ్వొద్దని స్పష్టంచేశారు. హాస్టల్ నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆ ప్రకటనలో మంత్రి సవిత స్పష్టంచేశారు.

## హిందూ ధర్మంపై మాట్లాడే

# హక్కు పవన్‌కు లేదు : జగన్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: హిందూ ధర్మం, ఆలయాల పరిరక్షణపై మాట్లాడే హక్కు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్కు లేదని మాజీ సీఎం జగన్ అన్నారు. కాశీనాయన క్షేత్రాన్ని కూల్చేస్తుంటే పవన్ ఒక్క మాట కూడా మాట్లాడలేదని ఎక్స్‌లో మండిపడ్డారు. 'ఆలయాల పట్ల మాకు ఉన్న చిత్తశుద్ధి కూటమి సర్కార్కు లేదు. అధికారంలోకి వచ్చిన వెంటనే కాశీనాయన క్షేత్రాన్ని కూలుస్తోంది. ఆ ఆలయ అభివృద్ధికి వైసీపీ సర్కార్ ఎంతో కృషి చేసింది' అని ఆయన పేర్కొన్నారు.

# వంశీ బెయిల్ పిటిషన్ డిస్మిస్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్యప్రధాన ప్రతినిధి : వైసీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి సెషన్స్ కోర్టు షాక్ ఇచ్చింది. వంశీ బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో బెయిల్ కోరుతూ విజయవాడ 12 అదరపు డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్టులో వంశీ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను పరిశీలించిన న్యాయస్థానం నేడు డిస్మిస్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది ధర్మాసనం. గన్నవరంలో టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వల్లభనేని వంశీ ఏ71గా ఉన్నారు. ఇక సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులోనూ వంశీ ముద్దాయిగా ఉన్నారు. ఈ కేసుల్లో వంశీ రిమాండ్ ఖైదీగా ఉన్నారు. దీంతో ఆయ్న బెయిల్ కోసం సెష్న్ కోర్టులో పిటిష్న్ దాఖ్లు చేశారు.. ఇరువైపుల వాద్నలు విన్న న్యాయ్మూర్తి బెయిల్ పిటిష్న్ ను తోసివ్చ్చారు.

# న్యాయవ్యవస్థకు అవినీతి జాడ్యం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : న్యాయవ్యవస్థకు అవినీతి జాడ్యం పట్టుకుందని మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతా మోహన్ ఆరోపించారు. గుంటూరులో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఢిల్లీలో ఒక జడ్జి ఇంట్లో రూ.500 కోట్ల డబ్బు దొరికింది. ఇది కేంద్ర ప్రభుత్వ వైఫల్యం కాదా అని ప్రశ్నించారు. ఒక జడ్జి ఇంటికి పోవాలంటే, మంచినీళ్ల బాటిల్ ను కూడా చెక్ చేస్తారు. 500 కోట్ల రూపాయలు జడ్జి ఇంటికి చేరిందంటే, ఇది ఒక రోజులో జరిగిన పని కాదు..ఆ డబ్బు ఒక సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాకు చెందినదని, న్యాయవాదులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఢిల్లీలో చెప్పుకుంటున్నారన్నారు. పోలీసులకు, కేంద్ర హోంమంత్రికి, ప్రధానికి తెలియకుండా అంత డబ్బు వెళ్లదు. దీనిపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. పోలవరం డయాఫ్రమ్ వాల్, కాపర్ డ్యాం పరిశీలించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు వెళ్లారు. పోలవరం ఏటీఎం లాగా మారిందని ప్రధాని గతంలో అన్నాడు. దీనిపై విచారణ ఎందుకు వేయలేకపోతున్నారనీ చింతామోహన్ ప్రశ్నించారు. చిలకలూరిపేటకు చెందిన ఒక మాజీ మంత్రిపై కోటి రూపాయలు తిన్నదని, ఆమెపై ఏసీబీ విచారణకు ఆదేశించారు. వేల కోట్ల రూపాయలు పోలవరంపై తిన్నారని ఆంధ్రప్రదేశ్ ప్రజలందరూ అనుకుంటే, సిబిఐ విచారణ కాదు కదా, కనీసం ఏసీబీ విచారణ కూడా జరిపించకపోవడంలో అంతర్యమేమిటన్నారు. పోలవరంపై ఒక రకమైన ఆలోచన? చిలకలూరిపేట మాజీ ఎమ్మెల్యేపై మరో రకమైన ఆలోచన ఎందుకు అన్నారు. తిమింగలాలను పట్టుకోకుండా, చిన్న చిన్న కుందేళ్ళను పట్టుకుంటున్నారు. ఒక బీసీ మహిళపైన విచారణ సమంజసం కాదన్నారు. ఈరోజున్న రాజకీయ నాయకుల్లో ఎవరు తినడం లేదు.. వావిలాల గోపాలకృష్ణ, కాకాని వెంకటరత్నం, ఎన్జీరంగా తినలేదు. అటు వంటి నాయకులు ఇప్పుడు లేరన్నారు. అన్ని కులాలు, అన్ని మతాలు, అన్ని ప్రాంతాలు, అన్ని భాషలు కలిగినటువంటి దేశం భారతదేశం. గొప్ప సంస్కృతి, సంప్రదాయాలు కలిగిన దేశం భారతదేశం. స్వతంత్రం వచ్చి 75సంవత్సరాలు నిండింది. రాజమండ్రి పాస్టర్ ప్రవీణ్ హత్య రాజకీయ హత్య అన్నారు. మతాల మధ్య జరిగినటువంటి చిచ్చు అని దీన్ని ఖండిస్తున్నానన్నారు. రాజమండ్రిలో పరిస్థితులు క్షుణ్ణంగా గమనిస్తూ వచ్చాను. ఎవరైనా కొంచెం రెచ్చగొట్టి ఉంటే, రాజమండ్రి రాజమండ్రిలా ఉండేది కాదు. రాష్ట్రం రావణ కాష్టంగా అయివుండేదన్నారు. కాంగ్రెస్ ను బలోపేతం చేసేందుకే, నా స్టడీ టూర్లు అన్నారు. కర్నూలు నుంచి, శ్రీకాకుళం వరకు పెద్ద పెద్ద లీడర్లతో మాట్లాడుతున్నాను. తగిన సమయం వచ్చినప్పుడు, వాళ్ళంతా కాంగ్రెస్ లోకి వస్తారని చింతామోహన్ వివరించారు.

# టీడీపీలోకి జయమంగళం?

## పోలవరం పర్యటనలో సీఎంతో భేటీ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీకి రాజీనామా చేసిన ఎమ్మెల్సీ వెంకట రమణ చంద్రబాబు కాళ్లపై పడ్డారు. ఇవాళ పోలవరం ప్రాజెక్టు సందర్శనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబుని ఆయన కలిశారు. వైసీపీకి రాజీనామా చేసిన ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి కాళ్లపై పడ్డారు. ఇవాళ ఆయన పోలవరం ప్రాజెక్టు సందర్శనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కలిశారు. అయితే, జయమంగళను చంద్రబాబు ఆప్యాయంగా దగ్గరకి తీసుకున్నారు. జయమంగళ త్వరలోనే తెలుగుదేశం పార్టీలోకి తిరిగి వచ్చే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇటీవల వైసీపీకి,ఎమ్మెల్సీ పదవికి జయమంగళ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. వైసీపీ ఎమ్మెల్సీ పదవి ఇస్తాననటంతో తెలుగుదేశం వదిలి వైసీపీలోకి వెళ్లారు జయమంగళ వెంకటరమణ. గత సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఓటమి అనంతరం పార్టీకి, ఎమ్మెల్సీ పదవి కి రాజీనామా చేశారు. అయితే, మండలి చైర్మన్ దగ్గర ఇంకా అతని రాజీనామా పెండింగ్ లో ఉంది. ఇలా ఉండగా, జయమంగళ వెంకటరమణ 1999లో తెలుగు దేశం పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చారు. 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ తరవున కృష్ణా జిల్లా కైకలూరు నియోజకవర్గం నుండి పోటీ చేసి ఎమ్మెల్యేగా ఫస్ట్ టైం గెలిచారు. 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ తరవున పోటీ చేసి ఓడిపో యారు. 2019 నుండి టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా పని చేస్తూ ఎంఎల్‌సి ఎన్నికల ముందు 2023 ఫిబ్రవరి 17న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మార్చి 2023లో శాసన మండలికి జరిగిన ఎన్నికల్లో ఎంఎల్ఏ కోటా నుండి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు.

## ఏ ఎన్నికలు వచ్చినా యాదవులంతా

# ఒక్కటై టీడీపీకి అండగా ఉండాలి




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ పార్టీ ఒక్కటే యాదవుల సంక్షేమం, వారి అభ్యున్నతికి కృషి చేస్తుందని.. అందుకే ఏ ఎన్నికలు వచ్చినా యాదవులంతా ఒక్కటై టీడీపీకి అండగా ఉండాలని యాదవ కార్పొరేషన్ చైర్మన్ జీ.నరసింహ యాదవ్, కార్పొరేషన్ డైరెక్టర్లు నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండే టీడీపీలో బీసీలకు అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చారు. అందులో యాదవులకు ఉన్నత పదవులు ఇచ్చి గౌరవించిన చరిత్ర ఎన్టీఆర్, చంద్రబాబుకే దక్కుతుంది. గతంలో బీసీలు అంటే చులకన చూపుతో చూసేవారు.. టీడీపీ వచ్చిన తరువాత బీసీలకు వెన్నుదన్నుగా ఉంటూ వారిని అన్ని రంగాల్లో బలపరిచారు. వెనుకబడిన, పేదవర్గాల్లో వెలుగులు నింపిన పార్టీ టీడీపీ. యాదవ కార్పొరేషన్ చైర్మన్ గా నన్ను నియమించినందుకు చంద్రబాబుకు ధన్యవాదాలు తెలుపుతున్న. చంద్రబాబునాయుడు ఇచ్చిన అవకాశాన్ని యాదవుల సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తా. ఏప్రిల్ 2న విజయవాడ నడిబొడ్డున ఉన్న తుమ్మల పల్లి కళాక్షేత్రంలో నా ప్రమాణ స్వీకారం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి యాదవ ప్రముఖులు, మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరు అవుతున్నారు. ఈ కార్యక్రమానికి యాదవ సోదరులు, బీసీలందరూ హాజరై విజయవంతం చేయాలి. గత పాలనలో అవినీతికి అడ్డేలేదు.. ఉత్తుత్తి చైర్మన్ లను పెట్టుకుని ఉత్తుత్తి కార్పొరేషన్ లతో ప్రజలను మభ్యపెట్టి దోచుకున్నారు.




# బీసీ బిల్లు ఆమోదం సర్వత్రా హర్షం

## అన్ని రాజకీయ పార్టీల నోట బీసీల మాట

## 50 ఏళ్ల పోరాటానికి ప్రతిఫలం లభించిందన్న ఆర్ కృష్ణయ్య

ఎట్టకేలకు బీసీ బిల్లుకు ఆమోదం లభించింది. దేశంలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని దేశవ్యాప్తంగా ఉ ద్యమాలు జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమెదం పొందదంటం సర్వత్రా హర్షనీయం వ్యక్తమవుతోంది. అయితే కొందరు బిసీ నేతలు మాత్రం దీనిపై పెదవి విరుస్తుండటం కూడా కొసమెరుపు. ఈ బిల్లుతో కార్పొరేషన్లు, పురపాలక సంఘాలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు తదితర పదవులన్నిటిలోనూ బీసీలకు 42 శాతం వాటా దక్కనుంది. అలాగే విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు రిజర్వేషన్లు పెరగనున్నాయి. సమగ్ర వివరాల పరిశీలన, రిజర్వేషన్ల పెంపునకు చేయాల్సిన అధ్యయనం కోసం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్లు చేసిన సిఫారసులను కూడా పరిగణలోకి తీసుకుని ప్రస్తుతం అమలవుతున్న 29 శాతం రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని తమ నిర్దేశమని రేవంత్ సర్కారు బిల్లులో తేల్చి చెప్పింది. మరిన్ని వివరాలలోకి వెళితే...

*స్థానిక సంస్థలు, విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ బిల్లు-2025', బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శాసనసభలో . అటు శాసన మండలిలో ప్రవేశపెట్టిన రెండు బిల్లులు ఆమోదం పొందాయి వాటిని గవర్నర్ కు ఆపై రాష్ట్రపతికి పంపనున్నారు. దీంతో ప్రస్తుతం రాష్ట్రంలో బీసీలకు ఉన్న రిజర్వేషన్లు 29 శాతం. వాటిని 42 శాతానికి పెంచుతూ ఆమోదించిన బిల్లు చట్ట రూపం దాల్చాలంటే.. పార్లమెంటులో 2/3 మెజారిటీతో వాటికి ఆమోదం పొందాల్సి ఉంది. అయితే . ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలందరికీ అమలు చేసే రిజర్వేషన్లన్నీ కలిపి 50 శాతాన్ని మించకూడదని గతంలో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఈ రిజర్వేషన్లను పెంచితే వాటిని రాజ్యాంగంలోని షెడ్యూల్ 9లో చేర్చాల్సి ఉంటుంది దీనిపై. న్యాయ సలహా తీసుకుని రాష్ట్రపతి వాటిపై ఓ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. అవి చట్టపరంగా నిలబడాలంటే మాత్రం.. బిల్లులను పార్లమెంటు ఉభయ సభలు 2/3 మెజారిటీతో ఆమోదించాలి. అప్పుడు మాత్రమే అవి రాజ్యాంగంలోని షెడ్యూల్-9లో చేరి, వాటికి రాజ్యాంగ రక్షణ లభించే అవకాశం ఉందన్నది రాజ్యాంగ నిపుణుల మాట*

### ఐదు దశాబ్దాలకు పైగా పోరాటం ఫలించింది



బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించాలని డిమాండ్ తో గత ఏభై ఏళ్లుగా చేస్తున్న పోరాటం ఫలించినందుకు ఆనందంగా ఉంది. తన గత పోరాటాలను స్మృతి చేసుకుంటూ దేశంలో ఎన్నో సంఘాలు ఏర్పాటై బీసీ వాయిస్ వినిపిస్తున్నాయంటే గత 45 సంవత్సరాలుగా ఉద్యమాలతో . ఏ నాయకుడు, ఏ రాజకీయ పార్టీ, ఏ ప్రజాసంఘం చేయని విధంగా 11 వేల సార్లు భారీ ప్రదర్శనలు, ర్యాలీలు, ధర్నాలు, అసెంబ్లీ ముట్టడులు, కలెక్టర్ కార్యాలయాలు, డైరెక్టరేట్ కార్యాలయాలు ముట్టడులు, బహిరంగ సభలు, మంత్రుల ఘొరావ్ లు కారణమని చెప్పక తప్పదు . నా ప్రతి ఉద్యమాన్ని 5 వేల నుంచి లక్ష మంది వరకు ప్రజలు హాజరై నన్ను అన్నింటా ముందుకు నడిపించారు . బిసి జనాలను చూసి మా -ఆర్గనైజింగ్ స్కిల్ ను చూసి రాజకీయ పార్టీలే ఆశ్చర్య పోయాయమనే చెఉప్పాలి. . ప్రతిసారి లక్షల రూపాయలు ఖర్చుపెట్టి, వేలాది మంది ప్రజలను లారీలలో, జీపులలో తెచ్చి పోరాటాలు, ఉద్యమాలు చేసినోళ్లు కూడా ఇన్ని వేల బిసి కులాల ఉద్యమా న్ని చూసి ఆశ్చర్య పోయారనక తప్పదు. దేశంలోని ఇంతవరకు ఏ నాయకుడు కూడా ఇన్ని ఉద్యమాలు చేయలేదన్నది నిస్సందేహం. ఇది గిన్నిస్ బుక్ రికార్డు కూడా అని చెప్పక తప్పదు. ప్రతి సమస్యపై ఉద్యమాలు చేసి విజయవంతం అయ్యే పట్టువదలని విక్రమార్కుల్లా నావెంట బిసి ఉద్యమకారులు నడిచారు. నన్ను నడిపించారు. ఈ క్రమంలోనే మే రెండు వేలకు పైగా జీ.వోలు సాధించామంటే నన్ను వెన్నంటిన బిసీలే కారణం. దీంతో బీసీలకు లభిస్తున్న సదుపాయాలు, స్కీములు పోరాటాల ఫలితాలే. కేవలం బీసీ కులాల అభివృద్ధికే కాకుండా ఎస్సీ/ఎస్టీ ప్రజల అగ్ర కులాలలోని పేదలకు అభివృద్ధి కోసం కూడా పోరాటాలు చేశాం. అవి కూడా ఫలవంతమయ్యాయి. . దీంతో పాటు ప్రభుత్వ బీసీ వ్యతిరేక నిర్ణయాలను ఎప్పటికప్పుడు ఉద్యమాల ద్వారా తిప్పికొడుతూ అన్ని రంగాలలో బీసీల పురోభివృద్ధికి పలు సామాజిక సమస్యలపై ఉద్యమాన్ని నిర్మించాం. గత 45 సంవత్సరాల ఉద్యమ ఘట్టాలు, మిలిటెంట్ పోరాటాలు, చారిత్రాత్మకం అని చెప్పక తప్పదు. . ప్రతిపక్షాల కంటే ఎక్కువ సమర్థవంతంగా ప్రజా సమస్యలపై పోరాడుతున్న తమ పోరాట ఫలితం తాజాగా తెలంగాణ అసెంబ్లీలో బిసి బిల్లు ఆమోదంతో కొంత మేర లభించిందన్న ఆనందం ఉంది. కేంద్ర సర్కారు కూడా దీనిని పరిగణలోకి తీసుకుని అమోదం చేస్తే పూర్తిగా ఫలితం బిసిలకు అందుతుందన్న ధీమా నాలో ఉంది.

**ఆర్ కృష్ణయ్య , రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం**

### చారిత్రిక నిర్ణయం



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా ,ఉద్యోగాలు ,స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడం ఒక చారిత్రక నిర్ణయం .బీసీలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ,పోరాడుతున్న వారి కలలు సాకారం అవుతున్న వేళ సంతోషంగా ఉంది. రాష్ట్ర అసెంబ్లీలో చట్టం చేసినంత మాత్రాన అది అమలు కాలేదు. పలు కేసులలో మొత్తం రిజర్వేషన్ల 50% మించకూడదని తీర్పు ఇచ్చింది అయితే ఇక్కడ 50% అంటే ఎస్సీ ఎస్టీ లకు జనాభా దామాషా ప్రకారం పోను మిగతా బీసీ లకు ఇవ్వాలంటే కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి పార్లమెంట్లో బిల్లు పాస్ చేయించి నైన్త్ షెడ్యూల్లో పెట్టినట్టయితే ఈ బిల్లు వాస్తవ రూపం దాల్చుతుంది. ఇందుకు అన్ని పార్టీలతో ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెస్తేనే ఇది సాధ్యం మా బీసీ సంఘాలు కూడా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించే ప్రయత్నం చేయనున్నాయి. ఢిల్లీలో లాబీ జరపటంతో పాటు అవసరమైతే ధర్నాలు సెమినార్లు కూడా నిర్వహించి మా బిసి బిల్లు ఆమోదం గళాన్ని సర్వత్రా వినిపిస్తాం

**చిరంజీవులు (రిటైర్డ్ ఐఏఎస్ అధికారి) చైర్మన్ – బీసీ ఇంటలెక్చువల్ ఫోరం**

### చిత్తశుద్ధి లేని శివ పూజ లా ఉంది



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ బిల్లుపై తీసుకున్న నిర్ణయం చిత్తశుద్ధి లేదనిపిస్తోంది.

పార్లమెంట్ ముగిసేలోపే ఢిల్లీకి వెళ్లి బిల్లు ఆమోదింప చేసుకుని రిజర్వేషన్లు అమలయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం పోరాటం చేస్తేనే ఫలితం దక్కుతుందన్న నిజాన్ని దాచి పెట్టి ఎన్ని చేసినా ఫలితం ఉండదు. పైగా ఇటీవల నిర్వహించిన కుల గణన కూడా తప్పులు తడకగా ఉందన్నది చేదు నిజం. బీసీ జనాభాను తగ్గించి చూపి ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు కాపాడుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆడుతున్న డ్రామా అని చెప్పక తప్పదు అందుకే ఈ నాటకంలో భాగంగానే . కేంద్ర ప్రభుత్వం పై రాష్ట్ర ప్రభుత్వం పోరాటం చేయడం ముఖ్యం కాదని కాంగ్రెస్ పెద్దలు, నాయకులు పలు మాటలు విసురుతున్నారు. మరి కనీసం తమ నేత రాహుల్ గాంధీ వద్దకు అయినా ప్రతినిధులను ఎందుకు తీసుకెళ్లడం లేదో అన్న ప్రశ్నకు జవాబివ్వగలరు. వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం చేసిన కుల సర్వేపై ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి సైతం అనుమానాలు వ్యక్తం చేసారన్నది ఆ పార్టీ నేతలే చెపుతున్న మాట. అయినా సరే రాహుల్ గాంధీని తప్పుదోవ పట్టించేలా ఆ పార్టీలోనే కొన్ని శక్తులు పనిచేస్తున్నాయన్నది కూడా నిజం. అయితే బీసీ కులాలను అన్నింటిని కలుపుకొని మా బీసీలకు న్యాయం జరిగేంతవరకు మరోమ పోరాటానికి శ్రీకారం చుట్టేందుకు కూడా వెరవను. ఇందుకు అనుగుణంగా అందరితో చర్చించి పోరాట కార్యాచరణను త్వరలో ప్రకటిస్తాను.

**తీన్మార్ మల్లన్న – ఎమ్మెల్సీ, శాసన మండలి**

### తడాఖా చూపిస్తాం



రాష్ట్ర శాసనసభలో బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ చేసిన బిల్లును యధావిధిగా పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేస్తున్నాం. తెలంగాణ అసెంబ్లీలో బీసీ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు ఆ బిల్లుకు మద్దతుగా సంపూర్ణ మద్దతు తెలిపిన బిజెపి పార్టీ కేంద్రంలో బీసీ రిజర్వేషన్లకు అడ్డ సిగ్గుచేటు బిజెపి పార్టీ జాతీయ పార్టీ ప్రాంతీయ పార్టీ ముందు తెలుసుకోవాలి. జాతీయ పార్టీ అయితే రాష్ట్ర పార్టీ సపోర్ట్ చేసిన బీసీ బిల్లుకు తక్షణమే పార్లమెంట్ లో ప్రవేశపెట్టి ఆమోదించాలి బీసీలు అడుగుతున్నది పెద్ద పెద్ద పదవులు కాదు. బీసీ బిల్లు ఆమోదించే బాధ్యత కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎనిమిది మంది పార్లమెంట్ సభ్యులు ప్రధాని నరేంద్ర మోడీని కేంద్రమంత్రి అమీషాను ఒప్పించి బీసీ బిల్లు పార్లమెంట్లో ఆమోదించే బాధ్యత వారు తీసుకోవాలి. లేదంటే బిజెపికి బీసీలు శాశ్వతంగా దూరం కావలసి వస్తుంది

**జాజుల శ్రీనివాస్ గౌడ్, జాతీయ అధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం**

### రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రమించం



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు తాము విశ్రమించబొం. తెలంగాణలో బీసీల హక్కుల కోసం ఉద్యమం చేయాలని మన ఆలోచన స్థాపించి ఏడాదిగా బీసీ కులాలకు సంబంధించిన మేధావులను, ఆలోచన పరులు ఆలోచనలతో ముందుకు వెళుతున్నాం. త్వరలో మన ఆలోచన ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి బీసీల రిజర్వేషన్ల ఆవశ్యకత ప్రభుత్వాలకు తెలియజేస్తాం.

**కటకం నర్సింగరావు అధ్యక్షుడు మన ఆలోచన**

### చట్టబద్ధత కావాలి



బీసీలకు 42% రిజర్వేషన్లు విద్యా ఉద్యోగాలలో రావడం శుభపరిణామం రాజీలేని పోరాట ఫలితంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు బిల్లు ఏకగ్రీవం అయిందని గర్వంగా ఉంది. ఇదే స్ఫూర్తితో 42 శాతం రిజర్వేషన్లకు పార్లమెంటులో చట్టబద్ధత వచ్చేంతవరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం ఈ సందర్భంగా తెలంగాణలో బీసీ హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న బీసీ సంఘాలకు కుల సంఘాలకు నా ప్రత్యేక ధన్యవాదాలు అన్ని సంఘాలు ఏకతాటిపై కొచ్చి అన్ని రాజకీయ పార్టీలో ఉన్న బీసీలందరూ ఏకతాటిపైకి వచ్చి బీసీ హక్కుల సాధనకు రాజీలేని పోరాటం చేయాలి

**గవ్వల భరత్ కుమార్ – రాష్ట్ర అధ్యక్షుడు తెలంగాణ బీసీ సంఘం**

**విద్య వెంకట్ , తెలంగాణ బ్యూరో 9391618181**



# దంచికొట్టిన పూరన్, మార్ష్..

## లఖ్నవూ చేతిలో హైదరాబాద్ ఓటమి - లఖ్నవూతో జరిగిన మ్యాచ్లో 5 వికెట్ల తేడాతో పరాజయం



హైదరాబాద్: ఐపీఎల్ 18 సీజన్లో లఖ్నవూ సూపర్ జెయింట్స్ బోణీ కొట్టింది. ఢిల్లీ క్యాపిటల్స్తో జరిగిన మ్యాచ్లో గెలుపు అంచుల వరకు వెళ్లి ఓటమి చవిచూసిన లఖ్నవూ.. సన్రైజర్స్ హైదరాబాద్ తో జరిగిన మ్యాచ్లో ఆల్రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టి 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. 191 పరుగుల లక్ష్యాన్ని లఖ్నవూ సునాయసంగా ఛేదించింది. 16.1 ఓవర్లలోనే 5 వికెట్లు కోల్పోయి తొలి విజయాన్ని నమోదు చేసింది. వన్డౌన్ బ్యాటర్ నికోలస్ పూరన్ (70బీ 26 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్సు) మరోసారి ఆకాశమే హద్దుగా విరుచుకుపడ్డాడు. ఓపెనర్ మిచెల్ మార్ష్ (52బీ 31 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సు) కూడా చెలరేగాడు. వీరిద్దరు దూకుడుగా ఆడటంతో 191 పరుగుల లక్ష్యం చూస్తుండగానే కరిగిపోయింది. హైదరాబాద్ బౌలర్లలో కమిన్స్ 2, మహ్మద్ షమి, ఆడమ్ జంపా, హర్షల్ పటేల్ ఒక్కో వికెట్ తీశారు.

### పూరన్ విధ్వంసం

లక్ష్యఛేదనలో ఓపెనర్ మార్క్రమ్ (1) త్వరగానే నిష్క్రమించినా తర్వాత వచ్చిన పూరన్ (%చీఱఅఎష్ట్రశీశ్రీఖం౧ాశీశీతీఖఅ%) ఫోర్లు, సిక్సర్లతో ఉప్పల్ మైదానంలో విధ్వంసం సృష్టించాడు. సిమర్జిత్ బౌలింగ్లో ఓ ఫోర్, వరుసగా రెండు సిక్సు బాది జోరందుకున్నాడు. ఇక షమి బౌలింగ్లో మార్ష్ సైతం రెండు సిక్సర్లు కొట్టి రేసులోకి వచ్చాడు. తర్వాత అభిషేక్ వేసిన ఐదో ఓవర్లో పూరన్ వరుసగా రెండు బంతులను స్టాండ్స్లోకి పంపాడు. జంపా బౌలింగ్లో రెండు సిక్సు, ఓ ఫోర్ బాదేశాడు. ఈ క్రమంలోనే 18 బంతుల్లోనే అర్ధ శతకం అందుకున్నాడు. పూరన్, మార్ష్ దూకుడు ఆటతో 8 ఓవర్లలోనే స్కోరు 100 దాటింది. అయితే, కమిన్స్ తన వరుస ఓవర్లలో పూరన్, మార్ష్ను పెవిలియన్కు పంపాడు. కానీ, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. జంపా బౌలింగ్లో హర్షల్ పటేల్ అద్భుతమైన రన్నింగ్ క్యాచ్ అందుకోవడంతో ఆయుష్ బదోని (6) ఔటయ్యాడు. రిషభ్ పంత్ (15)ని హర్షల్ వెనక్కి పంపాడు. అబ్దుల్ సమద్ (22లిబీ 8 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సు), డేవిడ్ మిల్లర్ (13లిబీ 7 బంతుల్లో 2 ఫోర్లు) సైతం దూకుడుగా జట్టుకు భారీ విజయాన్ని అందించారు.

తొలుత టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన సన్రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 190 పరుగులు చేసింది. తొలుత ట్రావిస్ హెడ్ (47బీ 28 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సు) దూకుడుగా ఆడగా.. మిడిల్ ఆర్డర్లో వచ్చిన అనికేత్ వర్మ (36బీ 13 బంతుల్లో) క్రీజులో ఉన్నంత సేపు మెరుపులు మెరిపించాడు. నితీశ్ రెడ్డి (32బీ 28 బంతుల్లో), హెన్రిచ్ క్లాసెన్ (26బీ 17 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) పరుగులు చేశారు. పాట్ కమిన్స్ (18బీ 4 బంతుల్లో) హ్యాట్రిక్ సిక్సు బాది ఔటయ్యాడు. అభిషేక్ శర్మ (6), ఇషాన్ కిషన్ (0) తీవ్ర నిరాశపర్చారు. లఖ్నవూ బౌలర్లలో శార్దూల్ ఠాకూర్ (4/34) అదరగొట్టాడు. అవేశ్ ఖాన్, దిగ్వేశ్ రాఠీ, రవి బిష్ణోయ్, ప్రిన్స్ యాదవ్ తలో వికెట్ పడగొట్టారు.









### వికెట్ కీపింగ్ చేయకపోతే గ్రౌండ్లో

# నేను యూజ్ లెస్!

## ధోనీ ఇంట్రెస్టింగ్ కామెంట్స్- తను షాడో కెప్టెన్ కాదంట!

చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ ప్లేయర్ మహేంద్రసింగ్ ధోనీ ప్రపంచంలోనే బెస్ట్ వికెట్ కీపర్లలో ఒకడు. కళ్లు చెదిరే వేగంతో స్టంప్ ఔట్లు చేయడంలో ధోనికి సాటి లేరు. అంతే చురుగ్గా, రనౌట్లు, క్యాచ్లు అందుకోవడంలో ధోనీ స్టైల్ వేరు. అయితే ఇంటర్నేషనల్ క్రికెట్ నుంచి ధోనీ తప్పుకున్నా, 43ఏళ్ల వయసులోనూ చెన్నై జట్టులో కీలక ఆటగాడిగా కొనసాగుతున్నాడు. ఈ లెజెండరీ ప్లేయర్ తాజాగా జట్టులో తన పాత్ర, వికెట్ కీపింగ్, కెప్టెన్సీ అంశాలపై ఆసక్తికర విషయాలు షేర్ చేసుకున్నాడు. కీపింగ్ చేయకపోతే తన వల్ల జట్టుకు ఎలాంటి ఉపయోగం ఉండదని అభిప్రాయపడ్డాడు. 'నేను వికెట్ కీపింగ్ కాకపోతే, మైదానంలో పనికిరానని ఫీల్ అవుతాను. ఎందుకంటే వికెట్ల వెనుక నుంచే గేమ్ని బాగా అర్థం చేసుకోగలను. ఇది ఒక ఛాలెంజ్, కానీ అదే ఆసక్తికరంగా ఉంటుంది' అని ధోనీ చెప్పాడు. ఈ వీడియోను స్టార్ స్పోర్ట్స్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఇది వైరల్గా మారింది.

**షాడో కెప్టెన్? :** గతేడాది ధోనీ స్థానంలో రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్గా ఎంపికయ్యాడు. అయితే ఇప్పటికీ మ్యాచ్ల సమయంలో గైక్వాడ్కు గైడ్ చేస్తున్నాడు. దీంతో మైదానంలో ధోనీనే కెప్టెన్గా వ్యవహరిస్తున్నాడని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. దీనిపై కూడా ధోనీ క్లారిటీ ఇచ్చాడు. 'నేను మైదానంలో నిర్ణయాలు తీసుకుంటున్నానని చాలా మంది అనుకుంటున్నారు. కానీ, 99 శాతం నిర్ణయాలు రుతురాజ్ స్వయంగా తీసుకుంటున్నాడు. నేను అతడికి సహాయం చేస్తున్నాను అంతే. అతడు ఆటగాళ్లను అద్భుతంగా మేనేజ్ చేస్తున్నాడు' అని తెలిపాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం నుంచి ధోనీ చెన్నైలో కొనసాగుతున్నాడు. జట్టుకు కెప్టెన్గా ఐదు టైటిళ్లు అందించాడు. ఏకంగా పది సార్లు ఫైనల్స్కు తీసుకెళ్లాడు. సీఎస్కే నిషేధం ఎదుర్కొన్న రెండు సీజన్ (2016, 2017)ల్లో మినహా ఫ్రాంచైజీలో ధోనీ కీలకంగా వ్యవహరించాడు. ఇప్పటివరకు 265 ఐపీఎల్ మ్యాచ్లు ఆడాడు. మొత్తం 5243 పరుగులు చేశాడు. అందులో 24 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

# మాస్ లుక్‌లో మెగా హీరో

- రామ్‌చరణ్ బర్త్‌డే ట్రీట్
- ఆర్‌సీ16 టైటిల్ ఫిక్స్
- పెద్దిగా రామ్‌చరణ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన 16వ చిత్రంతో వెండితెరపై తుపాను సృష్టించటానికి సిద్ధమయ్యారు. ఈ చిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత, ఉప్పెన ఫేమ్..దర్శకుడు బుచ్చిబాబు సానా రూపొందిస్తోన్న చిత్రంతో ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతున్నారు. భారీ బడ్జెట్‌తో ఈ పాన్-ఇండియా సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ సమర్పిస్తోంది, సుకుమార్ రైటింగ్స్ సృజనాత్మక శక్తి కూడా తోడవుతుంది. ఈ హ్యూజ్ బడ్జెట్ మూవీని వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. నిజమైనత తుపాను రాక మునుపే మేకర్స్ దాని రాకను తెలియజేసేలా ప్రీ లుక్‌ను విడుదల చేసి సినిమాపై అందరిలో ఆసక్తిని మరింతగా పెంచారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలను తెలియజేస్తూ మేకర్స్ సినిమా టైటిల్‌ను 'పెద్ది' అని అనౌన్స్ చేశారు. ఈ టైటిల్ రామ్ చరణ్ పాత్రలోని శక్తి, గాంభీర్యాన్ని సంపూర్ణంగా, గొప్పగా తెలియచేస్తోంది. 'పెద్ది' సినిమా కోసం రామ్ చరణ్ అందరూ ఆశ్చర్యపోయి చూసేలా తన లుక్‌ను రగ్డ్‌గా మార్చుకోవటం విశేషం. ఈ రా క్యారెక్టర్‌లో నటించటానికి ఆయన స్టార్ ఇమేజ్‌ను పక్కకు పెట్టి ఇంటెన్స్, రియల్‌గా కనిపించే ప్రయత్నం చేశారు. ఇది వరకు రామ్ చరణ్ కనిపించనటువంటి సరికొత్త లుక్ ఇది. పదునైన చూపులు, గజిబిజి జుట్లు, గుబురు గడ్డం, ముక్కుకి రింగు, మాసిన బట్టలు, సిగరెట్ తాగుతూ తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించే అవతార్‌లో కనిపిస్తున్నారు చరణ్. మరో





పోస్టర్‌ను గమనిస్తే పాత క్రికెట్ బ్యాట్‌ను పట్టుకుని ఫ్లడ్ లైట్ వెలుతురులో ఓ గ్రామంలోని స్టేడియంలో నిలుచుని ఉన్నాడు. ఈ రెండు పోస్టర్స్ సినిమాలో హీరో పాత్ర నేపథ్యాన్ని, కథ, కథనం.. గ్రామీణ వాతావరణంలోని తీవ్రత, నాటకీయత సినిమాపై మరింత ఆసక్తిని పెంచాయి. డైరెక్టర్ బుచ్చిబాబు సానా రామ్ చరణ్ పాత్రను ఎంతో జాగ్రత్తగా రూపొందించినట్లు పోస్టర్స్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. తను చెప్పాలనుకున్న విషయాలను పోస్టర్స్ రూపంలో చూపెట్టారు. హీరో రా క్యారెక్టర్ తన పాత్రలోని ఇతర భావాలను చెప్పేలా పోస్టర్స్‌ను డిజైన్ చేశారు. రామ్ చరణ్ తన పాత్రకు ప్రామాణికతను తీసుకురావడానికి.. బుచ్చిబాబు ఏదో కొత్తదనాన్ని సృష్టించేందుకు.. తమ నిబద్ధతను చూపిస్తున్నారు.

## ఇలాంటి సినిమాలు ఆరోగ్యానికి చాలా మంచిది 'మ్యాడ్ స్క్వేర్'



బ్లాక్ బస్టర్ చిత్రం 'మ్యాడ్'కి సీక్వెల్‌గా రూపొందిన 'మ్యాడ్ స్క్వేర్'పై భారీ అంచనాలు ఉన్నాయి. నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ప్రధాన పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య నిర్మించారు. ఈ చిత్రానికి సూర్యదేవర నాగవంశీ సమర్పకులు. భీమ్స్ సిసిరోలియో పాటలను స్వరపరచగా, తమన్ నేపథ్య సంగీతం అందించారు. ఈ వేసవికి వినోదాల విందుని అందించడానికి 'మ్యాడ్ స్క్వేర్' చిత్రం మార్చి 28న థియేటర్లలో అడుగుపెడుతోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు విశేషంగా ఆకట్టుకొని.. ఈ సినిమా సంచలన విజయం సాధిస్తుందనే నమ్మకాన్ని కలిగించాయి. బుధవారం సాయంత్రం ఈ చిత్ర ప్రీ రిలీజ్ వేడుకను హైదరాబాద్ లోని అన్నపూర్ణ స్టూడియోస్ లో వైభవంగా నిర్వహించారు. యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య ముఖ్య అతిథిగా హాజరైన ఈ వేడుకలో ప్రముఖ దర్శకులు మారుతి, వెంకీ అట్లూరితో పాటు చిత్ర బృందం పాల్గొంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి అక్కినేని నాగచైతన్య మాట్లాడుతూ, "మ్యాడ్ స్క్వేర్ ట్రైలర్ చూశాను. అది మ్యాడ్ స్క్వేర్ కాదు, మ్యాడ్ మ్యాక్స్. ట్రైలర్ చాలా బాగుంది. నాకు ఈ వేడుకకు రావడం సంతోషంగా ఉంది. నేను మ్యాడ్ సినిమాలోని కామెడీ సీన్స్ చూస్తూ, ఒత్తిడిని దూరం చేసుకుంటూ ఉంటాను. ఇలాంటి సినిమాలు ఆరోగ్యానికి చాలా మంచిది. డల్ గా ఉన్నప్పుడు మ్యాడ్ లాంటి సినిమా చూడమని డాక్టర్లు కూడా సూచించాలనేది నా అభిప్రాయం. ఇలాంటి సినిమాలు చూడటం వల్ల.. ఫ్రెండ్స్, ఫ్యామిలీతో కలిసి సరదాగా గడిపేలా చేస్తాయి. ఫ్రెండ్ షిప్ ని స్ట్రాంగ్ చేస్తాయి. కొత్త ఫ్రెండ్స్ ని పరిచయం చేస్తాయి. మ్యాడ్ లాంటి సినిమాలు రావడం సంతోషంగా ఉంది. మ్యాడ్ సినిమాతో ఈ ముగ్గురు హీరోలు స్టార్స్ అయిపోయారు. ప్రతి ఇంట్లో ఒక కుటుంబ సభ్యుడిలా వీళ్ళ పేర్లను గుర్తు పెట్టుకుంటారు. కామెడీ చేయడం అనేది చాలా కష్టం. నార్నె నితిన్, రామ్, సంగీత్‌లో ఆ టాలెంట్ ఉంది కాబట్టే ఇంత నవ్వించగలిగారు. ఒక స్టోరీ డిస్కషన్‌లో దర్శకుడు కళ్యాణ్‌తో కూర్చున్నప్పుడు ఆయన నేరేషన్ కే పడిపడి నవ్వాను. ఇక ఈ సినిమా ఎలా ఉంటుందో ఊహించగలను. నా ఫేవరెట్ డీఓపీ శామ్‌దత్ గారు ఈ సినిమాకి పనిచేశారు. నిర్మాతగా హారిక మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను.

## ప్రదీప్ రంగనాథన్, మమిత బైజు బైలింగ్వల్ లాంచ్

ప్రదీప్ రంగనాథన్ తను దర్శకత్వం వహించిన బ్లాక్ బస్టర్ 'లవ్ టుడే'తో నటుడిగా అరంగేట్రం చేసాడు, ఆ తర్వాత తమిళం, తెలుగు రెండింటిలోనూ విజయం సాధించిన తన రీసెంట్ హిట్ 'డ్రాగన్' తో మ్యాసీవ్ పాపులరిటీ సాదించారు. వరుస విజయాలతో, ప్రదీప్ రంగనాథన్ తమిళ సినిమాల్లోనే కాకుండా తెలుగులో కూడా పేరు తెచ్చుకున్నాడు. పాన్-ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ప్రదీప్ రంగనాథన్



హీరోగా తమిళం-తెలుగు ద్విభాషా ప్రాజెక్టును అనౌన్స్ చేసింది. గతంలో అనేక సక్సెస్ ఫుల్ ప్రాజెక్టులకు అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేసిన కీర్తిశ్వరన్ ఈ చిత్రం డైరెక్టర్ పరిచయం కానున్నారు. చ%ూ=%04 చిత్రం ఈరోజు పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ముహూర్తపు వేడుకలోని ఫస్ట్ విజువల్స్ ప్రదీప్ రంగనాథన్ నటించిన ఆసక్తికరమైన సన్నివేశాన్ని రివిల్ చేశాయి, ఇది ఒక ఇంటెన్స్ లో ప్రారంభమై, ఒక ఫన్ ఫుల్ కిస్ తో ముగుస్తుంది, ఇది న్యూ ఏజ్ కథాంశంతో కంప్లీట్ ఎంటర్టైనర్ గా ఉండబోతోంది. 'ప్రేమలు' చిత్రంతో అందరినీ అలరించిన మమిత బైజు హీరోయిన్‌గా నటిస్తుండగా, సీనియర్ నటుడు శరత్ కుమార్ ఈ చిత్రంలో కీలక పాత్ర పోషించారు. మైత్రి మూవీ మేకర్స్ ఈ ప్రాజెక్ట్ కోసం ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ ని ఎంపిక చేసింది. ఈ చిత్రానికి సంగీతం యంగ్ సెన్సేషన్ సాయి అభ్యాంకర్ మ్యూజిక్ అందిస్తుండగా, నికేత్ బొమ్మి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు. లతా నాయుడు ప్రొడక్షన్ డిజైనర్‌గా, భరత్ విక్రమన్ ఎడిటర్‌గా పని చేస్తున్నారు.

## ఫిల్మ్ అండ్ టీవీ డైరెక్టరీ డిజిటల్ మీడియా అవార్డ్స్

డిజిటల్ మీడియా రంగంలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన వారిని సత్కరించేందుకు నిర్వహించిన వి.బి. ఎంటర్‌టైన్‌మెంట్స్ డిజిటల్ మీడియా అవార్డ్స్-2025' వేడుక. ఈ వేడుకలో డిజిటల్ మీడియా రంగంలో వివిధ విభాగాల్లో విజేతలు అవార్డులు అందుకున్నారు. వి.వి.కె సంస్థ సమర్పణలో వీబి ఎంటర్‌టైన్‌మెంట్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి 'వి.బి.ఎంటర్‌టైన్మెంట్స్' అధినేత ఇంకా 'ఈసీ మెంబర్ ఆఫ్ మా' అయిన విష్ణు




బొప్పన ఫౌండర్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో విజేతలు అవార్డులు అందుకుని, తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ వేడుకకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. విజేతలకు సీనియర్ ప్రొడ్యూసర్ అంబికా కృష్ణ చేతుల మీదుగా అవార్డ్స్ అందాయి. ఈ నేపథ్యంలో అంబికా కృష్ణ మాట్లాడుతూ.. విజేతలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రింట్ మీడియా కంటే డిజిటల్ మీడియా ఇంకా బాగా అభివృద్ధి చెందింది అన్నారు. డిజిటల్ మీడియా ప్రజలకు ఇంకా ఎన్నో మంచి వార్తలు ఇవ్వాలని కోరుకుంటున్నా అన్నారు. అలాగే విష్ణు గురించి కూడా ఈ సందర్భంగా మాట్లాడారు. ఆయన చేసిన మంచి పనులని తెలియజేశారు. గత 10 సంవత్సరాల నుంచి చిన్న పిల్లలకు విష్ణు ఎన్నో విధాలుగా సాయపడ్డారని గుర్తు చేశారు. అనాథ పిల్లలకు అండగా నిలిచారని అన్నారు.

## 'మేఘాలు చెప్పిన ప్రేమ కథ' కూల్ & బ్రీజీ ఫస్ట్ లుక్



మత్తువదలరా, సూపర్ హిట్ సిరీస్ వికటకవిలో తన అద్భుతమైన నటనతో ఆకట్టుకున్న హీరో నరేష్ అగస్త్య తన నెక్స్ట్ ప్రాజెక్ట్ సైన్ చేశారు- విపిన్ దర్శకత్వంలో సునేత్ర ఎంటర్‌టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై ఉమా దేవి కోట నిర్మించిన ఈ మూవీ కంటెంట్-రిచ్ మ్యూజికల్ రొమాంటిక్ డ్రామా. కూల్, బ్రీజీ ఫస్ట్ లుక్ పోస్టర్ ద్వారా మేకర్స్ ఈ సినిమా టైటిల్‌ను రివిల్ చేశారు. ఈ సినిమాకు 'మేఘాలు చెప్పిన ప్రేమ కథ' అనే ప్లజెంట్ టైటిల్ పెట్టారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో నరేష్ అగస్త్య చీర్ ఫుల్ అవతార్‌లో ఆకట్టుకున్నారు. రబియా ఖటూన్ ఛార్మింగ్‌గా కనిపించింది. వారి మధ్య పొగ మంచు కొండ ప్రాంతం, ప్రశాంతమైన నేపథ్యం మధ్య ఉంచబడిన గిటార్ మూవీ మ్యూజిక్ బ్యాక్ డ్రాప్‌ని సూచిస్తుంది. ఇది లవ్, డ్రీమ్స్, బ్యూటీఫుల్ కథని తెలియేస్తోంది. సుమన్, ఆమని ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో రాధిక శరత్‌కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ మూవీకి ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. మోహన కృష్ణ సినిమాటోగ్రఫీ, జస్టిన్ ప్రభాకరన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి, వెటరన్ తోట తరణి ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు.



## బేబమ్మని బుచ్చిబాబు కరుణిస్తాడా

ఉప్పెన సినిమాతో ఒకేసారి దర్శకుడు, హీరో, హీరోయిన్ ముగ్గురు కొత్తవాళ్లు పరిశ్రమకు పరిచయమయ్యారు. తొలి సినిమాతోనే 100 కోట్లు కొట్టిన డైరెక్టర్ గా బుచ్చి బాబు సెన్సేషనల్ రికార్డ్ అందుకోగా మెగా మేనల్లుడిగా వైష్ణవ్ తేజ్ తొలి సినిమాతోనే సూపర్ హిట్ అందుకుని క్రేజ్ తెచ్చుకున్నాడు. ఇక అదే సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన కృతి శెట్టి కూడా అదరగొట్టేసింది. ఐతే ఉప్పెన తర్వాత హీరో, హీరోయిన్ వరుస సినిమాలు చేసి ఫెయిల్యూర్స్ చవిచూశారు. కలహాలే లేని ఓ ప్రేమ కథ ఉప్పెన తర్వాత బుచ్చి బాబు మాత్రం తన రెండో సినిమా ఈమధ్యనే సెట్స్ మీదకు తీసుకెళ్లాడు. బుచ్చి బాబు డైరెక్షన్‌లో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా ఒక సినిమా వస్తుంది. ఆ సినిమా షూటింగ్ నుంచి వస్తున్న అప్డేట్స్ తోనే మూవీపై అంచనాలు పెరుగుతున్నాయి. ఐతే ఈ సినిమాలో ఆల్రెడీ హీరోయిన్ గా జాన్వి కపూర్ లాక్ అయ్యింది. బుచ్చి బాబు సినిమాలో సెకండ్ హీరోయిన్ కూడా రాసుకున్నాడని టాక్. ఆ ఛాన్స్ కోసం చాలామంది హీరోయిన్స్ క్యూలో ఉన్నారు.










PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044